నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సూర్య 19వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 30 అక్టోబర్ 2025 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 9
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, బహుళ పక్షం, కార్తీక మాసం నవమి తె.4.20 వరకు, శ్రవణం మ.2.19, వర్జ్యం సా.6.22 నుంచి 7.59 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.52 నుంచి 10.39 వరకు తిరిగి మ.2.37 నుంచి 3.25 వరకు

### ప్రపంచ శాంతికి భారత్-జపాన్
# సంబంధాలు కీలకం

● శాంతి, స్థిరత్వం, సమృద్ధికి కీలకమన్న ప్రధాని మోడీ ● వాణిజ్య, రక్షణ రంగంలో సహకార సంబంధాలు మెరుగు ● జపాన్ తొలి మహిళా ప్రధాని తకాయిచికి అభినందనలు ● ప్రపంచ భాగస్వామ్యానికి ప్రత్యేక వ్యూహాత్మక ప్రోత్సాహం

భారత్-జపాన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య, రక్షణ రంగంలో సహకార సంబంధాలను మెరుగుపర్చేందుకు దృష్టి సారిస్తామని తెలిపారు. భారత్-జపాన్ సంబంధాలు ప్రపంచ శాంతి, స్థిరత్వం, సమృద్ధికి కీలకంగా వ్యవహరిస్తాయని పేర్కొన్నారు. ఈ మేరకు జపాన్ ప్రధాని సనాయె తకాయిచితో జరిగిన సంభాషణను ఎక్స్ వేదికగా మోడీ పంచుకున్నారు.


6లో

## మరపురాని అనుభవం


6లో

● హర్యానాలోని అంబాలా వైమానిక దళ స్థావరంలో రాష్ట్రపతి ● శివాంగి సింగ్‌ను యుద్ధ ఖైదీగా అదుపులోకి తీసుకున్నామని దాయాది దేశం ప్రచారం ● పాక్ తప్పుడు ప్రచారాలకు ముర్ము చెక్ చెపుతూ ధీశాలి "శివాంగి సింగ్"తో ప్రయాణం

### మొంథా తుఫాన్ ప్రభావంపై
# అప్రమత్తంగా ఉండండి

● తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కుండపోత వర్షం, ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్ ● హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అతి భారీ వర్షాలు ● ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ ● కుండపోత వర్షాల కారణంగా పలు ప్రాంతాల మధ్య నిలిచిన రాకపోకలు ● క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని సీఎం ఆదేశాలు


2లో

## ఉద్యోగాలు అమ్మేసారు

● వెలుగులోకి భారీ జాబ్ స్కామ్! ● రూ.35 లక్షలు ఇస్తే చాలు ప్రభుత్వ ఉద్యోగం పక్కా ● స్కామ్ వెనుక బడా రాజకీయ నేతలు ● బీజేపీ అవినీతిపై తమిళ సీఎం స్టాలిన్ ఫైర్


6లో

## ప్రధాని మోడీ చాలా మంచి వ్యక్తి

● నాకు తండ్రి లాంటి వారు
● అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు


6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను
# ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● బీఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాం
● బీఆర్ఎస్, బీజేపీ రహస్య ఒప్పందాన్ని బహిర్గతం చేయాలి
● పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన మంత్రి సీతక్క


2లో

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ నేతృత్వంలో వారు మంత్రి సీతక్కను ప్రజా భవన్‌లో కలిసి సమావేశమయ్యారు. సమావేశంలో పార్టీ విజయం కోసం చేపట్టాల్సిన వ్యూహాలపై మంత్రి సీతక్క పలు కీలక సూచనలు చేశారు.

### క్యాబినెట్ మంత్రిగా
# అజారుద్దీన్


2లో

● మంత్రి వర్గ విస్తరణకు అధిష్ఠానం నుంచి అనుమతి! ● ఎమ్మెల్సీగా నామినేట్ చేసిన తెలంగాణ ప్రభుత్వం ● ఇంకా ఆమోదం తెలపని గవర్నర్ ● అయినప్పటికీ మంత్రిగా ప్రమాణ స్వీకారానికి ఏఐసీసీ ఆమోదం!

### త్వరలో హైటెక్ సిటీలో
# మెక్ డొనాల్డ్స్ గ్లోబల్

● 'మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీస్' ఏర్పాటు ● 1.56 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలోకి అంతర్జాతీయ ఫాస్ట్ ఫుడ్ దిగ్గజం ● ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి


2లో

అమెరికాకు వెలుపల అతి పెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు "మెక్ డొనాల్డ్స్" గ్లోబల్ లీడర్షిప్ సంస్థ ముదుకు వచ్చింది. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణ లో ఉన్న అనువైన ఎకో సిస్టం,ఇన్ఫ్రాస్ట్రక్చర్, టాలెంట్ పూల్, పటిష్ఠమైన ప్రభుత్వం, సమర్ధవంతమైన నాయకత్వంపై ఉన్న నమ్మకం, విశ్వాసానికి గొప్ప నిదర్శనం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

## అంతా ఇంతే!




జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పిచ్ హిట్టరేమో !

### బీసీల బంద్‌తో రాజకీయ
# పార్టీల్లో వణుకు

● రోజు రోజుకి ఉధృతమైతున్న ఉద్యమం ● పల్లె పల్లెకు తాకిన బీసీల సెగ ● బీసీల హక్కులను అడ్డుకుంటున్న రాజ్యాంగ వ్యవస్థలపై బీసీల గుర్రు ● మేమెంతో మాకు అంతా ఇవ్వాల్సిందేనంటున్న బీసీలు ● స్వతంత్ర దేశంలో చట్టసభల్లో అడుగుపెట్టని 100కు పైగా బీసీ కులాలు ● మనది ప్రజాస్వామ్య దేశమేనా అంటూ బీసీ సంఘాల ఆగ్రహం ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసే దిశగా బీసీ సంఘాలు

బీసీల బంద్‌తో రాజకీయ పార్టీల్లో వణుకు మొదలయ్యింది. బీసీల సెగ పల్లె పల్లెకు తాకింది. బీసీల రిజర్వేషన్లకు అడ్డు కాదంటూనే రాజ్యాంగ వ్యవస్థల ద్వారా అడ్డుకోవడాన్ని బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు కాకుంటే..ఇంకెప్పుడు కాదు అంటూ బీసీలు కదం తొక్కుతున్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలంగాణ బీసీ జేఏసీ ఛైర్మన్‌గా ఎన్నిక అయినప్పటి నుంచి బీసీ సంఘాలు ఏకతాటిపైకి వచ్చి బీసీల డిమాండ్లపై గొంతెత్తుతున్నారు.


3లో

### రాజకీయాల్లో ఏ సీటూ
# ఖాళీగా లేదు


6లో

## అమిత్ షా కీలక వ్యాఖ్యలు

రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.

### తెలంగాణ అభివృద్ధికి
# కట్టుబడి ఉన్నాం

● జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇద్దరు వ్యక్తుల మధ్య కాదు ● కాంగ్రెస్ అభివృద్ధికి... టీఆర్ఎస్ అబద్ధాలకు మధ్య జరుగుతున్న ఎన్నిక ● మీకు అభివృద్ధి కావాలా... అబద్ధాలు కావాలా.... తెలుసుకోవాలి ● హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్

జూబ్లీహిల్స్ అభివృద్ధి అధికార కాంగ్రెస్ తోనే సాధ్యం అని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం గాంధీ భవన్ లో కాంగ్రెస్ నేతలు చరణ్ కౌశిక్ యాదవ్ ,బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,భాస్కర్ లతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించండి. ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధికి ప్రజలు పట్టం కడుతున్నారు.


2లో

సూర్య
హైదరాబాద్
గురువారం
30 అక్టోబర్ 2025





"మీరు సృజనాత్మకతను వృధా చేసుకోలేరు. మీరు ఎంత ఎక్కువగా ఉపయోగిస్తే, అంత ఎక్కువగా మీలో ఉంటుంది."
- మాయా ఏంజెలో



"ప్రేరణ కోసం వేచి ఉండకండి. అది పని చేస్తున్నప్పుడు వస్తుంది."
- హెన్రీ మాటిస్సే



"భవిష్యత్తు అనేది వారి కలల అందాన్ని విశ్వసించే వారిది."
- ఎలియనోర్ రూజ్‌వెల్ట్

# మొంథా తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి ఆరా...

● అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం... ● క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశాలు...

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మొంథా తుపాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను బుధవారం ఆరా తీశారు. వరి కోతల సమయం కావడం... పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. మొంథా తుపాను ప్రభావం ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో అధికంగా ఉండడం.. హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారి మళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. మొంథా తుపాన్ ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని.. జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సీఎం సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం సూచించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని సీఎం ఆదేశించారు. తుపాను ప్రభావంతో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం సూచించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు



వహించాలని సీఎం సూచించారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# క్యాబినెట్ మంత్రిగా అజారుద్దీన్!!

శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : క్రికెట్ దిగ్గజం మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి లభించింది. రేపు శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ కు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల ముఖ్య సమాచారం. కావడం గమనార్హం. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరపున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం. మంత్రి వర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది.

మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెష్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగుతున్నట్టు తెలుస్తోంది

**కేబినెట్ విస్తరణకు సర్కార్ రెడీ**

తెలంగాణ కేబినెట్ ని విస్తరించడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సిద్ధమవుతోంది. రేపు శుక్రవారం ఉదయం 11 గంటలకు కేబినెట్‌ని విస్తరించడానికి మార్గం సుగమం చేసింది. ఈ క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ని మంత్రివర్గంలోకి తీసుకోవాలని కాంగ్రెస్ సర్కార్ భావించింది. ఈ నేపథ్యంలోనే మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం స్వీకారం చేయనున్నారు. అజారుద్దీన్‌కు హెూం, మైనారిటీ శాఖ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ కేబినెట్‌ని విస్తరించడానికి రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకుంది.

# త్వరలో హైటెక్ సిటీలో 'మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీస్' ఏర్పాటు

● 1.56 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలోకి అంతర్జాతీయ ఫాస్ట్ ఫుడ్ దిగ్గజం
● ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అమెరికాకు వెలుపల అతి పెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేసేందుకు "మెక్ డొనాల్డ్స్" గ్లోబల్ లీడర్షిప్ సంస్థ ముదుకు వచ్చింది. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణ లో ఉన్న అనువైన ఎకో సిస్టం,ఇన్ఫ్రాస్ట్రక్చర్, టాలెంట్ పూల్, పటిష్ఠమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వంపై ఉన్న నమ్మకం, విశ్వాసానికి గొప్ప నిదర్శనం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'మెక్ డొనాల్డ్స్' అంటే గ్లోబలైజేషన్ కు నిలువెత్తు నిదర్శనం. ముందు చూపుతో 1991లో అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావు అమలు చేసిన ఎల్పీజీ సంస్కరణల వల్ల "మెక్ డొనాల్డ్స్" లాంటి ఎన్నో అంతర్జాతీయ కంపెనీలు మన దేశంలోకి అడుగు పెట్టాయి. ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించి మన ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యమయ్యాయి. హైదరాబాద్ "గ్లోబల్ జీసీసీ" హబ్ యావత్తు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక్కడ కేవలం టెక్నాలజీకి మాత్రమే సంబంధించిన జీసీసీలు ఏర్పాటు కావడం లేదు. అన్ని రంగాలకు చెందిన జీసీసీలను హైదరాబాద్ లో ఏర్పాటు చేసేందుకు అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థలు "తెలంగాణ"వైపు చూస్తున్నాయి. హాస్పిటాలిటీ రంగ దిగ్గజ సంస్థ "మారియట్" తన మొదటి జీసీసీని ప్రారంభించేందుకు హైదరాబాద్ ను ఎంచుకుంది. "రైజింగ్ తెలంగాణ" లక్ష్య సాధనకు మా ప్రభుత్వం 'మెక్ డొనాల్డ్స్' లాంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో కలిసి పని చేసేందుకు ప్రాధాన్యమిస్తోంది. అంతర్జాతీయ ఫాస్ట్ ఫుడ్ దిగ్గజం 'మెక్ డొనాల్డ్స్' 1.56 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన 'గ్లోబల్ ఆఫీస్' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అమెరికాకు వెలుపల అతి పెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన "మెక్ డొనాల్డ్స్" గ్లోబల్ లీడర్షిప్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణ లో ఉన్న అనువైన ఎకో సిస్టం,ఇన్ఫ్రాస్ట్రక్చర్, టాలెంట్ పూల్, పటిష్ఠమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వంపై ఉన్న నమ్మకం, విశ్వాసానికి గొప్ప నిదర్శనం. మా ప్రభుత్వ పనితీరుకు సజీవ సాక్ష్యం. 'మెక్ డొనాల్డ్స్' అంటే గ్లోబలైజేషన్ కు నిలువెత్తు నిదర్శనం. ముందు చూపుతో 1991లో అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావు అమలు చేసిన ఎల్పీజీ సంస్కరణల వల్ల "మెక్ డొనాల్డ్స్" లాంటి ఎన్నో అంతర్జాతీయ కంపెనీలు మన దేశంలోకి అడుగు పెట్టాయి. ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించి మన ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యమయ్యాయన్నారు. హైదరాబాద్ "గ్లోబల్ జీసీసీ" హబ్ యావత్తు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక్కడ కేవలం టెక్నాలజీకి సంబంధించిన జీసీసీలు మాత్రమే ఏర్పాటు కావడం లేదు. అన్ని రంగాలకు చెందిన జీసీసీలను హైదరాబాద్ లో ఏర్పాటు చేసేందుకు అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థలు "తెలంగాణ"వైపు చూస్తున్నాయి. హాస్పిటాలిటీ రంగ దిగ్గజ సంస్థ "మారియట్" తన మొదటి జీసీసీని ప్రారంభించేందుకు హైదరాబాద్ ను ఎంచుకుంది. "రైజింగ్ తెలంగాణ" లక్ష్య సాధనకు మా ప్రభుత్వం 'మెక్ డొనాల్డ్స్' లాంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో కలిసి పని చేసేందుకు ప్రాధాన్యమిస్తోందని అన్నారు.

# తెలంగాణలో కుండపోత వర్షాలు.. ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. ప్రధాన రహదారిపై వర్షం నీరు చేరటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఆ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. వరంగల్‌లోని శివనగర్, మైసయ్య నగర్, ఎన్ఎన్ నగర్, లక్ష్మీగణపతి, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్‌రోడ్, బట్టల బజార్‌లో రోడ్లపైకి వరదనీరు చేరింది. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు బారీగా నిలిచింది. శివనగర్‌లో రహదారిపై వరద నీటితో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వరంగల్ బస్టాండ్ చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాల దృష్ట్యా హనుకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం 79819 75495 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా కల్లెడలో అత్యధికంగా 34 సెం.మీ వర్షపాతం నమోదైంది.

హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలో..

**ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్**

హనుమకొండ, వరంగల్, మహబూబ్ బాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తాజాగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి.



ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య నిలిచిన రాకపోకలు

ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య వాల్యాతండా సమీపంలోని వంతెనకు ఆనుకుని ఆకేరు వాగు ప్రవహిస్తోంది. దీంతో ఇవాళ సాయంత్రం నుంచి రెండు జిల్లాల మధ్య అధికారులు రాకపోకలు నిలిపివేశారు.

# ఓవర్సీస్ స్కాలర్షిప్

● 303 కోట్లు వెంటనే విడుదల చేయండి
● 2022 నుంచి నేటి వరకు మొత్తం బకాయిలు క్లియర్ చేయండి
● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, మైనారిటీ విద్యార్థుల ఓవర్సీ స్కాలర్షిప్ బకాయిలు 303 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బుధవారం ప్రజా భవన్ లో ఆర్థిక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి అధికారులను ఆదేశించారు. 2022 నుంచి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మొత్తాన్ని ఒకేసారి క్లియర్ చేయాలని ఆదేశించారు. నిరాశ, నిస్పృహల్లో ఉన్న వేల కుటుంబాల్లో డిప్యూటీ సీఎం ఆదేశాలు ఆనందం నింపింది. ఆర్థిక స్తోమత లేకపోయినప్పటికీ విదేశాల్లో ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా ఉన్నత స్థితికి ఎదగాలని ఆలోచనతో వేలాది మంది పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఓవర్సీస్ స్కాలర్షిప్ పై విదేశాలకు వెళ్లారు. గత ప్రభుత్వ కాలం నుంచి ఓవర్సీస్ స్కాలర్షిప్ అందకపోవడంతో విదేశాల్లో ఉన్న విద్యార్థులు, రాష్ట్రంలో ఉన్న తల్లిదండ్రులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. ఓవైపు ఓవర్సీస్ స్కాలర్షిప్ అందక మరోవైపు అమెరికా, యూకే వంటి దేశంలో కొత్త కొత్త ఆంక్షలతో విద్యార్థులపై మానసిక ఒత్తిడి తీవ్రమైంది. ఆయా దేశాల్లో గతంలో మాదిరిగా చదువుకుంటూ ఉద్యోగాలు చేసుకునే పరిస్థితి లేదు. అక్కడ రోజురోజుకు ఆర్థిక భారం పెరిగిపోతుంది. మరోవైపు బ్యాంకుల్లో తీసుకున్న ఎడ్యుకేషన్ లోన్ భారం పెరుగుతుంది. ఈ పరిస్థితిలన్నిటిని అవగాహన చేసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ సమస్యను ప్రాధాన్యత అంశంగా భావించి ఓవర్సీస్ స్కాలర్షిప్ మొత్తాన్ని ఒకేసారి క్లియర్ చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సమయంలో డిప్యూటీ సీఎం ఆదేశాలతో వేలాది కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురించాయి. కష్టకాలంలో ప్రభుత్వం ప్రతి విద్యార్థి సుమారు 20 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో తమ బిడ్డలు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని, తమ ఇబ్బందులు తొలగిపోతాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్టకాలంలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించి రాష్ట్రానికి, దేశానికి తిరిగి అర్థవంతమైన సేవలు అందించే అవకాశం కలుగుతుందని ఆశాభావంతో ఉన్నట్టు ఓవర్సీస్ విద్యార్థులు తెలిపారు.



# అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

● జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇద్దరు వ్యక్తుల మధ్య కాదు ● కాంగ్రెస్ అభివృద్ధికి... టిఆర్ఎస్ అబద్దాలకు మధ్య జరుగుతున్న ఎన్నిక
● మీకు అభివృద్ధి కావాలా... అబద్ధాలు కావాలా.... తెలుసుకోవాలి ● హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః జూబ్లీహిల్స్ అభివృద్ధి అధికార కాంగ్రెస్ తోనే సాధ్యం అని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం గాంధీ భవన్ లో కాంగ్రెస్ నేతలు చరణ్ కౌశిక్ యాదవ్ ,బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,భాస్కర్ లతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించండి. ప్రజా పాలన ప్రభుత్వం లో సంక్షేమం అభివృద్ధి కి ప్రజలు పట్టం కడుతున్నారు.. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది. అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉంది.. టిఆర్ఎస్ కేంద్రంలో లేదు రాష్ట్రంలో లేదు.. దానికి ఓటేస్తే ఉపయోగం లేదు... ప్రయాణించే బండి ఎక్కాలి...కానీ మూలకువద్ద కారు ఎక్కితే మీరు ముందుకు పోలేరు. జూబ్లీహిల్స్ అభివృద్ధి అధికార కాంగ్రెస్ తోనే సాధ్యం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇద్దరు వ్యక్తుల మధ్య కాదు. ఎన్నిక కాంగ్రెస్ అభివృద్ధికి... టిఆర్ఎస్ అబద్దాలకు మధ్య జరుగుతుంది. మీకు అభివృద్ధి కావాలా... అబద్ధాలు కావాలా.... తెలుసుకోవాలి. జూబ్లీహిల్స్ లో బండలను కరిగించి పేదలకి ఇండ్ల పట్టాలు, ఇండ్లు కట్టించి ఇచ్చింది కాంగ్రెస్. ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీలు ఏర్పాటు చేసి ఉపాధి చూపింది కాంగ్రెస్. సన్న బియ్యం తో మీ ఆకలి తీర్చింది కాంగ్రెస్. హైదరాబాద్ లో కూడా ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవచ్చు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుంది. ..రాష్ట్ర వ్యాప్తంగా అర్హత ఉన్న అందరికీ నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేశాం..ఇది నిరంతర ప్రక్రియ. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 2 లక్షల 40 వేల మందికి పైగా ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందుతున్నాయి. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం..500 కి గ్యాస్ అందిస్తున్నాం. మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నాం. 80 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం. ప్రభుత్వం ఎన్నో పథకాలు సంక్షేమం అభివృద్ధి ముందుకు తీసుకుపోతున్నాం. బీఆర్ఎస్ 10 సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి చెప్పకుండా ..తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఓటు చోరీ అంశాన్ని లేవనెత్తింది రాహుల్ గాంధీ..ఇక్కడ బీఆర్ఎస్, బీజేపీ కలిసి డైవర్షన్ పాలిటిక్స్ ఓటు చోరీ పై మాట్లాడుతున్నారు. మా అభ్యర్థి బీసీ బిడ్డ విద్యావంతుడు నిత్యం ప్రజల్లో ఉండే నవీన్ యాదవ్ ను రౌడీ అంటున్నారు..వాళ్ళు ఎన్ని అన్న అవి మా ఆశీర్వాదాలు. ఇప్పుడు ఆటో లో ప్రయాణం చేస్తూ రాజకీయ డ్రామాలు చేస్తున్నారు. 2012 తరువాత నగరంలో ఒక్క ఆటో కి పర్మిట్ ఇవ్వలేదు.. అప్పుడు బొత్స సత్యనారాయణ గారు ఇచ్చినవి తప్ప మళ్ళీ ఇవ్వలేదు. మేము 20 వేల ఎలక్ట్రిక్ ఆటో లకు అనుమతి ఇచ్చాం.. 10 వేల సిఎన్జి,10 వేలు ఎల్‌పిజి అటో లకు అనుమతి ఇచ్చాం. ఇప్పుడు ఆటో వాళ్లు కొత్తగా కొనుక్కొని ఉపాధి పొందుతున్నారు

మా ఎన్నికల హామీ మేరకు ఆటో లకు 12 వేల ఇచ్చే దానిపై చిత్తశుద్ధి ఉంది.. అమలు చేస్తాం. మీరు ఆర్థిక విధ్వంసం చేయడం వల్లే ఆర్థిక ఇబ్బందులతో ఆలస్యం అయింది. గతంలో కృష్ణ ఫేజ్ 1,2, 3 మంజీరా ,గోదావరి నీళ్లు తెచ్చాం. 10 సంవత్సరాల్లో హైదరాబాద్ ఒక్క నీళ్ల చుక్క అయినా తెచ్చే ప్రయత్నం చేశారా.. మేము గోదావరి ఫేజ్ 2 కింద మరో 10 టిఎంసి లు నీళ్ళు తేవడానికి పనులు ప్రారంభించాం. భారీ పరిశ్రమలు ,ఔటర్ రింగ్ రోడ్డు,ఎయిర్పోర్ట్ ,కేంద్ర సంస్థలు అన్ని మా ప్రభుత్వాలు తెచ్చాయి.. మీరు ఏ ఒక్క పనైనా చేశారా. సంవత్సరానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం.. మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్ లు ,ఆర్టీసీ బస్సులు ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత పెంచేలా కార్యక్రమాలు తీసుకుంటున్నాం. సినీ రంగం ,ఫార్మా సిటీ ,ఐటీ రంగాన్ని మరింత ముందుకు తీసుకుపోతాం. బీఆర్ఎస్ పార్టీ బహిష్కృత నేత కవిత అడుగుతున్న ప్రశ్నలకు జవాబు లు చెప్పి ఓట్లు అడగండి. 10 సంవత్సరాల్లో మీ పార్టీ..2 సంవత్సరాల్లో మేము ఏం చేశామో చర్చిద్దాం..చర్చ లేకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.

మూడు నెలలో జూబ్లీహిల్స్‌లో సమస్యలు పరిష్కారం చేశాం.. బలహీన వర్గాల అభ్యర్థి నవీన్ యాదవ్ కు భవిషత్ లో కూడా మద్దతుగా ఉంటాం.. ప్రతి పుట్టే బిడ్డకు కూడా 2 లక్షల రూపాయలు అప్పు మీరు చేసి పెట్టారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి ,ప్రజల సంక్షేమం పై మేము మాట్లాడుతున్నాం. 10 ఏళ్లలో మీరు చేయని అభివృద్ధి రెండు నెలల్లో మేము చేసి చూపించాం. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్న కేంద్ర మంత్రి 10 ఏళ్లలో ఈ నియోజకవర్గానికి ఏం చేశారు.

రామచంద్రరావు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఆ లేక యూసుఫ్ గూడా డివిజన్ అధ్యక్షుడా. ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ లా వ్యవహరిస్తున్నారు. ఈ రెండు పార్టీలు ఈ నియోజకవర్గం పై నిర్లక్ష్యం చేశారు. కిషన్ రెడ్డి 12 ఏళ్లలో, బీఆర్ఎస్ 10 ఏళ్లలో జూబ్లీహిల్స్ అభివృద్ధికి ఏం చేశారు..యూసుఫ్ గూడా లో చర్చకు రావాలి..

బీఆర్ఎస్ , బీజేపీ కలిసి పని చేస్తున్నాయి. కిషన్ రెడ్డి బీఆర్ఎస్ విధానాలు చెప్పే బాధ్యత అప్పగించారు. నాయకుల్లో అండర్ స్టాండింగ్ ఉందని వారి శాసన సభ్యులు రాజా సింగ్ చెప్తున్నారు సినీ ఇండస్ట్రీ తరుపున హైదరాబాద్ ఇంచార్జి మంత్రి గా ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు.. మంచి పాఠశాల ,సినిమా రెట్లు పెంచాల్సి వస్తె 20 శాతం సినిమా కార్మికులకు ఇచ్చే విధంగా ,వారికి మంచి వైద్యం అందేలా గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయడానికి ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. తెలంగాణ అక్కా చెల్లలకు ఉచిత బస్సు ప్రయాణం అందడాన్ని బీఆర్ఎస్ వ్యతిరేకించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న.. మహిళకు ఉచిత ప్రయాణాన్ని బీఆర్ఎస్ వ్యతిరేకించడాన్ని సమస్త మహిళా లోకం ఖండించాలి. మహిళా ఉచిత బస్సు ప్రయాణం లో బీఆర్ఎస్ పార్టీ విధానాలకు కవిత ఎందుకు ఖండించడం లేదు. 11 వ తేది జరిగే ఎన్నికల్లో ఉన్నత విద్య వంతుడు ,నియోజకవర్గాన్ని అభివృధి చేసే నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి. ప్రభుత్వం మరింతగా ప్రజల్లోకి కార్యక్రమాలు ముందుకు తీసుకుపోతున్నాం. అంత వర్షంలో సినీ కార్మికులు సభ నిర్వహించడం అభినందనీయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● అధికారులు సమన్వయంతో సమీక్షించాలి
● మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః "మొంథా" తుఫాను ప్రభావం తో కురుస్తున్న భారీ వర్షాలతో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. అత్యవసరమైతేనే తప్ప ప్రజలు బయటకు రావద్దని ఎక్కడ ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకోవాలని తెలిపారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఎ,వాటర్ వర్క్ ,పోలీస్ ,విద్యుత్ ,హైడ్రా అధికారులు సమన్వయం చేసుకోవాలని పిర్యాదు వస్తె వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద నీరు నిల్వ ఉండకుండా సిబ్బంది ఉండేలా జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాలు కురుస్తున్నప్పుడు విద్యుత్ స్థంబాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "మొంథా" తుఫాను ప్రభావం తగ్గే వరకు అధికారులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# అలర్ట్.. ఈ జిల్లాల్లో రేపు విద్యాసంస్థలకు సెలవు

● హన్మకొండ-ములుగు జిల్లాల్లో ఎడతెరిపి లేని వర్షాలు
● వర్షాల దృష్ట్యా విద్యాసంస్థలకు రేపు సెలవు ప్రకటించిన అధికారులు
● తుఫాన్ ప్రభావంతో నదులు, వాగులు పొంగి రవాణా అంతరాయం
● అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ప్రజలకు సూచన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నదులు, వాగులు పొంగిప్రవహిస్తున్నాయి. రహదారులపై నీరు చేరి రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్లు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు సంయుక్తంగా సమీక్ష నిర్వహించి, వర్షపాతం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రేపు (గురువారం) సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ నిర్ణయానికి లోబడుతాయి. అలాగే వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుని అధికారులు ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తుఫాన్ ప్రభావం కొనసాగుతున్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. తక్కువ ఎత్తు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సమీపంలోని సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. హన్మకొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట, తాడ్వాయి, వెంకటాపురం మండలాల్లో వాగులు పొంగి రహదారులు తెగిపోయాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● బీఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాం
● బీఆర్ఎస్, బీజేపీ రహస్య ఒప్పందాన్ని బహిర్గతం చేయాలి ● పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ నేతృత్వంలో వారు మంత్రి సీతక్కను ప్రజా భవన్‌లో కలిసి సమావేశమయ్యారు.

సమావేశంలో పార్టీ విజయం కోసం చేపట్టాల్సిన వ్యూహాలపై మంత్రి సీతక్క పలు కీలక సూచనలు చేశారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ చేర్చాలని, అదే సమయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ, బీజేపీ బీఆర్ఎస్ మధ్య ఉన్న రహస్య పొత్తును ప్రజలకు బహిర్గతం చేయాలని సూచించారు. నవీన్ యాదవ్ విజయం ఖాయమే అయినప్పటికీ, అతి విశ్వాసం వద్దని... ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా సమగ్రంగా ప్రచారం కొనసాగించాలని మంత్రి సీతక్క సూచించారు.

**మొంథా తుఫాన్‌పై మంత్రి సీతక్క సమీక్ష ...**

**అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం...** : మొంథా తుఫానుపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి సీతక్క. మొంథా తుఫాను నేపథ్యంలో తలెత్తే పరిణామాలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో ఆమె మాట్లాడారు. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, అత్యవసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు మరియు పశువుల కాపరులు తమ



పశువులు, పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మత్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయరాదని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరారు. పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న నేపథ్యంలో, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు తీర్చాలని సూచించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదని మంత్రి సీతక్క కోరారు.



"సృజనాత్మకత అంటే తెలివితేటలు ఆనందించడం." - ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



"మీరు ఉన్న చోట ప్రారంభించండి. మీకు ఉన్నదాన్ని ఉపయోగించండి. మీరు చేయగలిగినది చేయండి." - ఆర్థర్ ఆషే



"సృష్టించాలనే కోరిక మానవ ఆత్మ యొక్క లోతైన కోరికలలో ఒకటి." - డైటర్ ఎఫ్. ఉచ్‌డార్ఫ్



# మైనార్టీలను మోసం చేసింది బీఆర్ఎస్సే

● ముస్లింలకు మేలు చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ : మంత్రి సీతక్క ● జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బోరబండ ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క ● జోరు వానలోనూ ప్రచారాన్ని కొనసాగించిన సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మైనార్టీలను కాంగ్రెస్ మోసం చేసిందంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క గట్టి కౌంటర్ ఇచ్చారు. ముస్లింలకు మేలు చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని స్పష్టం చేశారు. అన్ని మతాలను సమానంగా గౌరవించే సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, దేశ ఐక్యత, సమానత్వం కోసం ఎప్పుడూ అగ్రగామిగా నిలిచిందని గుర్తు చేశారు. "మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వాలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాయి. కేంద్రంలో మైనార్టీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను 2006లో ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ. మైనార్టీల వెనకబాటు తనాన్ని అధ్యయనం చేయడానికి జస్టిస్ సచ్చార్ కమిటీని ఏర్పాటు చేసి, వారి అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రారంభించింది. తెలంగాణలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే. ఆ రిజర్వేషన్ల వల్ల వేలాది మైనార్టీ విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఉద్యోగులుగా ఎదిగే అవకాశం పొందారు. ఉన్నత విద్యలో కొనసాగుతున్న విద్యార్థుల కోసం మౌలానా ఆజాద్ స్కాలర్‌షిప్‌లను అమలు చేసింది కూడా కాంగ్రెస్" అని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ముస్లింలకు, మైనార్టీలకు చేసినదేమీ లేదని, 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని మోసం చేసిన పార్టీగా ప్రజలు గుర్తించారని అన్నారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ, అన్ని మతాలకు సమాన గౌరవం ఇచ్చే పార్టీ అని తెలిపారు. బోరబండలో మైనారిటీ నాయకుడు సయ్యద్ సిరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా మాట్లాడిన సీతక్క, టీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్న వారందరినీ స్వాగతిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై సిరాజ్ పార్టీకి చేరడం సంతోషకరమని పేర్కొన్నారు. "మాకు కులము, మతము తేడా లేదు. ప్రజలందరి సమగ్రాభివృద్ధే మా లక్ష్యం" అని ఆమె స్పష్టం చేశారు. సీతక్క మాట్లాడుతూ, "టీఆర్ఎస్ను పదేళ్లు అధికారంలో ఉన్నా చెప్పుకునే అభివృద్ధి లేదు. మూడు సార్లు టీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారు, ఒకసారి నవీన్ యాదవ్‌కు అవకాశం ఇవ్వండి అంటూ %-% అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాం" అని అన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. పేదల కోసం కాంగ్రెస్ చేస్తున్న పథకాలను వివరించిన సీతక్క, "పేదలకు ఉచిత సన్నబియ్యం ఇస్తున్నాం, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నాం, ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నాం. పేద ప్రజల బాగుపై కాంగ్రెస్ కృషి చేస్తుంది" అని తెలిపారు. ఆమె టీఆర్ఎస్‌పై విమర్శిస్తూ, "ఇప్పుడు వీడియోలతో ప్రజలను మోసం చేయాలనుకుంటున్నారు. నవీన్ యాదవ్ తండ్రి కేసీఆర్‌తో ఉన్నప్పుడు గొప్ప నాయకుడు, ఇప్పుడు రౌడీ అవుతాడా? రౌడీ రాజకీయాలు చేసినది బీఆర్ఎస్ పార్టీ. టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మారింది, ఈ ఎన్నికల తర్వాత 'వీఆర్ఎస్' అవుతుంది" అని ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యలపైనా సీతక్క స్పందించారు. "పదవి పోయిన తర్వాత కేటీఆర్‌కు ప్రజలు గుర్తుకొచ్చారు. ఆటో కార్మికులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే, ఆటో కుటుంబాల్లోని మహిళలే ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వేలకొద్దీ కొత్త ఆటోలకు అనుమతులు ఇచ్చినది కాంగ్రెస్ ప్రభుత్వం. పదేళ్లలో ఒక్క కొత్త ఆటోకు కూడా టీఆర్ఎస్ అనుమతి ఇవ్వలేదు. ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం" అని తెలిపారు. "ఫామ్ హౌస్‌లు, క్లబ్బులు, పబ్బులు టీఆర్ఎస్‌కి కావాలి. కాని పేద ప్రజలకు అండదండలు ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమే. చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించండి" అని పిలుపునిచ్చారు.

## ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద ఊరటనిచ్చే నిర్ణయం

● 8వ వేతన సవరణ సంఘానికి కేంద్ర కేబినెట్ ఆమోదం
● ఉద్యోగుల సంక్షేమానికి మరో కీలక అడుగు
● మోదీ ప్రభుత్వ సంస్కరణల కొనసాగింపు
● 50 లక్షల ఉద్యోగులు, 65 లక్షల పెన్షనర్లకు లబ్ధి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నినాదం ఆధారంగా దేశంలోని ప్రతి వర్గం సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కృషికి సరైన గుర్తింపు ఇవ్వడంతో పాటు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. వేతన సవరణతో ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందన్నారు. ఉద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటం ద్వారా దేశీయ వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి కూడా ఊతమిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన పేర్కొంటూ "మోదీ గారు నాయకత్వం వహించిన తర్వాత 2016లో 7వ వేతన సవరణ కమిషన్ ద్వారా ఉద్యోగులకు అనుకూలమైన సంస్కరణలు తీసుకువచ్చారు. 2006లో జరిగిన 6వ పీఆర్సీలో కనీస వేతనం రూ.7 వేలుగా ఉండగా, 7వ పీఆర్సీలో దాన్ని రెండున్నర రెట్లు పెంచి రూ.18 వేలుగా నిర్ణయించారు. అంతేకాకుండా, కనీసం 3 శాతం ఇంక్రిమెంట్ తప్పనిసరిగా ఇవ్వాలనే నిర్ణయం కూడా మోదీ ప్రభుత్వంలోనే తీసుకున్నారు" అని గుర్తుచేశారు. ఇప్పుడు 8వ పీఆర్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరిన్ని మార్పులు తీసుకువచ్చిందని, ఈ నిర్ణయం ద్వారా 50 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షలకు పైగా పెన్షనర్లు లబ్ధి పొందనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి ద్విగుణీకృత ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.

# బీసీల బంద్‌తో రాజకీయ పార్టీల్లో వణుకు



● రోజు రోజుకీ ఉధృతమైతున్న ఉద్యమం ● పల్లె పల్లెకు తాకిన బీసీల సెగ ● బీసీల హక్కులను అడ్డుకుంటున్న రాజ్యాంగ వ్యవస్థలపై బీసీల గుర్రు ● మేమెంతో మాకు అంతా ఇవ్వాల్సిందేనంటున్న బీసీలు ● స్వతంత్ర దేశంలో చట్టసభల్లో అడుగుపెట్టని 100కు పైగా బీసీ కులాలు ● మనది ప్రజాస్వామ్య దేశమేనా అంటూ బీసీ సంఘాల ఆగ్రహం ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసే దిశగా బీసీ సంఘాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీల బంద్‌తో రాజకీయ పార్టీల్లో వణుకు మొదలయ్యింది. బీసీల సెగ పల్లె పల్లెకు తాకింది. బీసీల రిజర్వేషన్లకు అడ్డు కాదంటూనే రాజ్యాంగ వ్యవస్థల ద్వారా అడ్డుకోవడాన్ని బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు కాకుంటే..ఇంకెప్పుడు కాదు అంటూ బీసీలు కదం తొక్కుతున్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలంగాణ బీసీ జేఏసీ ఛైర్మన్‌గా ఎన్నిక అయినప్పటి నుంచి బీసీ సంఘాలు ఏకతాటిపైకి వచ్చి బీసీల డిమాండ్లపై గొంతెత్తుతున్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 7దశాబ్దాలు గడిచిపోయినా..రాజ్యాంగబద్దమైన హక్కులు కల్పించడంలో ఆయా ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్య, ఉద్యోగ, చట్టసభల్లో బీసీల ప్రాతినిధ్యం నామమాత్రమే. కేంద్, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో కేవలం 9శాతం, చట్టసభల్లో పట్టుమని 10శాతం లోపే ఉంది. దేశ జనాభాలో 50శాతానికి పైగా ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని దశలవారీగా చేపట్టి బీసీ రిజర్వేషన్లు 42 శాతం సాధించేవరకు బిసి ఉద్యమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చే వరకు బీసీల పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని బీసీలు నేతలు వెల్లడించారు. బిసి జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు 18వ తేదీన జరిగిన రాష్ట్ర బంద్ చరిత్ర సృష్టించిందని, బీసీల బంద్ దేశ పాలకుల గుండెల్లో గుబులు రేపిందని, తెలంగాణ లో ఉన్న బీసీల బలమేందో బలగమేందో దేశం మొత్తం చూసిందని బీసీలు అంటున్నారు. బీసీ రిజర్వేషన్ ఉద్యమాన్ని గల్లి నుండి ఢిల్లీ వరకు ఉధృతం చేయడానికి వచ్చేనెల నవంబర్ రెండవ తేదీన హైదరాబాద్ లోని కళింగ భవన్‌లో బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలుపుతున్నారు. నవంబర్ రెండవ వారంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా, నియోజకవర్గ మండల కేంద్రాలలో నిరసన దీక్షలు చేపడతామని, నవంబర్ మూడో వారంలో పల్లె నుండి పట్నం వరకు బారి ర్యాలీలు, ప్రదర్శనలు చేపడతామని, బీహార్ ఎన్నికలు ముగిసిన వెంటనే ఢిల్లీకి వెళ్లి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ ని కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలని కోరుతామని బీసీలు తెలుపుతున్నారు. రాజకీయ పార్టీలకతంగా బీసీ జేఏసీ నీ విస్తృతపరిచి కలిసి వచ్చే అందరిని కలుపుకొని రిజర్వేషన్ల ఉద్యమాన్ని గతంలో నిర్వహించిన మండల కమిషన్, మురళీధర్ రావు కమిషన్ ఉద్యమాల లాగానే, అలాగే మొన్నటికీ మొన్న జరిగిన తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ ఉద్యమాన్ని నిర్వహిస్తామని అంటున్నారు. బీసీ రిజర్వేషన్లను పెంచడానికి రాజ్యాంగ సవరణ ఒకటే పరిష్కార మార్గమని రాజ్యాంగ సవరణ జరగడానికి కేంద్రంలోని బిజెపి, ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్, రెండు పార్టీల మీద ఒత్తిడి తీసుకవచ్చి శాశ్వతంగా ఎస్సీ ఎస్టీలకు ఉన్న విధంగానే బీసీ రిజర్వేషన్లు కల్పించడానికి పోరాడుతామని హెచ్చరిస్తున్నారు. బీసీ జేఏసీ రిజర్వేషన్ల సాధన కోసం స్వతంత్ర ఉద్యమాన్ని చేపడుతుందని ఈ క్రమంలో కలిసివచ్చే రాజకీయ పార్టీలు, సంస్థలు, ప్రజాస్వామ్య లౌకిక శక్తుల మద్దతు తీసుకుంటామని అంటున్నారు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచడానికి రైలు రోకో, రహధారుల దిగ్బంధం లాంటి కార్యక్రమాలు చేపట్టి బీసీ రిజర్వేషన్లు 42 శాతం సాధిస్తామని బీసీ సంఘాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

### నేడు బీసీ సంఘాల సమావేశం

**25 బీసీ సంఘాలు 120 ఉద్యోగ సంఘాల హాజరు : బీసీ నేత ఎంపీ ఆర్ కృష్ణయ్య**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నేడు బిసి జాక్ ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల, బీసీ సంఘాల ఉద్యోగ సంఘాల సమావేశం జరగనుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర బీసీ జాక్ ఆధ్వర్యంలో నేడు 25 బీసీ సంఘాల, 130 బీసీ కుల సంఘాల సమావేశం అశోక హోటల్ లకిడికాపూల్ జరుగుతుంది. ఈ సమావేశంలో బీసీ జాక్ ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయడం మరియు ప్రతి కుల సంఘానికి ప్రాతనిత్యం కల్పించి ఉద్యమంలో భాగస్వాములు చేయడంపై నిర్ణయం తీసుకుంటుంది. అని కృష్ణయ్య తెలిపారు.భవిష్యత్తులో 42శాతం జరిగే పరిణామాలపై ఉద్యోగ కార్యాచరణ ఎలా రూపొందించాలో నిర్ణయించాలని చర్చిస్తామన్నారు.42 శాతం చట్టపరంగానే ఇవ్వాలి.స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% చట్టపరంగా ఇవ్వాలని కమిటీ డిమాండ్ చేసింది. పార్టీ పరంగా ఎట్టి పరిస్థితులలో అంగీకరించబోమని అన్నారు. జీవో బలంగా ఉంది చట్టపరంగా, రాజ్యాంగపరంగా, న్యాయపరంగా బలంగా ఉంది. కావున కేసు హైకోర్టు సుప్రీంకోర్టులో గెలుస్తాదని అన్నారు.

## సాగునీటి సంఘాలు మళ్లీ వచ్చేస్తున్నాయ్!

● తెలంగాణ రైతులకు ఇక నీటి టెన్షన్ ఉండదు ● రైతులకు సాగునీటి కష్టాలు తీర్చడమే ప్రధాన లక్ష్యంగా సాగునీటి సంఘాలు
● ఈ సంఘాల్లో రైతులదే ప్రధాన పాత్ర ● కాల్వల మరమ్మతులు, చెరువుల ఎంబాంక్‌మెంట్ వంటి సమస్యలకు సంఘాల ఆధ్వర్యంలో పరిష్కారం



హైదరాబాద్ : రైతు దేశానికి వెన్నముక. వర్షం, సాగునీరే వారికి జీవనాధారం. పంట కోతకొచ్చే దశలో నీరందకపోవడం లేదా అధిక వర్షాల వల్ల పంట మొత్తం దెబ్బతినడంతో రైతుల ఆశలు ఆవిరవుతుంటాయి. ఇక చెరువులు, కుంటలు, నదుల్లోని జలాలే వ్యవసాయానికి కీలకం. సరైన పద్ధతిలో నీటి వనరుల వినియోగం లేకపోవడంతో పంట పొలాలకు సాగునీరు అందడం లేదు. ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపే దిశగా అడుగులు వేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. తెలంగాణలో కాలక్రమేణా ఉనికిలో లేకుండా పోయిన సాగునీటి వినియోగదారుల సంఘాలను మళ్లీ అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. మరి నీటి సంఘాల ఏర్పాటుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? పాత పద్ధతిని పునః ప్రారంభించడం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలేంటి?

తెలంగాణలో మళ్లీ ఏర్పాటవ్వనున్న సాగునీటి సంఘాలు!

సాగునీటి సంఘాల ఆవశ్యకత : రైతులకు చెరువులు, కుంటలు ప్రధాన నీటి వనరులు. అయితే బ్యారేజీలు, రిజర్వాయర్‌లకు అనుసంధానమైన కాలువలు సాగు నీరందించడంలో కీలకంగా మారాయి. పంటకు అవసరమయ్యేంత నీరు అందుబాటులో ఉండి, సమర్థంగా వినియోగిస్తే అధిక దిగుబడులు పొందవచ్చు. దీంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో పాటు రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. సాధారణంగా ప్రధాన నీటి ప్రాజెక్టులపైనే ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరిస్తుంటాయి. గ్రామాల్లో చెరువులు, కుంటలే ప్రధాన నీటి వనరులు. మరి వాటి నిర్వహణపై తగిన చర్యలు తీసుకోకపోవడంతో రైతులకు సాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు.

ఇదీ సాగునీటి సంఘాల నేపథ్యం : సాగునీరు అందించడంలో చిన్న తరహా ఎత్తిపోతల పథకాలు, చెరువులు, కుంటలు, కాల్వల నిర్వహణ అత్యంత కీలకం. ఇవి పూర్తి స్థాయిలో పని చేస్తున్నప్పుడే ప్రతి ఎకరాకు నీరు అందుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1997లో తీసుకొచ్చిన చట్టం ఆధారంగా 100 ఎకరాలకు పైగా ఉన్న ప్రధాన చెరువులకు 2006లో ఎన్నికల ద్వారా సాగునీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేశారు. క్షేత్ర స్థాయిలో రైతులనే ఆయా సంఘాలకు సభ్యులుగా నియమించి సాగునీటి పంపిణీ, చెరువులు, కాల్వల నిర్వహణ బాధ్యతలన్నీ ఎన్నికైన సభ్యులే చూసుకునేవారు.

మళ్లీ తెరపైకి : 2008 వరకూ ఉమ్మడి రాష్ట్రంలో మొత్తం 10,748 సాగునీటి వినియోగదారుల సంఘాలు ఉండేవి. అందులో 43 శాతం తెలంగాణలో ఉన్నాయి. నాడు రైతుల నుంచి ఈ వ్యవస్థపై మంచి స్పందన లభించింది. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం అవి రద్దయ్యాయి. సాగునీటి తీరువా పన్ను చెల్లింపుతో పాటు సాగునీటి సంఘాలు కూడా ఉనికిలో లేకుండా పోయాయి. దీంతో పాత సంఘాలు నిర్వీర్యం అవ్వడంతో నిధుల కొరత ఏర్పడింది. చిన్న నీటి వనరుల పరిరక్షణ, సాగునీటి సమర్థ వినియోగం కోసం రాష్ట్రంలో మళ్లీ సాగునీటి వినియోగదారుల సంఘాలు ఏర్పాటు చేయాలని రైతు సంక్షేమ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

సాగునీటి సంఘాల్లో రైతుల ప్రాతినిధ్యం ఉండేలా : రైతు సంక్షేమ కమిషన్ సిఫారసు మేరకు సాగునీటి సంఘాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నట్లు ఇటీవల నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. వీటి ద్వారా చెరువులు, కాలువల నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మొదట చెరువులతో ప్రారంభించి, క్రమంగా పెద్ద ప్రాజెక్టులకు విస్తరించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు కనిపిస్తోంది. ప్రతి సంఘానికి లష్కర్లను సిబ్బందిగా నియమించడంతో పాటు నీటి పారుదల శాఖకు సంబంధించిన అధికారిని కన్వీనర్‌గా నియమించాలన్న ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. సాగునీటి సంఘాల ఏర్పాటు ద్వారా నీటి పారుదల శాఖకు సహకారం అందడంతో పాటు చెరువులు, కాల్వల నిర్వహణలో రైతులకు ప్రత్యక్ష భాగస్వామ్యం ఉంటుందన్నది ఆలోచన. చిన్న నీటి వనరుల సంరక్షణకు వినియోగదారుల సంఘాలు పని చేస్తాయని, క్రమం తప్పకుండా నిర్వహణ, మరమ్మతులు వంటి విషయాల్లో సకాలంలో స్పందన లభిస్తుందని భావిస్తున్నారు. సంఘాలు ఏర్పాటు చేయడంతో నీటి వనరులకు రక్షణగా నిలవడంతో పాటు అత్యవసర సమయంలో మరమ్మతులు చేయించడంతో రైతులను నష్టాల నుంచి ఆదుకోనున్నాయి.

# సామాన్యులకు వైద్యం అందించ లేని స్థితిలో సర్కార్

● ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు మంజూరు చేయకపోవడం ఘోరం
● పేద విద్యార్థులు చదువులు వదిలి ఇంటి వద్దే ఉంటున్నారు ● తెలంగాణ రాష్ట్ర సాధనలో జాగృతి సంస్థ కీలక పాత్ర పోషించింది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. కానీ సామాజిక తెలంగాణ సాధనలో మాత్రం ఒక అడుగు వెనుకనే ఉన్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. జాగృతి జనం బాట పేరిట చేపట్టిన పాదయాత్రలో భాగంగా బుధవారం మహబూబ్ నగర్‌లో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. సామాన్యులకు కనీస వైద్యం అందించ లేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు మంజూరు చేయకపోవడం వల్ల పేద విద్యార్థులు చదువులు వదిలి ఇంటి వద్దే ఉంటున్నారని చెప్పారు. భూమి కోసం.. భుక్తి కోసం.. విముక్తి కోసం చేసిన ఉద్యమం విజయవంతమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జాగృతి సంస్థ కీలక పాత్ర పోషించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం ఆసుపత్రులు, గురుకులాలను నడిపే స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం లేదని విమర్శించారు. అధికారంలో అందరికీ వాటా దక్కాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ స్థానిక సంస్థ ఎన్నికల్లో వర్తిస్తుందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల పరిస్థితి తేలడం లేదంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముస్లిం, లంబాడిలు లేని మొట్టమొదటి కేబినెట్ ఇదంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఆత్మగౌరవం కలిగిన అధికారం కావాలని కవిత ఆకాంక్షించారు. అధికారం.. ఆత్మగౌరవం, సామాజిక తెలంగాణ నినాదంతో తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. విప్లవాత్మత చర్యల వల్ల సామాజిక తెలంగాణ సాధ్యమని స్పష్టం చేశారు. వివక్ష లేని సమాజం కోసం సామాజిక తెలంగాణ రావాలన్నారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా?.. బీజేపీలో ఉన్నారో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పథకం పనులు ఆలస్యం వల్ల పక్క రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ఆ నీటిని తరలించుకు పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టి ప్రాజెక్ట్ ఎత్తు పెంచితే పాలమూరు జిల్లాలోని కృష్ణానదిలో క్రికెట్ ఆడుకోవల్సిందేనంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వెంటనే ఆల్మట్టి ఎత్తును అడ్డుకునేందుకు ప్రయత్నించాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి కల్వకుంట్ల కవిత సూచించారు. రాష్ట్రంలో నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. తేమ ఎంత ఉన్నా.. పత్తి, వడ్లు, ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. అందుకోసం అన్ని రాజకీయ పార్టీల బృందాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. అయితే తనకు బీఆర్ఎస్‌తో సంబంధం లేదని కుండ బద్దలు కొట్టారు. ఎంబీసీ కులాల స్వశక్తికరణే లక్ష్యంగా తెలంగాణ జాగృతి పనిచేస్తుందని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అక్టోబర్ 26వ తేదీన జనం బాట పేరిట కవిత పాదయాత్ర ప్రారంభించిన సంగతి తెలిసిందే. 33 జిల్లాల్లోని మొత్తం 119 నియోజకవర్గాల్లో ఈ పాదయాత్ర కొనసాగనుంది. అంతకుముందు గన్ పార్క్‌లోని అమర వీరుల స్థూపానికి కవిత నివాళులర్పించి.. అనంతరం నిజామాబాద్ వెళ్లారు. నిజామాబాద్ నుంచి ఆమె ఈ యాత్రను చేపట్టారు.ఈ మీడియా సమావేశంలో నారాయణపేట జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ అధికారులతో కడియం సమావేశం



హైదరాబాద్‌: అభివృద్ధి పనుల విషయంలో సంబంధిత శాఖ ఉన్నతాధికారులను ఒక ఎమ్మెల్యే కలిసి చర్చించడం తప్పుకాకపోవచ్చేమోగానీ సొంత జిల్లాకు చెందిన సంబంధిత శాఖ మంత్రిని కలువకుండా అధికారులకు ప్రతిపాదనలివ్వడం తాజాగా చర్చకు తావిస్తోంది. స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హరీశ్‌తో మంగళవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. హైదరాబాద్ చేనేత భవన్ లోని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధి పై సమావేశం నిర్వహించారు. అధికారులతో జరిగిన సమావేశంలో దేవాలయ అభివృద్ధికి అనేక ప్రతిపాదనలు, పెండింగ్ అంశాలు గుర్తు చేశారు. కానీ, దేవాదాయ శాఖ మంత్రిగా వరంగల్ జిల్లాకు చెందిన కొండా సురేఖ బాధ్యతలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.కాగా, మంత్రితో కొద్ది రోజులుగా కడియానికి విభేదాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన మంత్రిని కలువకుండా అధికారులను కలిసి విన్నవించారనే చర్చ సాగుతోంది. మంత్రితో ఇంకా సయోధ్య కుదరకపోవడంతో సీనియర్ నేతగా ఉన్న కడియం అధికారులకు తన ప్రతిపాదనలు అందించినట్లు భావిస్తున్నారు. పనిలో పనిగా స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు , క్రికెట్ స్టేడియం నిర్మాణం పై ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జేయేష్ రంజన్, వీసీఅండ్ స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోని బాలదేవితో కూడా కడియం ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఆలయాలకు చెందిన భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కడియం సూచించారు.

# రాష్ట్రంలో పాలన పడకేసింది

● మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ● బీసీలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందన్న కేటీఆర్ ● జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చింది ● ప్రభుత్వానికి బుద్ధి చెబితేనే వారిచ్చిన హామీలు అమలవుతాయన్న కేటీఆర్ ● బీఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో పాలన పడకేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు . తెలంగాణ భవన్‌లో జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన ప్రభుత్వం, మంత్రుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని ఆయన ఫైరయ్యారు. రైతులు పండించిన ధాన్యం, పత్తి కొనుగోలు చేసే పరిస్థితే లేదని చెప్పారు. అన్నదాతలకు బోనస్, పెట్టుబడి సాయం, విత్తనాలు, ఎరువులు కూడా అందట్లేదని అన్నారు. ఎరువుల కోసం లైన్‌లో నిలబడి రైతు చనిపోయిన దుస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.73వేల కోట్లు రైతుబంధు రూపంలో రైతుల అకౌంట్లు వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదైతే.. ఆ రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు కేటీఆర్. అటు.. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను కూడా రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మొత్తం మీద ఇప్పటి వరకు ఇచ్చినవి ఆరు, ఏడు వేల ఉద్యోగాలు కూడా లేవని ఎద్దేవా చేశారు. దీనిపై మంత్రులు అబద్ధాలు చెబుతున్నారని.. కానీ వారు కూడా ఒకరికి ఒకరు పొంతన లేని నెంబర్లు చెబుతున్నారంటూ సెటైర్లు వేశారు. యువతులకు స్కూటీ, మహిళలకు నెలకు రూ.2500, తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ మాట తప్పిందంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ పేరు చెప్పి.. ఆ డబ్బులు పురుషుల నుంచి లాక్కుంటున్నారని గుర్తుచేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్.. ఆ ఇందిరమ్మ రాజ్యంలో ఒక్క ఇల్లు కూడా కట్టకపోగా.. వేలాది ఇళ్లను నేలమట్టం చేసిందని ఆయన మండిపడ్డారు. పెద్దల ఇండ్ల జోలికి వెళ్లిన హైడ్రా.. పేదల ఇల్లు కనిపిస్తే కూల్చివేస్తోందంటూ మండిపడ్డారు. మంత్రులు జూబ్లీహిల్స్‌లో గల్లీ లీడర్లలా తిరుగుతూ.. పాలనను పక్కన పెట్టేశారని ఫైరయ్యారు.

మరోవైపు.. మున్నూరు కాపులకు కేసీఆర్ ఎంతో చేశారని గుర్తు చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మున్నూరు కాపులకు సముచిత గౌరవం, సముచిత ప్రాధాన్యం ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ బీసీలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని ఫైరయ్యారు. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేస్తేనే ఇది జరుగుతుందని తాము ముందే చెప్పినా.. ఈ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని మండిపడ్డారు. కనీసం.. ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన హామీలనైనా అమలు చేయాలని ఆయన హితవు పలికారు. బీసీలకు ఏడాదికి రూ.20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడెందుకు ఇవ్వట్లేదో చెప్పాలని నిలదీశారు. బీసీలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు కేటీఆర్.. ఇక.. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబితేనే వారిచ్చిన హామీలు అమలవుతాయని సూచించారు కేటీఆర్. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలను నమ్మవద్దని హితవుపలికారు. రెండేళ్ల కిందట ఇలాంటి హామీలనే నమ్మి ప్రజలు మోసపోయారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ప్రజలకు డబ్బులు ఇచ్చి ఓట్లు కొనుగోలు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు కేటీఆర్. అయితే.. పైసలు ఇస్తే తీసుకొని.. ఓటు మాత్రం బీఆర్ఎస్‌కు వేయాలని చెప్పారు. వారిచ్చే రెండు వేలు తీసుకొని.. మిగితా 58వేలు ఎప్పుడిస్తారని ప్రశ్నించాలంటూ ప్రజలకు సూచించారు. మరోవైపు.. దొంగ ఓట్లతో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు కేటీఆర్. ఇప్పటికే కాంగ్రెస్ 12, 13వేల దొంగ ఓట్లు సృష్టించినట్లు తెలుస్తోందని.. ప్రజలు స్వయంగా బూత్‌లకు వెళ్లి ఓటు వేసి.. వాళ్లకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఇది కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలన్న ఆయన.. బీఆర్ఎస్‌ను గెలిపించి.. బుల్డోజర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ప్రజలకు పిలుపునిచ్చారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ GHMC
మల్కాజిగిరి సర్కిల్ - 28
కొటేషన్ నోటీసు
**కొటేషన్ నోటీసు నిట్ నెం.05/EE-28/SBZ/GHMC/2025-26,** **తేది: 27-10-2025**
**పని పేరు:** మల్కాజ్‌గిరి సర్కిల్-28లో గుంతల పాచెస్‌ను అడ్జస్ట్ చేయడానికి, క్యాచ్‌పిట్ మరమ్మతులకు, రవాణా ఖర్చుతో సహా, ఇంజనీర్-ఇన్‌చార్జ్ ఆదేశాల మేరకు సీల్డ్ కొటేషన్లను ఆహ్వానించారు. క్వాంటిటీ: ప్రతి ఒక్కటి. **బిడ్స్ సమర్పించుటకు ప్రారంభ తేది మరియు సమయం :** 28-10-2025 ఉ॥ 10.30 గం॥లకు. **బిడ్స్ సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం:** 31-10-2025 ఉ॥ 10.30 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్: 9154796465. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 28, GHMC
DIPR.RO.No.9912-PP/CL/Advt/1/2025-26 , Dt: 29-10-2025

# సంపాదకీయం



suryaeditpage@gmail.com

## 'సర్' ఎన్నికల సంస్కరణల్లో కొత్త అడుగు!

దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (సర్ )అనే ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ఇటీవల తీవ్ర రాజకీయ చర్చకు కేంద్ర బిందువుగా మారింది. బీహార్లో విజయవంతంగా (ఎన్నికల సంఘం ప్రకారం) పూర్తి చేసిన ఈ ప్రక్రియను ఇప్పుడు మరో 12 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలకు విస్తరించాలని నిర్ణయించారు, వీటిలో పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి వంటి త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలు కూడా ఉన్నాయి. చివరిసారిగా ఇటువంటి సమగ్రమైన ఓటర్ల జాబితా సవరణ సుమారు రెండు దశాబ్దాల క్రితం 2002-2004 మధ్య జరిగింది. ఈ సర్ ప్రక్రియ కింద, బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను ధృవీకరించడం, కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన, డూప్లికేట్ లేదా అనర్హులైన వారి పేర్లను జాబితా నుండి తొలగించడం జరుగుతుంది. ముఖ్యంగా, ప్రస్తుతం జాబితాలో ఉన్న ప్రతి ఓటరు తమ పేరు లేదా తమ తల్లిదండ్రులు/బంధువుల పేరు గతంలో జరిగిన ఇంటెన్సివ్ రివిజన్ (2002-2005) జాబితాలో ఉందో లేదో తెలియజేయాల్సి ఉంటుంది. ఆ వివరాలు సమర్పించలేని వారు తమ అర్హతను రుజువు చేసుకోవడానికి పుట్టిన సర్టిఫికేట్తో సహా ఇతర పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. ఓటర్ల జాబితాలో గరిష్ట ఖచ్చితత్వాన్ని సాధించడం, తద్వారా 'ఒకవ్యక్తి-ఒక ఓటు' సూత్రాన్ని బలోపేతం చేయడం మరియు ప్రజాస్వామ్యంపై విశ్వాసాన్ని పెంచడం ఈ సర్ ప్రధాన లక్ష్యాలుగా ఎన్నికల సంఘం పేర్కొంది. సర్ యొక్క ప్రయోజనాల విషయానికి వస్తే, ఇది ఎన్నికల ప్రక్రియ యొక్క పవిత్రతను కాపాడటానికి అత్యంత కీలకం. ఓటర్ల జాబితా నుండి డూప్లికేట్ ఎంట్రీలు, అనర్హుల పేర్లను తొలగించడం వలన ప్రతి పౌరుడి ఓటు హక్కుకు సరైన విలువ లభిస్తుంది. అంతేకాకుండా, నిరంతర వలసలు మరియు నగరాలలో నివాస మార్పుల కారణంగా ఏర్పడిన లోపాలను సరిదిద్దడానికి, కొత్తగా 18 ఏళ్లు నిండిన లక్షలాది మంది యువ ఓటర్లను జాబితాలో చేర్చడానికి ఈ ఇంటింటి సర్వే విధానం సహాయపడుతుంది. ఈ ప్రక్రియ వల్ల ఓటర్లు తమ నివాసం మారినా, లేదా పాత జాబితాలలో తప్పులున్నా వాటిని సరిదిద్దుకోవడానికి అవకాశం లభిస్తుంది. దీని ఫలితంగా జాబితా స్వచ్ఛంగా మారుతుంది, ఎన్నికల నిర్వహణ వ్యయం తగ్గుతుంది మరియు పౌరులలో తమఓటు హక్కు పట్ల స్పష్టత పెరుగుతుంది. ఓటర్ల జాబితాలో ఎటువంటి లోపాలు లేనప్పుడు, ఎన్నికల ఫలితాల పారదర్శకతపై రాజకీయ పార్టీలకు, ప్రజలకు విశ్వాసం మరింత పెరుగుతుందని ఎన్నికల సంఘం చెబుతోంది.

అయితే, బీహార్లో ఈ సర్ ప్రక్రియ సుమారు 42 లక్షల నుంచి 65 లక్షల వరకు ఓటర్ల పేర్లు తొలగింపుకు దారితీసిందనే ఆరోపణల నేపథ్యంలో, రాహుల్ గాంధీ సహా ప్రతిపక్ష పార్టీలన్నీ దీనిని తీవ్రంగా విమర్శించాయి. బీహార్లో జరిగినవోటర్ అధికార్ యాత్ర'లో రాహుల్ గాంధీ, ఈ ప్రక్రియను 'ఓట్ల చోరీ'గా అభివర్ణించారు. అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసే అవకాశం ఉన్న పేద, వలస, మైనారిటీ వర్గాల ఓటర్ల పేర్లను జాబితా నుంచి కుట్రపూరితంగా తొలగిస్తున్నారని ప్రతిపక్ష కూటమి నాయకులు ఆరోపిస్తున్నారు. చట్టపరమైన పత్రాలు, ముఖ్యంగా 2002-2004 నాటి పాత జాబితాకు సంబంధించిన ఆధారాలు సమర్పించలేకపోయిన వారికి ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఇది పేద, అక్షరాస్యులు కాని పౌరులఓటు హక్కును హరించివేయడమే అవుతుందని ప్రతిపక్షాలు వాదిస్తు న్నాయి. ఈ ప్రక్రియ ఓటర్ల జాబితా శుద్ధీకరణ కాదని, అదొక 'ఓటు అణచివేత పథకం' అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ లాంటి నాయకులు ఆరోపించారు. పౌరసత్వాన్ని నిరూపించుకోవడానికి అవసరమైన పత్రాలను అడగడం అనేది, పరోక్షంగా ఒక జాతీయ పౌర పట్టిక ప్రక్రియలా మారుతోందని ప్రతిపక్షాలు సుప్రీంకోర్టులో కూడా సవాలు చేశాయి. ఇప్పుడు ఈ సర్ ప్రక్రియ పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి వంటి ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు విస్తరించడం, ఈ రాష్ట్రాలలో రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాను సవరించడం అత్యవసరం అయినప్పటికీ, ఈ ప్రక్రియ సమయం, పద్ధతి తీవ్ర వివాదాస్పదంగా మారాయి. పశ్చిమ బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ నాయకులు, బీజేపీ తమ ఓటర్ల జాబితాను తారుమారు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపిస్తున్నారు. తమిళనాడులో డీఎంకే నాయకత్వం ఈ జాబితా సవరణను తమ పార్టీ శ్రేణులు నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించింది. కేరళ అసెంబ్లీ కూడా ఈ ప్రక్రియపై ఆందోళన వ్యక్తం చేస్తూ తీర్మానం చేసింది. ఓటర్ల తొలగింపు లక్ష్యంపై అనుమానాలు ఉన్నందున, ఈ రాష్ట్రాలలో ఓటర్లు తమ జాబితాలో తమ పేరు ఉందో లేదో వ్యక్తిగతంగా ధృవీకరించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ సర్ ప్రక్రియ ద్వారా, అర్హులైన ఓటర్లు జాబితాలో ఉండేలా చూడటం ఎంత ముఖ్యమో, అనర్హులు తొలగించబడటం కూడా అంతే అవసరం. అయితే, రాజకీయ పార్టీల మధ్య నెలకొన్న ఈ ఘర్షణ వాతావరణం, జాబితా సవరణ పారదర్శకతపై, మరియు భారత ఓటరు ఎన్నికల హక్కుపై తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

'సర్ 'ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలనే నిర్ణయం భారతీయ జనతా పార్టీకి (బీజేపీ) కొన్ని కీలక అంశాలలో సానుకూలంగా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సవరణ ప్రధాన లక్ష్యం ఓటర్ల జాబితా నుండి అనర్హులను (చనిపోయినవారు, డూప్లికేట్లు, పౌరసత్వం లేనివారు) తొలగించడం మరియు అర్హులైన యువ ఓటర్లను చేర్చడం. ఈ తొలగింపు ప్రక్రియ, ముఖ్యంగా మైనారిటీలు లేదా వలస జనాభా అధికంగా ఉన్న ప్రాంతాలలో ప్రతిపక్ష పార్టీలకు సంప్రదాయంగా మద్దతు ఇచ్చే ఓట్ల శాతం తగ్గే అవకాశం ఉందని బీజేపీ భావిస్తోంది. తద్వారా, ఎన్నికల్లో తమ ఓటు బ్యాంకుకు వ్యతిరేకంగా పడే ఓట్లను ముందుగానే నివారించినట్లు అవుతుంది. ఈ ప్రక్రియను పారదర్శకత, 'స్వచ్ఛమైన ఓటర్ల జాబితా' పేరుతో చేపడుతున్నందున, తాము ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేస్తున్నామని ప్రజలకు చెప్పడానికి బీజేపీకి అవకాశం లభిస్తుంది. ఓటర్ల జాబితాలో అక్రమాలను తొలగించాలనే ప్రభుత్వ వైఖరి, జాతి భద్రత మరియు పౌరసత్వ నిబంధనలను కఠినంగా అమలు చేయాలనే విధానానికి అనుకూలంగా ఉండే వారిలో బీజేపీకి మద్దతు పెరుగుతుంది. అంతేకాక, ఈ సర్ ప్రక్రియ ద్వారా, అర్హతగల యువత మరియు వలస వచ్చిన హిందూ కుటుంబాలను సమగ్రంగా ఓటర్ల జాబితాలో చేర్చేందుకు బీజేపీ తమ శ్రేణులను క్రియాశీలకం చేయగలదు. ప్రతిపక్షాలు ఈ తొలగింపులపై దృష్టి పెట్టినప్పుడు, బీజేపీ తమ 'బూత్ లెవల్ ఏజెంట్ల' ద్వారా కొత్తగా అర్హత సాధించిన యువ ఓటర్లను, ముఖ్యంగా మొదటిసారి ఓటు వేసేవారిని తమ వైపు తిప్పుకోవడానికి ప్రయత్నించవచ్చు. బీహార్ మాదిరిగా దేశంలోని ఇతర రాష్ట్రాలలోనూ సర్ అమలై, పెద్ద సంఖ్యలో పేర్లు తొలగించబడితే, ఎన్నికల ఫలితాలపై ఆ ప్రభావం ఉంటుంది. ప్రక్రియను సమర్థించడం ద్వారా, బీజేపీ 'ఓటు హక్కు పవిత్రత' అనే అంశాన్ని ముందుకు తెస్తుంది. ఇది వారి జాతీయవాద విధానాలకు అనుకూలంగా ఉండే మధ్యతరగతి మరియు ఉన్నత వర్గాల ఓటర్లలో మరింత విశ్వాసాన్ని పెంచుతుంది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ యొక్క సుదీర్ఘ ప్రభావం భారత రాజకీయాలపై గణనీయమైన సంస్కరణలకు దారితీసే అవకాశం ఉంది. ఈ ప్రక్రియ కేవలం ఓటర్ల జాబితా సవరణగా కాకుండా, దేశంలో ఎన్నికల సంస్కరణలపై కొత్త చర్చకు తెర తీసింది. ప్రతిపక్షాలు ఓటర్ల తొలగింపుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నందున, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత మరియు సమగ్రత అనే అంశాలు భవిష్యత్తు రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషించనున్నాయి.

భవిష్యత్తులో, ఓటర్ల నమోదు, తొలగింపు ప్రక్రియలు మరింత పటిష్టమైన చట్టాలు మరియు సాంకేతికతతో ముడిపడి ఉండే అవకాశం ఉంది. ఆధార్ అనుసంధానం లేదా బయోమెట్రిక్ ధృవీకరణ వంటి సాంకేతికతలను తప్పనిసరి చేయాలనే డిమాండ్లు పెరుగుతాయి. దీనివల్ల డూప్లికేట్ ఓట్లు, అక్రమ ఓట్లు వేయడం దాదాపు అసాధ్యం అవుతుంది. ఈ సంస్కరణలు భారతదేశంలోని ఎన్నికల నిర్వహణలో ఖచ్చితత్వానికి కొత్త ప్రమాణాలను నెలకొల్పుతాయి. రాజకీయ పార్టీలు, జాబితాల సవరణలో క్రియాశీలక పాత్ర పోషించడానికి, ప్రతి బూత్లో తమ ఏజెంట్లను నియమించడానికి ప్రోత్సహించబడతాయి. తద్వారా, ఓటర్ల జాబితా తయారీ అనేది ఎన్నికల సంఘం యొక్క ఏకపక్ష పని కాకుండా, అన్ని రాజకీయ పార్టీల సహకారంతో జరిగే పారదర్శక ప్రక్రియగా మారుతుంది. ఇది దీర్ఘకాలంలో భారత ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క విశ్వసనీయతను మరింత బలోపేతం చేస్తుంది.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనేది ఓటర్ల జాబితాను శుద్ధి చేసి, భారత ప్రజాస్వామ్య ప్రక్రియలో పారదర్శకతను, విశ్వసనీయతను పెంచే ఒక ముఖ్యమైన చర్యగా ఉన్నప్పటికీ, దీని అమలు రాజకీయంగా తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఒకవైపు, బీజేపీ ఈ ప్రక్రియను 'ఒక వ్యక్తి-ఒక ఓటు' సూత్రాన్ని బలోపేతం చేసే సంస్కరణగా, తమకు అనుకూలమైన ఓటర్ల జాబితా శుద్ధీకరణగా ప్రచారం చేసుకుంటూ ఎన్నికల లబ్ధి పొందాలని చూస్తుంది. మరోవైపు, పేద, వలస మరియు అల్పసంఖ్యాక వర్గాల ఓటు హక్కును హరించే కుట్రగా ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సర్ , తక్షణ రాజకీయ ఘర్షణకు దారితీసినప్పటికీ, భవిష్యత్తులో దేశంలోని ఎన్నికల ప్రక్రియలో సాంకేతికత వినియోగం, పారదర్శకత మరియు ఓటర్ల జాబితాల ఖచ్చితత్వంపై దృష్టి సారించే పటిష్టమైన సంస్కరణలకు పునాది వేస్తుందనడంలో సందేహం లేదు.



# అగ్రరాజ్యానికి లొంగని దేశం భారత్!

■ దేశంపై ప్రతీకారం తీర్చుకునేలా అంతర్గత శక్తుల యత్నం ■ చైనాలో మోదీ పై హత్యాయత్నం జరిగిందంటూ సంచలన కథనాలు ■ దేశ విదేశాంగ విధానాలు, అంతర్గత భద్రత జాతీయ రాజకీయ గమనంపై ప్రభావితం ■ భారత్-అమెరికా మధ్య ఉన్న వాణిజ్య వివాదాలు మరియు సుంకాల బెదిరింపులు ■ ఆర్థికంగా ఎదిగిన చైనా, సైనిక శక్తిని పుంజుకున్న రష్యా మరియు ప్రాంతీయంగా బలపడుతున్న భారత్


తేజస్వి
హైదరాబాద్


భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచంలోనే అతి పెద్దది, అత్యంత శక్తివంతమైనది. అయితే, ఈ ప్రజాస్వామ్య సౌధం ఎప్పుడూ కుట్రలు, అంతర్జాతీయ శక్తుల జోక్యం మరియు భయంకరమైన హత్యాయత్నాల చీకటి నీడలో ఉంటూ వచ్చింది. దేశాభివృద్ధికి, జాతీయ భద్రతకు కట్టుబడిన నాయకుల పట్ల అంతర్గతంగా, బాహ్యంగా అనేక శక్తులు ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రయత్నించాయి. ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీపై హత్యాయత్నం జరిగిందంటూ అంతర్జాతీయ మీడియాలో సంచలన కథనాలు వెలువడటం, ఆ తర్వాత బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఒక అమెరికన్ ప్రత్యేక దళాల అధికారి (ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్) అనుమానాస్పద రీతిలో మరణించడం... ఈ మొత్తం పరిణామం భారతదేశ భద్రతా చరిత్రలో మరో అపాయకరమైన అధ్యాయాన్ని తెరిచింది. ఈ కుట్రను భారత-రష్యా నిఘా సంస్థలు సంయుక్తంగా భగ్నం చేశాయని, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్వయంగా మోదీని తన అత్యంత సురక్షితమైన కారులోకి పిలిచి హెచ్చరించారని వార్తలు సూచిస్తున్నాయి. దేశం యొక్క అత్యున్నత నాయకులను లక్ష్యంగా చేసుకునే ఈ ప్రయత్నాలు కొత్తవి కావు. అవి గతంలో దేశ రాజకీయ గమనాన్నే మార్చాయి.

**హతులైన గత భారత ప్రధానులు :** భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో నాయకుల మరణాలు, ముఖ్యంగా అత్యున్నత పదవులలో ఉన్న వారి మరణాలు, ఎప్పుడూ విషాదం, ఆందోళన మరియు అం తులేని కుట్ర సిద్ధాంతాల కలయికతో కూడి ఉన్నాయి. ఈ మరణాలు దేశ విదేశాంగ విధానాలు, అంతర్గత భద్రత మరియు జాతీయ రాజకీయ గమనాన్ని శాశ్వతంగా ప్రభావితం చేశాయి. ఈ జాబితాలో ప్రముఖంగా ఇద్దరు ప్రధానమంత్రులు హత్యకు గురయ్యారు, ఒక ప్రధాన మంత్రి మరణం నేటికీ ఒక రహస్యంగా మిగిలిపోయింది, మరియు ఒక శక్తివంతమైన యువనాయకుడి మరణం కూడా పలు అనుమానాలకు తావిచ్చింది.

**1)ఇందిరా గాంధీ :** భారతదేశ మొట్టమొదటి మరియు ఏకైక మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ మరణం అత్యంత భయంకరమైన మరియు ప్రతీకార చర్యగా చరిత్రలో నమోదైంది. ఆమె 1984 అక్టోబర్ 31న, తన సొంత అంగరక్షకుల కాల్పులకు బలైయ్యారు. దీనికి ప్రధాన కారణం ఆమె ఆదేశించిన ఆపరేషన్ బ్లూస్టార్, దీనిలో సిక్కుల పవిత్ర స్వర్ణదేవాలయంలో నక్కి ఉన్న ఖలిస్తాన్ వేర్పాటువాదులపై భారత సైన్యం దాడి చేసింది. ఈ చర్య సిక్కుల మత మనోభావాలను తీవ్రంగా గాయపరచడంతో, ప్రతీకారంగానే ఆమె అంగరక్షకులు బియాంత్ సింగ్ మరియు సత్వంత్ సింగ్ ఈ దారుణ చర్యకు ఒడిగట్టారు. అంతర్జాతీయంగా చూస్తే, 1971లో పాకిస్తాన్ను విభజించి బంగ్లాదేశ్ ఏర్పాటు చేయడంలో ఇందిరా గాంధీ వహించిన వ్యూహాత్మక పాత్ర ఆమెను ప్రపంచ శక్తులకు, ముఖ్యంగా అమెరికా వంటి దేశాలకు, వ్యతిరేకిగా మార్చిందని, ఈ అంతర్జాతీయ రాజకీయ కక్షలు కూడా ఆమె భద్రతా ముప్పును పరోక్షంగా పెంచాయని విశ్లేషకులు భావిస్తారు.

**2)రాజీవ్ గాంధీ :** ఇందిరా గాంధీ వారసుడిగా, ఆమె కుమారుడు రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి అయ్యారు, అయితే ఆయన కూడా అంతర్జాతీయ రాజకీయ కుట్రకు బలయ్యారు. 1991 మే 21న తమిళనాడులోని శ్రీపెరంబుదూర్లో ఎన్నికల ప్రచారం చేస్తుండగా, శ్రీలంక తమిళ వేర్పాటువాద సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలంకు చెందిన ఆత్మాహుతి బాంబర్ 'ధాను' చేతిలో హత్యకు గురయ్యారు. ఈ హత్యకు ప్రధాన కారణం, 1987లో రాజీవ్ గాంధీ శ్రీలంకతో శాంతి ఒప్పందం కుదుర్చుకుని, ఎల్టిటిఈ కు వ్యతిరేకంగా భారత శాంతి పరిరక్షక దళాన్ని పంపడం. తమ ఉద్యమాన్ని అణచివేయడానికి రాజీవ్ ప్రయత్నించారని భావించిన ఎల్ టిటిఈ, ఆయన తిరిగి అధికారంలోకి వస్తే తమ ఉనికికే ప్రమాదమని భావించి, ఆత్మాహుతి దాడి ద్వారా కక్ష తీర్చుకుంది. ఈ ఘటన భారత ఎన్నికల ప్రక్రియ చరిత్రలోనే అత్యంత చీకటి రోజుగా మిగిలిపోయింది.

**3)లాల్ బహదూర్ శాస్త్రి :** భారత రాజకీయ చరిత్రలో అత్యంత అంతుచిక్కని, రహస్య మరణంగా నేటికీ చర్చకు దారితీసేది రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి మరణం. 1966 జనవరి 11న, 1965 ఇండో-పాక్ యుద్ధం తర్వాత శాంతి ఒప్పందంపై సంతకం చేయడానికి రష్యాలోని తాష్కెంట్కు వెళ్ళిన ఆయన, ఒప్పందం జరిగిన కొన్ని గంటల్లోనే అనుమానాస్పదంగా మరణించారు. అధికారికంగా 'తీవ్ర గుండెపోటు'గా ప్రకటించినప్పటికీ, ఈ మరణం చుట్టూ అనేక కుట్ర సిద్ధాంతాలు అల్లుకున్నాయి. ఆయన శరీరం నీలం రంగులోకి మారిందని, విషప్రయోగం జరిగిందని పలువురు వాదించారు. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఆయన మరణానంతరం పోస్టుమార్టం నిర్వహించకుండానే హడావుడిగా అంత్యక్రియలు పూర్తి చేయడం. ఈ పోస్టుమార్టం లేకపోవడం, ఆయన వ్యక్తిగత వైద్యుడు కూడా అనుమానాలు వ్యక్తం చేయడం ఈ కుట్ర సిద్ధాంతాలకు మరింత బలాన్ని చేకూర్చాయి. 1965 యుద్ధంలో ఆయన నాయకత్వం మరియు "జై జవాన్, జై కిసాన్" నినాదంతో బలపడుతున్న భారత్ కొన్ని అంతర్జాతీయ శక్తులకు, దేశీయ శక్తులకు ఇష్టం లేకపోవడం ఈ మరణం వెనుక గల కుట్ర కోణాల్లో ఒకటిగా నేటికీ ప్రజలు అనుమానిస్తున్నారు.

**4)సంజయ్ గాంధీ :** ఇందిరా గాంధీ చిన్న కుమారుడు మరియు అత్యం త శక్తివంతమైన యువ నాయకుడు సంజయ్ గాంధీ మరణం కూడా దురదృష్టకరం. భారత రాజకీయాలపై బలమైన పట్టు సాధించిన సంజయ్ గాంధీ 1980 జూన్ 23న ఢిల్లీలో తన విమానం కూలిపోయిన ప్రమాదంలో మ-రణించారు. సంజయ్ ఒక అనుభవజ్ఞుడైన పైలట్ అయినప్పటికీ, విమా నాన్ని నిర్లక్ష్యంగా, తక్కువ ఎత్తులో విన్యాసాలు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని అధికారికంగా ప్రకటించారు. అయితే, ఆయన హఠాత్తుగా మరణించడం ఇందిరా గాంధీ రాజకీయ వారసత్వాన్ని ప్రభావితం చేయడంతో, దీని వెనుక కూడా రాజకీయ ప్రత్యర్థుల కుట్ర దాగి ఉందని, విమానంలో సాంకేతిక లోపం సృష్టించారని పలువురు అనుమానాలను వ్యక్తం చేశారు. ఏదేమైనా, ఒక శక్తివంతమైన కుటుంబం యొక్క రాజకీయ వారసత్వానికి, ఈ మరణం ఒక పెద్ద అడ్డుకట్ట వేసింది.

**యూనిపోలార్,మల్టీపోలార్ ప్రపంచాలు :** ఈ కుట్రల వెనుక ఉన్న అంతర్జాతీయ సంబంధాలను అర్థం చేసుకోవాలంటే, మొదట యూనిపోలార్ (ఏక ధృవ) మరియు మల్టీపోలార్ (బహుళ ధృవ) ప్రపంచం అనే భావనలను తెలుసుకోవాలి. అంతర్జాతీయ వ్యవస్థలో శక్తి (అంటే సైనిక, ఆర్థిక మరియు రాజకీయ ప్రభావం) ఎలా పంపిణీ చేయబడిందో ఈ ధృవత్వం (పోలారిటీ) వివరిస్తుంది.

యూనిపోలారిటీ అంటే ఒకే ఒక అగ్రరాజ్యం ప్రపంచాన్ని ఆధిపత్యం చేస్తుంది. 1991లో సోవియట్ యూనియన్ పతనం తర్వాత, అమెరికా ప్రపంచంలో తిరుగులేని ఏకైక అగ్రరాజ్యంగా అవతరించింది. అమెరికన్ డాలర్ ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా ఉండటం, దాని సైనిక శక్తి అపారంగా ఉండటం మరియు ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి అంతర్జాతీయ సంస్థలపై పట్టు ఉండటం వల్ల ఆ కాలం 'యూనిపోలార్ మొమెంట్'గా పిలవబడింది. ఈ వ్యవస్థలో, అమెరికాకు ఎదురు నిలబడే శక్తి మరొకటి లేదు, కాబట్టి దాని విధానాలు మరియు ప్రయోజనాలే ప్రపంచ నియమాలుగా మారాయి.

కాలక్రమేణా, ఆర్థికంగా ఎదిగిన చైనా, సైనిక శక్తిని పుంజుకున్న రష్యా మరియు ప్రాంతీయంగా బలపడుతున్న భారత్ వంటి దేశాల కారణంగా ప్రపంచ శక్తి సమతుల్యతలో మార్పు వచ్చింది. దీంతో మల్టీపోలారిటీ అనే భావన తెరపైకి వచ్చింది. మల్టీపోలార్ ప్రపంచం అంటే మూడు లేదా అంతకంటే ఎక్కువ అగ్రరాజ్యాలు లేదా శక్తి కేంద్రాలు ప్రపంచ ప్రభావాన్ని పంచుకుంటాయి. ఈ వ్యవస్థలో ఏ ఒక్క దేశమూ ప్రపంచ ఆధిపత్యాన్ని చెలాయించలేదుబీ బదులుగా, దేశాలు ఒకదానితో ఒకటి పోటీ పడతాయి, సంకీర్ణాలు ఏర్పరుస్తాయి మరియు వారి ప్రయోజనాలను బట్టి తరచుగా తమ వైఖరిని మార్చుకుంటాయి. మొదట్లో ఏక ధృవ ఆధిపత్యాన్ని కోరుకున్న అమెరికా, చైనా మరియు రష్యాల పెరుగుదలతో అనివార్యంగా ఈ బహుళ ధృవ వ్యవస్థను అంగీకరించక తప్పలేదు. అయితే, ఈ మార్పులు ఉన్నప్పటికీ, అమెరికా నేటికీ బలమైన సైనిక, ఆర్థిక శక్తిగా, పాత ప్రపంచ వ్యవస్థను నడిపించడంలో ప్రయత్నిస్తూనే ఉంది, ఈ క్రమంలో అది తన ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న దేశాలపై పలు రకాల ఒత్తిడిని పెంచుతుంది.

ఇటువంటి అంతర్జాతీయ రాజకీయ పోటీలో, డీప్ స్టేట్ అనే భావన తరచుగా ప్రస్తావనకు వస్తుంది. డీప్ స్టేట్ అంటే ఎన్నికైన నాయకత్వంతో సంబంధం లేకుండా, దేశంలో స్థిరంగా ఉండే శక్తివంతమైన గూఢచార సంస్థలు (సిఐఏ, ఎన్ ఎస్ ఈ వంటివి), సైనిక, బ్యూరోక్రటిక్ మరియు దౌత్య సంస్థల శాశ్వత ప్రభావం. ఈ సంస్థలు తమ దేశ ప్రయోజనాలను, ముఖ్యంగా ఆర్థిక మరియు వ్యూహాత్మక ప్రయోజనాలను కాపాడటానికి తెర వెనుక నుండి పనిచేస్తాయని, అవసరమైతే అంతర్జాతీయంగా కుట్రలు చేస్తాయని లేదా ప్రభుత్వాలను అస్థిరపరుస్తాయని కుట్ర సిద్ధాంతాలు పేర్కొంటాయి. ఈ డీప్ స్టేట్ యొక్క ప్రధాన లక్ష్యం, తమ దేశ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరత్వాన్ని లేదా అస్థిరత్వాన్ని సృష్టించడం.

చమురు వనరులు మరియు ప్రాంతీయ ఆధిపత్యం ఈ కుట్రలన్నింటికీ ప్రధాన కారణాలుగా చెబుతారు. చమురు ధరలపై నియంత్రణ, డాలర్ యొక్క విలువను కాపాడుకోవడం, మరియు తమకు విధేయత చూపని నాయకులను తొలగించడం అమెరికా వంటి అగ్రరాజ్యాల వ్యూహాలలో భాగమని చాలా మంది విశ్లేషకులు వాదిస్తారు. ఉదాహరణకు, సద్దాం హుస్సేన్ ఇరాక్లో చమురు విక్రయాలను డాలర్కు బదులుగా యూరోలో జరపడానికి ప్రయత్నించినప్పుడు, అది అమెరికన్ ఆర్థిక ప్రయోజనాలకు విఘాతం కలిగించిందని, అందువల్లే ఇరాక్ పై దాడి జరిగిందని ఒక బలమైన కుట్ర సిద్ధాంతం ఉంది. అలాగే, సిరియాలో ఆయిల్ పైప్లైన్ల మార్గాలు, ప్రాంతీయంగా రష్యాకు గల మద్దతు మరియు అధ్యక్షుడు బషర్ అల్-అస్సాద్ పశ్చిమ దేశాల ప్రయోజనాలకు లొంగకపోవడం వంటి కారణాల వల్లే అక్కడ అంతర్యుద్ధం చెలరేగిందని భావిస్తారు.

ఈ అంతర్జాతీయ రాజకీయాలలో, భారత్లోని ఇందిరా గాంధీ వంటి నాయకులు అలీన విధానాన్ని అనుసరించి, అమెరికన్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా తమ స్వంత మార్గంలో ముందుకు సాగాలని ప్రయత్నించారు. రష్యాతో వ్యూహాత్మక సంబంధాలు పెట్టుకోవడం, దేశీయంగా బలమైన నిర్ణయాలు తీసుకోవడం వంటి చర్యలు కొన్ని అగ్రరాజ్యాల ప్రయోజనాలను దెబ్బతీశాయని భావించే వారు, లాల్ బహదూర్ శాస్త్రి మరియు ఇందిరా గాంధీ మరణాల వెనుక అంతర్జాతీయ గూఢచార సంస్థల హస్తం ఉందనే వాదనను బలంగా వినిపిస్తారు. భారత నాయకులు తమ సొంత నిర్ణయాలను ప్రపంచ వేదికపై ధైర్యంగా ప్రకటించడం, ఏక ధృవ ఆధిపత్యాన్ని ప్రశ్నించడం వంటివి వారికి అంతర్జాతీయంగా ముప్పును తెచ్చిపెట్టాయని ఈ సిద్ధాంతాల సారాంశం.

ప్రస్తుతం, ఇరాన్ ఈ అంతర్జాతీయ శక్తి పోరాటంలో నిలదొక్కుకోవడానికి తీవ్రంగా పోరాడుతోంది. ఇరాన్ యొక్క అణు కార్యక్రమం, ఇజ్రాయెల్కు వ్యతిరేక వైఖరి మరియు గల్ఫ్ ప్రాంతంలో షియా శక్తులకు మద్దతు ఇవ్వడం పశ్చిమ దేశాల ప్రయోజనాలకు తీవ్రంగా వ్యతిరేకం. అయినప్పటికీ, ఇరాన్ రష్యా మరియు చైనా వంటి బహుళ ధృవ శక్తుల నుంచి మద్దతు కూడగట్టుకుని, అమెరికా విధించిన ఆంక్షలను ధైర్యంగా ఎదుర్కొంటూ, పశ్చిమ దేశాల ఒత్తిడికి లొంగకుండా తన స్థానాన్ని బలంగా కాపాడుకుంటోంది. ఇది మల్టీపోలార్ ప్రపంచం యొక్క కొత్త లక్షణాలను సూచిస్తుంది, ఇక్కడ ఒక అగ్రరాజ్యం తన విధానాలను ప్రపంచంపై పూర్తిగా రుద్దడం కష్టమవుతోంది, మరియు స్థానిక శక్తులు తమ ఉనికిని కాపాడుకోవడానికి పోరాడుతున్నాయి. భారతదేశం ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా, అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఎదుగుతున్న ఈ తరుణంలో, అంతర్జాతీయ రాజకీయాల్లో దేశం తన సొంత మార్గాన్ని ఎంచుకోవడానికి దృఢంగా నిలబడుతోంది. ఏకధ్రువ ఆధిపత్యాన్ని కోరుకునే అమెరికాకు, ఈ బహుళ ధ్రువ ప్రపంచంలో భారతదేశం చూపించే రాజీలేని స్వయంప్రతిపత్తి ఒక సవాలుగా పరిణమించింది. అందువల్ల, భారత్ను తమ వైపుకు పూర్తిగా లాక్కోవడానికి లేదా కనీసం దాని నిర్ణయాలపై పట్టు సాధించడానికి అమెరికా వివిధ మార్గాల్లో ఒత్తిడి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నట్లుగా అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

నేటి ప్రపంచంలో భారతదేశం అనుసరిస్తున్న విదేశాంగ విధానం కోల్డ్ వార్ కాలం నాటి అలీన విధానం నుండి రూపాంతరం చెంది, 'వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి'గా రూపుదిద్దుకుంది. దీని ముఖ్య ఉద్దేశం ఒక్కటే: రక్షణ, వాణిజ్యం లేదా విదేశాంగ విధానానికి సంబంధించిన ఏ నిర్ణయమైనా ఏ ఒక్క అగ్రరాజ్యం ఒత్తిడికి లోను కాకుండా, కేవలం భారతదేశ జాతీయ ప్రయోజనాల ఆధారంగానే తీసుకోవడం. ఈ వైఖరికి అనుగుణంగానే భారత్ బహుముఖ భాగ స్వామ్యం అనే వినూత్న వ్యూహాన్ని అమలు చేస్తోంది. దీనిలో భాగంగా, భారత్ అమెరికాతో కలిసి క్వాడ్ వంటి కూటముల్లో పాలుపంచుకుంటూనే, మరోవైపు రష్యా మరియు చైనా సభ్య దేశాలుగా ఉన్న బ్రిక్స్ , షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ వంటి వేదికల్లో కూడా క్రియాశీలకంగా వ్యవహరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద యువశక్తిని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థను కలిగి ఉన్న భారతదేశం, తన నిర్ణయాలలో రాజీ పడాల్సిన అవసరం లేదనే దృక్పథాన్ని బలంగా నమ్ముతోంది.అయితే, భారతదేశం తన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కొనసాగించడానికి ప్రయత్నిస్తున్న తరుణంలో, అమెరికా నుంచి ఒత్తిడి తీసుకురావడానికి ముఖ్యంగా రెండు కీలక అంశాలు కారణంగా ఉన్నాయి. మొదటిది, రక్షణమరియు ఇంధనరంగాల్లో భారత్ రష్యాపై ఆధారపడటం. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా రష్యాపై అమెరికా మరియు పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించినప్పటికీ, భారత్ మాత్రం తన నిర్ణయంపై వెనక్కి తగ్గకుండా రష్యా నుంచి అత్యాధునిక ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థలను కొనుగోలు చేయాలని దృఢంగా నిలబడింది.

(మిగతా రేపటి సంచికలో)

# స.హ సుదీర్ఘ ద్విశాబ్ది ప్రయాణం లో తీరని పురిటి కష్టాలు

■ చట్టం అమలు కోసం పోరాడిన యోధులెందరో... ■ తొలి నాళ్లలో కనిపించిన ఉత్సాహం నేడు లేదాయె ■ కమిషనర్లుగా చొచ్చుకొచ్చిన రాజకీయ ప్రేరేపిత నాయకులు ■ అధికారఅధికార అవినీతి ప్రక్షాళనకు సహకరించని అధికారగణాలు ■ ఉద్దేశపూర్వకంగా జనం సమాచారహక్కుని అణగదొక్కుతున్న వైనాలు


టేకి.సురేష్ కుమార్
8500962989





సమాచార హక్కు చట్టం చట్ట రూపం దాల్చడానికి చాలా ఉద్యమాలు, ప్రయత్నాలు జరిగాయి, ఆ పరంపరలో పదవి విరమణ చేసిన ఐ.ఏ.ఎస్ అధికారి జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో ఏర్పడ్డ లోక్సత్తా సంస్థ ఆధ్వర్యంలో.. అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్సింగ్కి సుమారు లక్ష ఇరవై వేలకు పైగా పోస్ట్ కార్డుల ద్వారా సమాచార హక్కు చట్టం చేయాల్సిందిగా కోరుతూ ప్రజలు పోస్ట్ కార్డులు పంపి ఉద్యమం చేసి,2005 జూన్ లో పార్లమెంటు సమాచార హక్కు చట్టం చేసిన తదుపరి సదరు చట్టం వివరాలను అరచేతిలో పట్టే విధంగా తయారు చేయించి,అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి,పంపిణీ కూడా చేపట్టింది,సమాచారహక్కు చట్టం-2005 అక్టోబర్ 2తేదీ నుంచి భారత ప్రజలకు అందుబాటులోకి వచ్చిన సందర్భంలో దివంగత రామోజీరావు ఈనాడు ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో ఓ ముందడుగు విభాగాన్ని ఏర్పాటుచేసి, సమర్థులు, నిష్ణాతులైన వారిని నియమించి వారి ద్వారా రాష్ట్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు సుమారు ఆరేళ్ల పాటు చేపట్టి,చట్టం ముఖ్యమైన అంశాలను, నిబంధనలను ఓ రంగుల పుస్తక రూపంలో ముద్రించి ప్రజలకి కేవలం ఐదు రూపాయలకే అందించి అనిర్వచన సేవలందించారు.

సమాచార హక్కు చట్టం చేసి రెండు దశాబ్దాలు గడచిన సదరు చట్టం అమలులో నేటికీ పురిటి కష్టాలు తీరలే, ప్రభుత్వ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న సమాచారం అందించడానికి కూడా తీవ్ర జాప్యం,ప్రజా సమాచార అధికారుల నిర్లక్ష్యం,మరోపక్క కేంద్ర,రాష్ట్ర సమాచార కమీషన్లలో ప్రధాన సమాచార కమిషనర్,సమాచార కమిషనర్ల నియమకాల్లో తీవ్రజాప్యాలు,పదవీ విరమణ చేసిన ఉన్నతాధికారులే సమాచార కమిషనర్లుగా పలు చోట్ల నియమింపబడడం, సామాజిక సేవకులు,సమాచార హక్కు చట్ట పరిరక్షణ కార్యకర్తలు, పాత్రికేయులు, నిబద్ధతగల వారు సమాచార కమిషనర్లుగా నియమింపబడకపోవడం వంటి అంశాలు.. చాలా సందర్భాల్లో సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజానీకానికిఅందుబాటులోకి రావడానికి పలువిధాలుగా మోకాలడ్డుతున్నా యని పిస్తుంది.!ప్రభుత్వాల పాలన పారదర్శకంగా జరగాలన్న,సామాన్య ప్రజ లకు ప్రభుత్వ ఫలాలు అందాలన్నా..సమాచార హక్కు చట్టం..పటిష్ట అమలు అనేది ప్రధాన భూమిక పోషిస్తుందన్న అంశాన్ని అందరూ గుర్తు ఎరగాల్సి ఉంది.

**సమాచార హక్కు చట్టం గురించి క్లుప్తంగా...** సమాచార హక్కు చట్టం-2005 అక్టోబర్ 12తేదీ నుంచి భారత ప్రజలకు అందుబాటులోకి వచ్చింది., పౌరులు కావలసిన సమాచారాన్ని ప్రభుత్వయంత్రాంగాల నుండి పొందే హక్కును కల్పించే చట్టం, పౌరులు సమాచారాన్ని పొందడం ద్వారా పాలనలో పారదర్శకతను పెంచడానికి,జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడానికి సహాయపడుతుంది.

**ప్రభుత్వ కార్యాలయాల్లో :** ప్రజా సమాచార అధికారి,సహాయ ప్రజా సమాచార అధికారి., ప్రథమ అప్పిలేట్ అధికారి యొక్క వివరాల బోర్డు కార్యాలయం వద్ద ఉండాలి,చాప్టర్ 2లో 4(1)బికి సంబంధించి 17అంశాలు గల కార్యాలయ సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

**సమాచార హక్కు చట్ట ప్రధాన అంశాలు,**

**సమాచార హక్కు:** ప్రతి పౌరుడికి, ప్రభుత్వ యంత్రాంగాల వద్ద ఉన్న సమాచారాన్ని అభ్యర్థించే హక్కు ఉంది.

**ప్రజా అధికారం:** చట్టం ప్రకారం, 'ప్రజాఅధికారం' అంటే రాజ్యాంగం ద్వారా లేదా దాని కింద స్థాపించబడిన ఏదైనా అధికారం లేదా సంస్థబీ లేదా పార్లమెం ట్ లేదా రాష్ట్ర శాసనసభ చేసిన ఏదైనా ఇతర చట్టం ద్వారా లేదా కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా సమాచారం కోసం అభ్యర్థన:ారులు, ప్రభుత్వ యంత్రాంగాల నుండి సమాచారం కోసం అభ్యర్థనలు చేయవచ్చు. అభ్యర్థనలు సాధారణంగా, అభ్యర్థన చేసిన 30 రోజులలోపు సమాచారం ఇవ్వాలి.,ప్రాథమిక హక్కులకు సంబంధించిన సమాచారం కోరితే 48 గంటల్లో ఇవ్వాలి.

**సమాచార హక్కు కమిషన్ :** సమాచారహక్కుచట్టం-2005, ప్రకారం కేంద్ర మరియు రాష్ట్ర స్థాయిలో సమాచార హక్కు కమిషన్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కమిషన్లు, సమాచార హక్కును సమర్థవంతంగా అమలు చేయడానికి సహాయపడతాయి. కేంద్రంలో కేంద్ర సమాచార కమిషన్,రాష్ట్రంలో రాష్ట్ర సమాచార కమిషన్లు అమలు అంశాలను పరిశీలించి పరిష్కార మార్గాలు సూచిస్తాయి. ప్రధాన సమాచార కమిషనర్,కమిషనర్లుగా.. దరఖాస్తుదారుల్లో.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి.,ప్రతిపక్ష నేత, క్యాబినెట్ మంత్రి సభ్యులుగా గల కమిటీ సిఫార్సు మేరకు గవర్నర్ నియమిస్తారు.

**అప్పీళ్లు & ఫిర్యాదులు :** ఎవరైనా భారత పౌరుడు ప్రజా సమాచార అధికారిని సమాచారం కోరుతూ దరఖాస్తు చేసిన తదుపరి చట్టం నిర్దేశించిన సమయంలో సమాచారం ఇవ్వక పోయినా అసత్య,అసంపూర్తి సమాచార ఇచ్చిన సదరు పౌరుడు ఆపై అధికారికి ప్రథమ అప్పీలు సెక్షన్19(1)ప్రకారం లేదా సమాచార కమిషన్కు ఫిర్యాదు సెక్షన్18(1) ప్రకారం చేయవచ్చు.. అయితే ఈ మధ్య కొన్ని ఫిర్యాదుల విచారణలో.. సమాచార కమిషన్లు ప్రథమఅప్పీలుచేసుకుని కమిషన్కి ద్వితీయ అప్పీలు చేసుకోవలసిందిగా సూచిస్తున్నారు.

**ఫిర్యాదులు:** సమాచార హక్కు చట్టం ప్రకారం, పౌరులు సమాచార హక్కును పొందడంలో ఎదుర్కొనే సమస్యల గురించి ఫిర్యాదులు చేయవచ్చు.

**అప్పీళ్లు:** సమాచార హక్కును అభ్యర్థించినప్పుడు, సమాచారం అందించడంలో విఫలమైనట్లయితే, పౌరులు అప్పీల్ చేయవచ్చు.. విచారణ సమయంలో తీవ్ర ఉల్లంఘనలో చూపిన సమాచార అధికారులపై కేంద్ర లేదా రాష్ట్ర సమాచార కమిషనర్(కమిషన్లు) జరిమానా విధించే, ఫినాల్టీ విధించే అవకాశం, శాఖాపరమైన చర్యలకు ఉన్నత అధికారులకు ఆదేశించడం చేయొచ్చు.!

**సమాచారం కోసం రుసుము:** సమాచారం కోసం అభ్యర్థన చేసినప్పుడు, కొంత రుసుము చెల్లించవలసి ఉంటుంది. మండల స్థాయిలో సమాచారం అందించడానికి దరఖాస్తు రుసుము ఐదు రూపాయలుగా., డివిజన్,జిల్లా, ఆ పై స్థాయిలో సమాచారం కోసం దరఖాస్తు చేసేటప్పుడు పది రూపాయలు దరఖాస్తు రుసుముగా ప్రభుత్వం నిర్ణయించింది.సదరు దరఖాస్తు ఫీజును: కోర్టు ఫీ స్టాంప్., ఇండియన్ పోస్టల్ ఆర్డర్ ,డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో కూడా చెల్లించవచ్చు., దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి రుసుము ఉచితం.

**ఎవరైనా సమాచార హక్కు దరఖాస్తు చేయదలిస్తే:** దరఖాస్తు స్పష్టంగా,క్లుప్తంగా నేరుగా ఏ సమాచారం కావాలో,కోరాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో., హై కోర్టు, సుప్రీంకోర్టులో., కొన్ని రాష్ట్రాల్లో. సమాచార హక్కు చట్టం-2005 ద్వారా దరఖాస్తు ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించే సదుపాయాలు ఉన్నాయి.! ఎవరైనా సమాచారం కోరుతూ ప్రజా సమాచార అధికారికి దరఖాస్తు చేసిన తదుపరి., దరఖాస్తుదారు కోరిన సమాచారం ప్రజా సమాచార అధికార వద్ద లేని ఎడల, సదరు సమాచారం ఏ సమాచార అధికారి వద్ద లభ్యమవుతుందో వారికి సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్6(3) ప్రకారం దరఖాస్తు అందిన ఐదు రోజుల్లో ఆ దరఖాస్తు బదిలీ చేసి,,అందులో పేర్కొన్న అంశాల సమాచారం దరఖాస్తు దారునికి నేరుగా పంపాల్సిందిగా దాంట్లో పేర్కొనవలసి ఉంది.,సదరు అంశాన్ని దరఖాస్తుదారుకి తెలియచేయాలని చట్టం చెబుతుంది.

**సమాచారం ఇవ్వకుండా కొన్ని మినహాయింపులు :** సెక్షన్ 8 లో అంశాలకు సంబంధించిన అంశాలు సమాచారం వెల్లడించాల్సిన అవసరం లేదని అయితే సెక్షన్ 10 అనుసరించి అందులో (ఇవ్వకూడని సమాచారాన్ని మినహాయించి) ఇవ్వదగిన సమాచారాన్ని ప్రజా సమాచార అధికారి ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవచ్చు.,

**సెక్షన్ 11 ప్రకారం :** తృతీయ పక్షానికి సంబంధించిన అత్యంత గోప్యమైన సమాచారం సదరు తృతీయ పక్ష వ్యక్తికి తెలియజేసి వారి అనుమతితో వెల్లడించవచ్చు.! దేశ భద్రత, అంతర్గత భద్రత మరియు ఆర్థిక అంశాలు,ప్రభుత్వపర నిర్ణయాల్లో అంతర్గత అంశాలు.తదితర సమాచారం ఈ చట్టపరిధిలోకి రాదు.! ఏదైనా దర్యాప్తు సంస్థ యొక్క దర్యాప్తు అంశాలు కూడా రావు.! ఒకవేళ కావాలి అంటే దాంట్లో విస్తృత ప్రజా ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయనే అంశాన్ని దంఖాస్తుదారే రుజువు చేసుకోవాల్సి ఉంది,అంతే కాకుండా న్యాయస్థానం ద్వారా తగు ఉత్తర్వులు పొందాల్సి ఉంది.!

**సమాచార హక్కు చట్టం యొక్క లక్ష్యాలు:** ఈ చట్టం ప్రధానంగా పాలనలో పార దర్శకతను పెంచడానికి, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడానికి మరియు అవినీతిని నివారించడానికి సహాయపడుతుంది.

**స.హ కు సహకారం ఇవ్వండి:** కోట్లాది ప్రజల కోసం ఎంతో ఉన్నతమైన ఆలోచనలతో, ఆశయాలతో చేయబడ్డ సమాచార హక్కుచట్టం-2005,ఈ మధ్య చాలా నిరాదరణకు గురవుతుందని ఆరోపణలు ఉన్నాయి. పలు విభాగాల్లో ప్రభుత్వ శాఖల్లో ప్రజా సమాచార అధికారులు సమాచార హక్కు దరఖాస్తులకు.. చాలా నిర్లక్ష్యంగా సమాచారం ఇస్తున్న సందర్భాలున్న,సమాచార కమిషన్లో ద్వితీయ అప్పీలు, ఫిర్యాదులు వేలాదిగా అపరిష్కృతంగా ఉన్నా.! సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించిన ప్రజా సమాచార అధికారులకు ఫినాయిల్టీలు విధించిన,శాఖపరమైన చర్యలు తీసుకునే దాఖలాలు చాలా అరుదు.! అప్పీలుదారులకు సమాచార కమిషన్లో సరైన త్రాగే నీటి సదుపాయాలు, కూర్చు నే సౌకర్యాలు లేవనే ఆరోపణలున్నాయి.! పదవి విరమణ చేసిన వారికి పునరావాస కేంద్రాలుగా సమాచార కమిషన్లు..తయారయ్యాయని ఆరోపణలు వచ్చాయి.?అదే సందర్భాల్లో వివిధ రాష్ట్రాల్లో సమాచార కమిషన్లలో., కేంద్ర సమాచార కమిషన్లో.. వేలాదిగా.. ద్వితీయ అప్పీలు.,ఫిర్యాదులు అపరిష్కృతంగా ఉండడం.. సదరు చట్టం అమలు పర్యవేక్షణ పై చూపుతున్న శ్రద్ధకు అర్థం పడుతు.. చాలా దయనీయమైన పరిస్థితిలో సమాచార హక్కు చట్టం అమలు ఉండడం చాలా ఆందోళనకర విషయం.గత ఆరు సంవత్సరాల్లో ..జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రాల్లో..సమాచార హక్కుచట్ట కమిషనర్ల నియమకాలలో తీవ్ర జాప్యంపై సుప్రీంకోర్టులో..ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలైన తదుపరి సమాచార కమీషనర్ల నియామకాలు జరుగుతుండడం గమనార్హం.!

ఏ ప్రజల కోసమైతే ఈచట్టం చేశారో... వారికే సరైన సహకారం లేదని, సమాచార కమిషన్లు, ప్రభుత్వాలు సమాచార హక్కు చట్ట పరిరక్షణ కోసం,లక్ష్యాల కోసం నిరంతరం సహకారం,ప్రోత్సాహం అందించాలని, సమ-ర్థులను,సేవాభావం గల వారిని సమాచార కమిషనర్లుగా నియమించాలని. ప్రజలు,సమాచారహక్కుచట్ట ప్రచార కార్యకర్తలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## హెచ్‌సీఏహెచ్ ప్రారంభించిన తెలంగాణ అత్యాధునిక రోబోటిక్ ల్యాబ్

విశ్వ స్ట్రోక్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని హెచ్సిఎహెచ్ సువిటాస్ పునరావాస కేంద్రం అత్యాధునిక "రోబోటిక్స్ అండ్ రికవరీ ల్యాబ్"ను ప్రారంభించింది. ఈ ల్యాబ్ భారతదేశంలో వేగవంతమైన పునరావాసాన్ని సాధ్యంచేయాలనే హెచ్‌సీఏహెచ్ లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోంది. రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు (ఎఐ), మరియు వైద్య నైపుణ్యాల సమ్మేళనం ద్వారా మెరుగైన రోగి సంరక్షణ అందించడమే దీని ఉద్దేశ్యం.
తెలంగాణలో స్ట్రోక్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి, ముఖ్యంగా 18%–%45 ఏళ్ల మధ్య వయస్సు గల నగర ప్రజలలో. కూర్చునే జీవనశైలి, ఒత్తిడి, ఊబకాయం, మరియు పోస్ట్–కోవిడ్ సమస్యలు ప్రధాన కారణాలు. భారత్‌లో ప్రస్తుతం ప్రతి 1.17 మిలియన్ జనాభాకు కేవలం ఒక రిహాబిలిటేషన్ సెంటర్ మాత్రమే ఉండటం వల్ల రోబోటిక్ ఆధారిత రికవరీ సెంటర్ల అవసరం మరింతగా పెరిగింది.
హైదరాబాద్ సెంటర్‌లో రోబోటిక్ గైట్ ట్రైనింగ్ సిస్టమ్స్, ఆర్మ్ మరియు హ్యాండ్ రిహాబిలిటేషన్ యూనిట్లు, న్యూరోమస్క్యులర్ ఎలక్ట్రికల్ స్టిమ్యులేషన్ (ఎన్ఎంఇఎస్), గేమిఫైడ్ బాలెన్స్ బోర్డ్స్, మరియు వర్చువల్ రియాలిటీ (వి.ఆర్) థెరపీ వంటి ఆధునిక సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయి.
రోగులు కేవలం 30 నిమిషాల్లోనే 1000 అడుగుల వరకు నడవగలరు. "గైటర్" అనే భారతీయ రోబోటిక్ గైట్ ట్రైనర్ దేశీయ మెడ్టెక్ సామర్థ్యానికి నిదర్శనం.
హెచ్‌సీఏహెచ్ సహ వ్యవస్థాపకులు డాక్టర్ గౌరవ్ తుక్రాల్ మరియు అంకిత్ గోయల్ మాట్లాడుతూ, ఈ ల్యాబ్ రోగుల పునరావాస ప్రక్రియను శాస్త్రీయంగా, కొలిచే విధంగా మరియు ఉత్సాహపరిచే విధంగా రూపొందించిందని తెలిపారు.




వి.ఆర్ మరియు ఎన్ఎంఇఎస్ వంటి పద్ధతులు మెదడు న్యూరోప్లాస్టిసిటిని మెరుగుపరచి మాట, కదలిక, మరియు సమతుల్యతను పునరుద్ధరిస్తాయి.
ఈ సెంటర్ కేవలం వైద్యం కోసం కాకుండా, రోగులకు "జీవితం తిరిగి నడకలోకి" తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తోంది.

### ఎస్‌బిఐ లైఫ్ గిన్నిస్ రికార్డుతో మహిళా ఆరోగ్య చైతన్యం




ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు "థాంక్స్–ఎ–డాట్" కార్యక్రమం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డును సాధించింది. హైదరాబాదులో 1,191 "హగ్ ఆఫ్ లైఫ్" బ్యాగులతో రూపొందించిన భారీ మోసాయిక్ ద్వారా "బ్రెస్ట్ సెల్ఫ్ ఎగ్జామ్" సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తెచ్చింది. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ లైఫ్ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ జింగ్రాన్, నటి మరియు బ్రెస్ట్ క్యాన్సర్ విజేత మహిమా చౌదరి, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. భారతదేశంలో బ్రెస్ట్ క్యాన్సర్ మహిళల్లో అత్యధికంగా కనిపించే వ్యాధిగా ఉన్న నేపథ్యంలో, ఈ కార్యక్రమం మహిళలు తమ ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని ప్రోత్సహిస్తోంది. ఎస్‌బిఐ లైఫ్ రూపొందించిన "హగ్ ఆఫ్ లైఫ్" బ్యాగ్ ద్వారా స్వీయ పరీక్షను సురక్షితంగా నేర్చుకునే అవకాశం కల్పించారు. మహిళలు కుటుంబాన్ని సంరక్షించడంతో పాటు తమ ఆరోగ్యాన్ని కూడా చూసుకోవాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రేరేపిస్తున్నారు. ఈ ప్రయత్నం "అప్నే లియే, అప్నో కే లియే" అనే భావజాలాన్ని ప్రతిబింబిస్తూ స్వీయ సంరక్షణను జీవనశైలిగా మార్చే దిశగా ముందడుగు వేసింది.

### కోటక్811 నుంచి కొత్త 3 ఇన్ 1 సూపర్ అకౌంట్ ఆవిష్కరణ




ముంబైలో కోటక్ 811 డిజిటల్ బ్యాంకింగ్ ప్లాట్‌ఫారమ్ "3 ఇన్ 1 సూపర్ అకౌంట్''ను ప్రారంభించింది. ఇది సేవింగ్ అకౌంట్, ఫిక్స్డ్ డిపాజిట్, మరియు సూపర్.మనీతో భాగస్వామ్యంతో సెక్యూర్డ్ క్రెడిట్ కార్డు వంటి మూడు సదుపాయాలను ఒకేచోట అందిస్తోంది. ఈ సేవ సాధారణ భారతీయుల కోసం రూపుదిద్దుకుంది ం ఉద్యోగులు, విద్యార్థులు, కొత్తగా ఉద్యోగంలోకి అడుగుపెట్టినవారు వంటి వారు తమ డబ్బును సులభంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలనుకునే వారిని లక్ష్యంగా తీసుకుంది. కేవలం ₹1,000తో ప్రారంభించవచ్చును, ఎఫ్‌డీపై వడ్డీతో పాటు ఖర్చులపై క్యాష్‌బ్యాక్ పొందే అవకాశం ఉంది. ఈ ఖాతా పూర్తిగా డిజిటల్ పద్ధతిలో ప్రారంభించవచ్చును, ఎటువంటి పేపర్‌వర్క్ అవసరం లేదు. ఎఫ్‌డీ ఆధారంగా ఖర్చు పరిమితిని నియంత్రించుకోవచ్చు. యూపీఐ ద్వారా క్రెడిట్ చెల్లింపులు కూడా చేయవచ్చు. కోటక్811 అధిపతి మనీష్ అగర్వాల్ ఈ అకౌంట్ మనీ మేనేజ్‌మెంట్‌ను సులభతరం చేస్తుందని తెలిపారు. సూపర్.మనీ వ్యవస్థాపకుడు ప్రకాశ్ సికారియా మరియు కోటక్811 సహాధ్యక్షుడు జయ్ కోటక్ కూడా ఈ కార్యక్రమం సాధారణ వినియోగదారుల ఆర్థిక స్వయం సమృద్ధికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు.

### ప్రపంచ వ్యాపార వేదికలో మరోసారి సచిదానంద్ ఉపాధ్యాయ్ కీర్తి



సచిదానంద్ ఉపాధ్యాయ్, లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా, వరుసగా రెండోసారి టైమ్ మ్యాగజైన్‌లో చోటు దక్కించుకున్నారు. 2024 మరియు 2025 సంవత్సరాల్లో "ఎంట్రప్రెన్యూర్స్ టు వాచ్" జాబితాలో ఆయన ఎంపిక కావడం, భారత ఆరోగ్యరంగం మరియు ఆధునిక తయారీ రంగాల్లో ఆయన చేసిన ఆవిష్కరణాత్మక మార్పులకు గుర్తింపుగా నిలిచింది. ఆయన నాయకత్వంలో సంస్థ 98% దృష్టిని మెడ్‌టెక్, డయాగ్నోస్టిక్స్, జీనోమిక్స్ మరియు బయోటెక్ తయారీపై కేంద్రీకరించింది. రెనాలిక్స్ స్మార్ట్ డయాలిసిస్ వ్యవస్థ, వన్ డీఎన్ఏ జన్యు పరీక్షా వేదిక, మరియు కృత్రిమ మేధస్సు ఆధారిత క్యాన్సర్, సికిల్ సెల్ నిర్ధారణ పరికరాలు వంటి ప్రాజెక్టులు దేశీయ ఆరోగ్య రంగానికి మేలు చేస్తూ, "మేక్ ఇన్ ఇండియా" మరియు "ఆత్మనిర్భర్ భారత్" లక్ష్యాలకు బలాన్నిచ్చాయి. లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ అమెరికా మరియు సార్క్ దేశాల్లో విస్తరణ సాధించి, 2028 నాటికి ఆసియాలో అతి పెద్ద బయోకెమిస్ట్రీ మరియు మెడికల్ పరికరాల తయారీ కేంద్రాల స్థాపన దిశగా అడుగులు వేస్తోంది. ఉపాధ్యాయ్ విజయాలు భారతదేశాన్ని ప్రపంచ ఆరోగ్య రంగంలో అగ్రగామిగా నిలబెట్టే దిశగా ముందుకు తీసుకెళున్నాయి.

### క్యాప్‌జెమినీ మూడవ త్రైమాసికం 2025 ఆదాయ వృద్ధి నివేదిక

Capgemini

క్యాప్‌జెమినీ సంస్థ 2025 మూడవ త్రైమాసికంలో ఆ5,393 మిలియన్ ఆదాయం సాధించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 2.9% స్థిర మారకపు రేట్ల వద్ద వృద్ధిని సూచిస్తుంది. ఈ ఫలితాలు అంచనాలను మించాయని సంస్థ ప్రకటించింది. కృత్రిమ మేధస్సు , క్లౌడ్, డేటా సేవలపై ఉన్న డిమాండ్ కారణంగా ఈ వృద్ధి సాధ్యమైందని సంస్థ తెలిపింది. ప్రాంతాలవారీగా చూస్తే, ఉత్తర అమెరికా ప్రాంతం 7% వృద్ధి నమోదు చేసింది, యునైటెడ్ కింగ్‌డమ్ మరియు ఐర్లాండ్ 9% వృద్ధితో ముందంజలో ఉన్నాయి. ఫ్రాన్స్‌లో మాత్రం 4.7% తగ్గుదల నమోదైంది. ఆసియా–పసిఫిక్ మరియు లాటిన్ అమెరికా ప్రాంతాలు 13.6% వృద్ధితో బలమైన ప్రదర్శన చూపాయి. యూరప్‌లోని ఇతర ప్రాంతాలు స్వల్పంగా –1.5% తగ్గాయి. వ్యాపార విభాగాల పరంగా, అప్లికేషన్స్ %ం% టెక్నాలజీ విభాగం 5.7% వృద్ధి సాధించగా, ఆపరేషన్స్ %ం% ఇంజినీరింగ్ విభాగం 1.3% వృద్ధి చూపింది. సంస్థ మొత్తం ఉద్యోగుల సంఖ్య సెప్టెంబర్ 30, 2025 నాటికి 3,54,700గా ఉంది, ఇది గత ఏడాదితో పోలిస్తే 4.7% పెరిగింది. 2025 ఆర్థిక లక్ష్యాలను సంస్థ సవరించింది. స్థిర మారకపు రేట్లపై ఆదాయ వృద్ధి లక్ష్యం 2.0% నుండి 2.5% వరకు పెంచబడింది. ఆపరేటింగ్ మార్జిన్ 13.3% నుండి 13.4% మధ్య ఉండవచ్చని అంచనా. స్వేచ్ఛా నగదు ప్రవాహం ఆ1.9 బిలియన్ వద్ద స్థిరంగా ఉండనుంది. డబ్ల్యుఎన్ఎస్ సంస్థను కొనుగోలు పూర్తి కావడంతో, విలీనాల ద్వారా సుమారు 2 శాతం ఆదాయ వృద్ధి సహకారం ఉంటుందని పేర్కొంది.

### టీవీఎస్ మోటార్ రెండవ త్రైమాసికంలో రికార్డు స్థాయి ఆదాయం

TVS

టీవీఎస్ సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ₹11,905 కోట్లు ఆపరేటింగ్ ఆదాయం నమోదు చేసింది. ఇది గత సంవత్సరం అదే కాలంలోని ₹9,228 కోట్లతో పోలిస్తే 29% వృద్ధి. సంస్థ ఇప్పటివరకు అత్యధిక ఆదాయం, అమ్మకాలు, లాభాలను ఈ త్రైమాసికంలో సాధించింది. ఆపరేటింగ్ ఇబిఐటిడిఎ ₹1,509 కోట్లకు పెరిగి 40% వృద్ధి చూపగా, మార్జిన్ 12.7%కి మెరుగుపడింది. పన్ను ముందు లాభం (పిబిటి) 37% పెరిగి ₹1,226 కోట్లకు చేరింది. మొత్తం రెండు చక్రాల మరియు మూడు చక్రాల వాహనాల విక్రయాలు 23% పెరిగి 15.07 లక్షల యూనిట్లకు చేరాయి. ఇందులో మోటార్‌సైకిల్ అమ్మకాలు 20%, స్కూటర్ అమ్మకాలు 30%, అంతర్జాతీయ మార్కెట్ విక్రయాలు 31% వృద్ధి సాధించాయి. మూడు చక్రాల వాహనాల అమ్మకాలు 41% పెరిగాయి. ఈ వృద్ధి సంస్థ చరిత్రలో అత్యధికంగా నిలిచింది. ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) విభాగంలో కూడా వృద్ధి కొనసాగింది. సెప్టెంబర్ 2025 త్రైమాసికంలో 0.80 లక్షల యూనిట్ల విక్రయాలతో 7% వృద్ధి నమోదు అయ్యింది. అయితే మాగ్నెట్ సరఫరా లోపం తాత్కాలిక సవాలుగా ఉందని సంస్థ పేర్కొంది. అర్ధవార్షికంగా చూసినప్పుడు, రెండు చక్రాల అమ్మకాలు 20%, మూడు చక్రాల అమ్మకాలు 43%, అంతర్జాతీయ మార్కెట్ అమ్మకాలు 34% వృద్ధి సాధించాయి. మొత్తం ఆదాయం ₹21,986 కోట్లకు పెరిగింది. గత మూడు నెలల్లో సంస్థ నాలుగు కొత్త వాహనాలను ప్రవేశపెట్టింది ం టీవీఎస్ ఆర్బిటర్ అనే స్మార్ట్ ఎలక్ట్రిక్ వాహనం, టీవీఎస్ కింగ్ కార్గో హెచ్డి ఈవీ అనే లోజిస్టిక్స్ కోసం రూపొందించిన వాణిజ్య ఈవీ మరియు టీవీఎస్ అపాచీ ఆర్‌టిఎక్స్ అనే అడ్వెంచర్ ర్యాలీ టూరర్ బైక్.

## లాభాల్లో ముగిసిన సూచీలు.. 26వేల ఎగువకు నిఫ్టీ

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలతో సూచీలు రాణించాయి. భారత్‌తో త్వరలో వాణిజ్య ఒప్పందం ఖరారు కానుందంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలూ పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణవ–ంయ్యాయి. ముఖ్యంగా మెటల్, ప్రైవేట్ బ్యాంకింగ్, ఎనర్జీ, ఫార్మా రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఆటో స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ ఇంట్రాడేలో 85 వేల మార్కు దాటగా.. నిఫ్టీ 26 వేల ఎగువన ముగిసింది.



సెన్సెక్స్ ఉదయం 84,663.68 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,628.16) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 85,105.83 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 368.97 పాయింట్ల లాభంతో 84,997.13 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 117.70 పాయింట్ల లాభంతో 26,053..90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.21గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్ ప్రధానంగా లాభపడ్డాయి. బీఈఎల్, ఎటెర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, మారుతీ సుజుకీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.48 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు మళ్లీ 4 వేల డాలర్ల ఎగువకు చేరింది. ప్రస్తుతం 4027 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## జీర్ణ సమస్యలపై దృశ్యాత్మక అవగాహన కల్పించే ప్రచారం

భారతదేశంలో ప్రతి ఐదో వ్యక్తి రోజువారీ జీర్ణ సమస్యలు ఎదుర్కుంటున్నారు. డల్కోఫ్లెక్స్ ఒక విశ్వసనీయ మరియు సులభంగా లభించే మందు బ్రాండ్ గా, కొత్త "మలబద్ధకం తెలుసుకోండి" ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం ప్రజలకు జీర్ణ సమస్యలపై నిష్కపటమైన సంభాషణలకు ప్రోత్సాహం ఇవ్వడం లక్ష్యం.

ప్రచారం హాస్యంతో మరియు సాధారణ కథనాలతో సమస్యను ప్రజలకు చేరుస్తుంది. మహిళలు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటారు, కానీ సమస్యను చర్చించడంలో తక్కువ ఉత్సాహం చూపుతారు. శారీరక, హార్మోనల్ మరియు జీన్యువిన్ కారణాల వల్ల మహిళలలో జీర్ణ సమస్యలు ఎక్కువగా ఉంటాయి.

ప్రసిద్ధ స్టాండ్–అప్ హాస్యకారులు ఈ ప్రచారానికి




మద్దతు ఇచ్చారు. ఆంచల్ అగర్వాల్, సృష్టి దీక్షిత్, సౌమ్య వేణుగోపాల్ వంటి వ్యక్తులు, తర్వాత గుర్లీన్ పన్ను, జామీ లివర్, శ్రేయా రాయ్ పాల్గొని సమస్యపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలకు జీర్ణ సమస్యలపై స్వచ్ఛంద చర్చలకు ప్రేరణ ఇస్తూ, అవగాహనను సులభతరం చేస్తున్నారు.

ప్రచారం కేవలం డిజిటల్ పక్కా కాకుండా, ఆన్–గ్రౌండ్ అట్టడుగు వర్గాలు, కమ్యూనిటీ కార్యక్రమాలు మరియు రేడియో చానెల్స్ ద్వారా విస్తరించబడుతుంది. దాదాపు మూడవ వ్యక్తి సహాయం కోరకుండా ఉండడం, మరీ ఎక్కువ మంది గృహపరిష్కారాలపై ఆధారపడటం వలన సమస్యను సక్రమంగా పరిష్కరించడం కష్టం అవుతుంది. డల్కోఫ్లెక్స్ నిజమైన పరిష్కారాలను ప్రజలకు అందించడానికి కృషి చేస్తోంది. తిరిగి చెప్పగలవా, నేను కావాలంటే ఈ సారాంశాన్ని మరింత చిన్న, వార్తాపత్రికల శైలిలో కూడా మార్చవచ్చు.

## మ్యూజిక్ మాస్ట్రోకు ఎంజి ఎం9 లగ్జరీ కారు

భారతదేశంలో 2025లో శంకర్ మహాదేవన్ తన కొత్త ఎంజి ఎం9 ప్రెసిడెన్షియల్ లిమోజీన్‌ని స్వీకరించారు. ఈ లగ్జరీ కార్ అతని డైనమిక్ వ్యక్తిత్వానికి అనుగుణంగా సౌందర్యం, సాంకేతికత మరియు క్లాస్ను మిళితం చేస్తుంది. మెత్తటి ఇంటీరియర్స్, ఆధునిక ఫీచర్లు, ఆకర్షణీయ డిజైన్ కారును ప్రత్యేకంగా చూపిస్తున్నాయి.

ఎంజి ఎం9 కంఫర్ట్, స్టైల్ మరియు సౌందర్యానికి మైలురాయి. 16–వే అడ్జస్ట్ అయ్యే ప్రెసిడెన్షియల్ సీట్స్, 8 మసాజ్ మోడ్స్, హీటింగ్, వెంటిలేషన్, డ్యుయల్ సన్‌రూఫ్ వంటి ఫీచర్లు వాహనాన్ని సౌకర్యవంతమైన సమాధానంగా మార్చాయి. పరిసర లైటింగ్ మరియు కాగ్నాక్ బ్రౌన్ లెదర్



ఇంటీరియర్ మరింత విలాసాన్ని చేర్చాయి. 13–స్పీకర్ ప్రీమియం సౌండ్ సిస్టమ్ ప్రతి ప్రయాణాన్ని ఒక ప్రైవేట్ సింఫోనీగా మార్చుతుంది. పెర్ల్ లస్టర్ వైట్, మెటల్ బ్లాక్, కాంక్రీట్ గ్రే రంగుల్లో లభించే లిమోజీన్, 19–ఇంచ్ కాంటిసీల్ టైర్స్, ట్రెపెజోయిడల్ గ్రిల్, స్ప్లిట్ ఎల్ఈడీ హెడ్లైట్స్ మరియు వాటర్‌ఫాల్–స్టైల్ టెయిల్లైట్స్‌తో శక్తివంతమైన ప్రదర్శన ఇస్తుంది. ఎంజి ఎం9 సురక్షతలోనూ ముందుంది: 7 ఎయిర్‌బ్యాగ్‌లు, లెవల్ 2 అదాస్, 5–స్టార్ యూరో ఎన్‌సిఎపి మరియు ఎఎన్‌సిఎపి రేటింగ్స్. 90 కిలోవాట్ బ్యాటరీ 548 కిమీ పరిధి, 30–80% ఛార్జ్ 30 నిమిషాల్లో, 245 పి.ఎస్. పవర్ మరియు 350 ఎన్ఎమ్ టార్క్‌ను అందిస్తుంది. ఎంజి సెలెక్ట్ 14 ఎక్స్‌పీరియెన్స్ సెంటర్స్‌లో అనుభవించడానికి మరియు బుక్ చేసుకోవడానికి లభిస్తుంది. తిరిగి కావాలంటే, దీన్ని మరింత వార్తాపత్రిక శైలి తెలుగు లో 5–6 లైన్‌లో కూడా మార్చవచ్చు.

## సామ్‌సంగ్ వాలెట్ ద్వారా మహీంద్రా ఇఎస్‌యూవీల కోసం డిజిటల్ కీ

సామ్‌సంగ్ వాలెట్ ఇప్పుడు మహీంద్రా ఎలక్ట్రిక్ మూలం ఎస్‌యూవీల కోసం డిజిటల్ కార్ కీ సపోర్ట్ అందిస్తోంది. గెలాక్సీ ఫోన్లను ఉపయోగించి యజమానులు తమ వాహనాలను లాక్, అన్‌లాక్ మరియు స్టార్ట్ చేయవచ్చు, ఫిజికల్ కీ అవసరం లేకుండా.

డిజిటల్ కార్ కీ ద్వారా యూజర్లు తమ ఫ్రెండ్స్ లేదా ఫ్యామిలీతో తాత్కాలిక సమయానికి కీని షేర్ చేసుకోవచ్చు. తప్పుగా ఉంచబడింది లేదా దొంగిలించబడింది డివైస్ వల్ల భద్రతా సమస్యలు ఉంటే శామ్సంగ్ ఫైండ్ సేవ ద్వారా రిమోట్‌లో




లాక్ చేయడం లేదా డేటాను డిలీట్ చేయడం సాధ్యమే. శామ్‌సంగ్ వాలెట్ గెలాక్సీ ఫోన్లలో బిల్ట్–ఇన్ సాంకేతికతతో రక్షణ కల్పిస్తుంది, బయోమెట్రిక్ లేదా పిన్ ప్రామాణీకరణ ద్వారా వాహనం భద్రతను గ్యారంటీ చేస్తుంది. ఈ పరిష్కారం గెలాక్సీ యూజర్ల కోసం కనెక్టివిటీ, సౌకర్యం మరియు భద్రతను పెంచుతుంది.

శామ్‌సంగ్ వాలెట్ ఒక విస్తృతమైన ప్లాట్‌ఫారం, ఇందులో డిజిటల్ కీస్, పేమెంట్ మెథడ్స్, ఐడెంటిఫికేషన్ కార్డ్స్ ఒకే అప్లికేషన్‌లో సురక్షితంగా నిర్వహించవచ్చు. మహీంద్రా ఇఎస్‌యూవీలతో భాగస్వామ్యంవల్ల సాంకేతికత మరియు వినియోగ సౌలభ్యం పరంగా ప్రీమియం అనుభవాన్ని అందిస్తుంది.

## కైనెటిక్ గ్రీన్ లాంబోర్ఘినీ మాల్దీవులలో లగ్జరీ ఈవీలు




కైనెటిక్ గ్రీన్ టోనినో లాంబోర్ఘినీ ప్రైవేట్ లిమిటెడ్, మాల్దీవుల్లో తమ ఎలక్ట్రిక్ గోల్ఫ్ మరియు లైఫ్‌స్టైల్ కార్ట్‌ల కోసం అధికారిక డిస్ట్రిబ్యూటర్‌గా ఎలక్ట్రిఫై మాల్దీవ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ని నియమించింది. ఈ ఒప్పందం ద్వారా ప్రీమియం ఎలక్ట్రిక్ మొబిలిటీని ప్రపంచవ్యాప్తంగా విస్తరించే దిశగా మరో అడుగు పడింది. టెక్ఎంగ్ 2025 ఎగ్జిబిషన్‌లో లగ్జరీ కార్ట్‌లను ఆవిష్కరించారు, ఇది మాల్దీవుల టెక్నాలజీ మరియు ఇంజినీరింగ్ రంగానికి ప్రతిష్ఠాత్మక వేదిక. ఈ కార్యక్రమానికి టోనినో లాంబోర్ఘినీ వైస్ ప్రెసిడెంట్ ఫెరూసియో లాంబోర్ఘినీ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భారతీయ ఇంజినీరింగ్ మరియు ఇటాలియన్ డిజైన్ మేళవింపుతో రూపొందించిన ఈ ఎలక్ట్రిక్ గోల్ఫ్ కార్ట్‌లు లగ్జరీ లైఫ్‌స్టైల్ మరియు సాంకేతికతకు కొత్త నిర్వచనాన్ని అందిస్తున్నాయి. జెనాఇసిస్ మరియు ప్రెస్టీజ్ అనే రెండు మోడల్ రేంజ్‌లలో ఇవి అందుబాటులో ఉన్నాయి, 2 నుండి 8 సీటర్ కాన్ఫిగరేషన్‌లతో.

ఈ కార్ట్‌లు అధునాతన లిథియమ్–ఐయాన్ బ్యాటరీలతో 150 కి.మీ వరకు రేంజ్ ఇస్తాయి, 10 సంవత్సరాల జీవితకాలం మరియు 5 సంవత్సరాల వారంటీ కలిగి ఉన్నాయి. మాక్‌ఫర్సన్ సస్పెన్షన్, హైడ్రాలిక్ బ్రేక్‌లు, స్మార్ట్ టిఎఫ్‌టి డ్యాష్‌బోర్డ్, ఎల్ఈడీ లైట్లు, వైర్‌లెస్ ఛార్జింగ్ వంటి ఫీచర్లు వాటిని సౌకర్యవంతంగా మరియు సురక్షితంగా మారుస్తాయి. ప్రెస్టీజ్ మోడల్‌లో స్టాండర్డ్‌గా ఎలక్ట్రిక్ పార్కింగ్ బ్రేక్ కూడా ఉంది. ం కైనెటిక్ గ్రీన్ సీఈఓ డాక్టర్ సులజ్జ ఫిరోడియా మోత్వాని మాట్లాడుతూ, ఈ జేవీ భారతీయ ఇంజినీరింగ్ సామర్థ్యాన్ని ఇటాలియన్ లగ్జరీ డిజైన్‌తో కలిపి ప్రపంచ మార్కెట్లో విప్లవాత్మక మార్పు తేవడమే లక్ష్యమని తెలిపారు. 2030 నాటికి డాలర్లు 1 బిలియన్ ఈవీ వ్యాపారం నిర్మించడం సంస్థ లక్ష్యం. ఫెరూసియో లాంబోర్ఘినీ ఈ భాగస్వామ్యాన్ని "రెండు సంస్కృతుల సేతు"గా అభివర్ణించారు. ఎలక్ట్రిఫై మాల్దీవ్స్ స్థానిక మార్కెట్లో అమ్మకాలు, మార్కెటింగ్, మరియు సర్వీస్‌లను నిర్వహించనుంది.

## ఋతు మార్పుల్లో రోగనిరోధక శక్తిని పెంచే

ఋతువులు మారుతున్నప్పుడు మన శరీరంపై వాటి ప్రభావం కూడా మారుతుంది. ఉష్ణోగ్రతల్లో మార్పులు, అలెర్జీ కారకాల ప్రభావం, దినచర్యలలో మార్పులు వలన రోగనిరోధక శక్తి బలహీనమవుతుంది. న్యూట్రిషనిస్ట్ రితికా సమద్దార్ ప్రకారం, ఈ కాలంలో సమతుల్య ఆహారం, సరైన జీవనశైలి, తగిన నిద్ర మరియు చిన్న వ్యాయామం రోగనిరోధక శక్తిని బలపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కాలిఫోర్నియా బాదం వంటి పోషక పదార్థాలు దినచర్యలో చేర్చడం మంచి మార్గం.

కాలిఫోర్నియా బాదంలో విటమిన్ఇ, జింక్ మరియు కాపర్ లాంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి సహజ రక్షణ కవచంలా పనిచేస్తూ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ప్రతిరోజూ కొద్దిపాటి బాదం తీసుకోవడం కాలానుగుణ అంటువ్యాధులు కి సహజ రక్షణను అందిస్తుంది. ం పోషకాహారం సరిపోదు, శరీరానికి తగిన విశ్రాంతి కూడా అవసరం. రోజుకు కనీసం 7–8 గంటల నిద్ర శరీర పునరుద్ధరణకు అవసరం. అలాగే తగినంత నీరు తాగడం ద్వారా జీర్ణక్రియ మెరుగుపడి, విషపదార్థాలు తొలగి శరీరం తాజాగా ఉంటుంది. చేపలు, ఫ్లాక్స్ సీడ్స్ వంటి ఓమెగా–3 ఫ్యాటీ ఆమ్లాలు ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా ఇన్‌ఫ్లమేషన్ తగ్గి ఇమ్యూనిటీ బలోపేతమవుతుంది.

రోజువారీ చిన్న వ్యాయామం కూడా ఆరోగ్యాన్ని కాపాడుతుంది. చురుకైన నడక, యోగా లేదా



నృత్యం వంటి తేలికపాటి కదలికలు రక్తప్రసరణను మెరుగుపరచి అలసటను తగ్గిస్తాయి. ఈ సాధారణ అలవాట్లతో మన శరీర సహజ రక్షణ వ్యవస్థ బలపడుతుంది. సరైన ఆహారం, విశ్రాంతి, నీటి సేవనం, చురుకైన జీవనశైలితో కాలానుగుణమైన మార్పులను ఆరోగ్యంగా ఎదుర్కోవచ్చు.

## పరిష్కారాలతో థాయ్‌లాండ్‌లో యూఫ్లెక్స్ పెట్ ఫుడ్ ప్యాకేజింగ్




భారతదేశపు అతిపెద్ద మల్టీనేషనల్ ఫ్లెక్సిబుల్ ప్యాకేజింగ్ కంపెనీ యూఫ్లెక్స్ లిమిటెడ్, పెట్ ఫెయిర్ ఆగ్నేయాసియా 2025 లో పాల్గొనబోతోంది. ఈ ప్రదర్శన అక్టోబర్ 29%–%31 తేదీల్లో థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో జరుగుతుంది. యూఫ్లెక్స్ పెట్ ఫుడ్ రంగానికి అనుకూలంగా రూపకల్పన చేసిన సుస్థిర మరియు ఆవిష్కరణాత్మక ప్యాకేజింగ్ పరిష్కారాలను ప్రదర్శించనుంది. యూఫ్లెక్స్ తయారు చేస్తున్న పెట్ ఫుడ్ ప్యాకేజింగ్‌లు ఆధునిక డబ్ల్యుపిపి మరియు డబ్ల్యుపిఇ పదార్థాలతో రూపొందించబడ్డాయి. ఇవి మ్యాట్, గ్లోసీ, సాఫ్ట్–టచ్ ఫినిష్‌లలో లభ్యమవుతూ అధిక బలాన్ని, అద్భుతమైన ప్రింట్ క్వాలిటీని మరియు ఆకర్షణీయమైన రూపాన్ని అందిస్తాయి. ప్యాకేజింగ్‌లు పూర్తిగా రీసైకిల్ చేయగలిగేవిగా ఉండి పర్యావరణ అనుకూల లక్ష్యాలకు మద్దతు ఇస్తాయి. ఈ ప్రదర్శనలో యూఫ్లెక్స్ వివిధ ప్యాకేజింగ్ ఫార్మాట్‌లను ప్రదర్శించనుంది ం స్లైడర్ జిప్పర్ పౌచ్‌లు, స్పౌట్ పౌచ్‌లు, సైడ్ మరియు టాప్ హ్యాండిల్ బ్యాగ్‌లు, విండో పౌచ్‌లు, రీటార్ట్ పౌచ్‌లు, 3 డి మరియు 4డి పౌచ్‌లు మొదలైనవి. ప్యాకేజింగ్ రంగంలో గ్లోబల్ బ్రాండ్ల అవసరాలకు అనుగుణంగా కొత్త పరిష్కారాలను అందించడం ఈ ప్రదర్శన లక్ష్యం. 1985లో స్థాపించబడిన యూఫ్లెక్స్ ప్రస్తుతం 150కిపైగా దేశాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. నోయిడాలో ప్రధాన కార్యాలయం కలిగిన ఈ సంస్థకు భారతదేశం, యుఏఈ, మెక్సికో, ఈజిప్ట్, అమెరికా, పోలాండ్, నైజీరియా మరియు హంగేరీ వంటి దేశాల్లో ఆధునిక ఉత్పత్తి కేంద్రాలు ఉన్నాయి.

### గోద్రేజ్ అగ్రోవెట్ 'అశితకా' - మక్కజొన్నకు కొత్త కలుపు నివారణ మందు




గోద్రేజ్ అగ్రోవెట్ సంస్థ మక్కజొన్న పంట కోసం ప్రత్యేకంగా రూపొందించిన కొత్త హర్బిసైడ్ లిలి'అశితకా'లిలిను విడుదల చేసింది. జపాన్‌కు చెందిన ఐఎస్కె సంస్థతో భాగస్వామ్యంగా అభివృద్ధి చేసిన ఈ ఉత్పత్తి, మక్కజొన్నలో పుట్టే గడ్డి మరియు వెడల్పాటి ఆకుల కలుపు మొక్కలను సమర్థంగా నియంత్రించగలదు. ముఖ్యంగా పంట ప్రారంభ దశలో 2 నుండి 4 ఆకుల దశలో వాడితే ఉత్తమ ఫలితాలు లభిస్తాయని సంస్థ తెలిపింది. గోద్రేజ్ అగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ వ్యాపార సీఈఓ రాజవేలు ఎన్‌కే మాట్లాడుతూ, రైతుల దిగుబడులు పెంపొందించడమే తమ లక్ష్యమని చెప్పారు. ప్రారంభ దశలో కలుపు నియంత్రణ సమర్థవంతంగా జరగడం మక్కజొన్న దిగుబడిపై కీలక ప్రభావం చూపుతుందని, 'అశితకా' ఆ దిశగా రైతులకు శక్తివంతమైన పరిష్కారమని అన్నారు. 'అశితకా' వాడకం వల్ల కలుపు–పంట పోటీ తగ్గి, నేలలోని తేమ మరియు పోషకాలు పంటకు సమర్థంగా అందుతాయి. అలాగే పుష్పోత్పత్తి మరియు ధాన్యం ఏర్పడే దశల్లో పంట ఆరోగ్యం మెరుగుపడుతుంది. సూచించిన మోతాదు ప్రకారం ం ఎకరానికి 50 మి.లీ హర్బిసైడ్‌తో పాటు 400 మి.లీ సర్ఫాక్టెంట్ వాడడం ద్వారా కలుపు సమస్యను ముందుగానే నియంత్రించవచ్చు. దేశంలో పశువుల ఆహారం, పరిశ్రమ, బయోఇంధనాల కోసం మక్కజొన్నకు పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా, రైతులు వాతావరణ మార్పులు మరియు నేల పరిస్థితుల భిన్నత్వాన్ని సమర్థంగా ఎదుర్కోవడానికి 'అశితకా' ఒక ముఖ్యమైన ఆయుధంగా గోద్రేజ్ అగ్రోవెట్ పేర్కొంది. ఇది స్థిరమైన దిగుబడి, మెరుగైన ధాన్యం నాణ్యత, మరియు ఆదాయ భద్రతను కల్పించనుంది.

## బజాజ్ ఫిన్‌సర్వ్ మ్యూచువల్ ఫండ్ మైలురాయి

BAJAJ FINSERV

బజాజ్ ఫిన్‌సర్వ్ మ్యూచువల్ ఫండ్, ప్రారంభం తరువాత రెండు సంవత్సరాల్లోనే 1 మిలియన్ ఇన్వెస్టర్ ఫోలియోలు దాటింది. ఈ ఘటనం సంస్థకు మాత్రమే కాక, ఇన్వెస్టర్ల విశ్వాసానికి కూడా ప్రతీక. సంస్థ, దీర్ఘకాలిక విలువ సృష్టించే పెట్టుబడులపై దృష్టి పెట్టి, పారదర్శక, పరిశోధన ఆధారిత వ్యూహాలను అందిస్తోంది. సంస్థ డిజిటల్ సౌలభ్యం, వివిధ ఛానల్స్ ద్వారా ఇన్వెస్టర్ల అనుభవాన్ని మెరుగుపరచడంలో ప్రత్యేకత చూపుతోంది. వాట్సాప్, ఎంపవర్, సేవింగ్స్ం వంటి వేదికల ద్వారా విస్తృత ఇన్వెస్టర్ బేస్‌ను ఆకర్షించింది. ఇన్వెస్టర్ అవుట్‌కమ్స్‌ను కేంద్రంగా ఉంచి మార్కెట్ సంక్లిష్టతలను సమర్థవంతంగా నిర్వచించేందుకు సంస్థ మానవ నైపుణ్యాన్ని మరియు క్వాంటిటేటివ్ అనలిటిక్స్‌ను సమన్వయపరుస్తుంది. ప్రస్తుతం సంస్థ 17 యాక్టివ్ స్కీమ్స్ మరియు 5 పాసివ్ స్కీమ్స్ నిర్వహిస్తోంది, మొత్తం ఓయుఎం ₹28,814.16 కోట్లు. ఇన్వెస్టర్ల మార్పు అవసరాలను తీర్చే వైవిధ్యభరిత మ్యూచువల్ ఫండ్ స్కీమ్స్ ద్వారా సంస్థ ఆర్థిక చేర్పు మరియు దీర్ఘకాలిక సంపత్తి సృష్టి లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేస్తోంది.

### కోకా-కోలా ఇండియా మహిళల వన్డర్ కప్ మైదాన్ సాఫ్



కోకా–కోలా ఇండియా, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) తో కలిసి 'మైదాన్ సాఫ్' ప్రచారాన్ని విశాఖపట్నం డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఎసిఎ–విడిసిఎ క్రికెట్ స్టేడియంలో ఐసిసి మహిళల ప్రపంచకప్ 2025 సందర్భంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమం ప్రధానంగా కచరా నిర్వహణ, రీసైక్లింగ్ అవగాహన మరియు ఫ్యాన్ ఇంగేజ్‌మెంట్ పై దృష్టి సారిస్తుంది. ప్రేక్షకులు రీసైకిల్ చేసిన ప్లాస్టిక్ వాడుకతో తయారైన సెల్ఫీ బూత్, ఆర్‌పిఇటి జాతీయ పతాకాలు వంటి సృష్టాత్మక స్థిరత్వం టచ్‌పాయింట్లను అనుభవిస్తున్నారు. స్టేడియంలో వాలంటీర్లు, సాఫై సాథీలు ఫ్యాన్స్‌కు సరైన వేరు చేయడం మరియు రీసైక్లింగ్ ప్రాక్టీసులు చూపిస్తూ స్థిరత్వం ను క్రీడా అనుభవంలో భాగం చేస్తున్నారు. కోకా–కోలా ఇండియా ఎన్.జి.ఓ.లు, రీసైక్లర్లు, స్థానిక అధికారులు తో కలసి పెద్ద స్కేల్స్‌లో స్థిరత్వం కలిగిన ఈవెంట్లను నిర్వహించడం ద్వారా అవగాహన పెంచుతూ, పర్యావరణ అనుకూలమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ సృష్టిస్తోంది. ఈ ప్రయత్నాలు ఐసిసి మహిళల ప్రపంచకప్‌లో స్థిరత్వం ని క్రికెట్ అనుభవంలో ప్రత్యక్షంగా చేర్చడం లక్ష్యంగా ఉన్నాయి.

## ఒప్టిమో క్యాపిటల్ ప్రాపర్టీ-లెండింగ్ విప్లవం



ఒప్టిమో క్యాపిటల్, ఇండియాలోని ఏకైక డిజిటల్ లోన్ అగెయినెస్ట్ ప్రాపర్టీ (లాప్) ఫిన్‌టెక్–ఎన్ బిఎఫ్‌సి, తన సిరీస్–ఎ రౌండ్‌లో ₹150 కోట్లు ($17.5 మిలియన్) రైజ్ చేసింది. ఈ రౌండ్‌ను ఫౌండర్ ప్రసాంత్ పిట్టీ, బ్లూమ్ వెంచర్స్ మరియు ఆమ్నివోర్ కలిపి నేతృత్వం వహించారు. ఒప్టిమో సౌకర్యం ఎంఎస్‌ఎంఈ యజమానులు తమ హోం లేదా షాప్ వంటి ప్రాపర్టీని కాలాటరల్‌గా ఉపయోగించి పెద్ద మొత్తం లోన్స్ పొందగలిగేలా చేస్తుంది. 77 లక్షల డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మరియు ఎఐ ఆధారిత ప్రాసెస్‌ల ద్వారా ప్రాపర్టీ విలువ & టైటిల్ వెరిఫికేషన్ ను వేగంగా పూర్తి చేస్తుంది, కొన్ని గంటల్లో ఇన్–ప్రిన్సిపల్ అప్రూవల్ మరియు ఒక్క వారం లో లోన్ డిస్బర్సల్ అందిస్తుంది. 18 నెలల్లో ₹350 కోట్లు లోన్ బుక్ నిర్మించి, 56 నగరాల్లో బ్రాంచ్‌లు, 480 మంది సిబ్బంది కలిగి, కంపెనీ మూడు నెలల్లోనే లాభదాయకత సాధించింది. కొత్త నిధులను టెక్నాలజీ, ఎఐ ఇన్ఫ్రా, కో–లెండింగ్ భాగస్వామ్యాలు, మరియు ఇండియాలో టైర్–3 నగరాల విస్తరణకు ఉపయోగించనుంది, దేశంలోని డాలర్లు 530 బిలియన్ క్రెడిట్–గ్యాప్ ని తగ్గించడానికి లక్ష్యంగా ఉంది.

## స్మార్ట్ పెట్టుబడితో అధిక సంపద

### పాలసీబజార్ ఇన్‌వెస్ట్‌మెంట్ హెడ్ పవిత్ లౌల్

policybazaar.com
HAR FAMILY HOGI INSURED

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్మార్ట్ పెట్టుబడితో అధికంగా సంపదను సృష్టించవచ్చని పాలసీబజార్ ఇన్వెస్ట్మెంట్ హెడ్ పవిత్ లౌల్ తెలిపారు. చాలా మంది భారతీయులకు పెట్టుబడులు అంటే కేవలం డబ్బు పెరగడం మాత్రమే కాదని, జీవిత లక్ష్యాలను సాధించడానికి భరోసా కల్పించడం కూడా అని పేర్కొన్నారు. అవి రిటైర్మెంట్ ప్లానింగ్, పిల్లల విద్య, భవిష్యత్తుకు భద్రత అన్నారు. ప్రతి పెట్టుబడికి ఒక దీర్ఘకాలిక స్వప్నం ఉంటుందన్నారు. ఇది షేర్ మార్కెట్ ఎప్పుడు పెరుగుతుందో? తగ్గుతుందో? అంచనా వేసే విషయం కాదన్నారు. అనేక ఏళ్లు నిరంతరం పెట్టుబడి పెట్టడంలోనే ఉంటుందన్నారు. ఈ రోజుల్లో పెట్టుబడి ప్రపంచం వేగంగా మారిపోతుందన్నారు. ఈ సమయంలో నూతన తరం యూఎల్ఐపీ (యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్స్) ఒక ఆశాదీపం అన్నారు. పారదర్శకత, తక్కువ ఖర్చు, పన్ను ప్రయోజనాలు, దీర్ఘకాల పెట్టుబడి క్రమశిక్షణ ఇవన్నీ ఒకేచోట కలిపి లభిస్తాయన్నారు. ఇవి కేవలం రాబడి ఇవ్వడం మాత్రమే కాకుండా, జీవన రక్షణ, కాంపౌండింగ్ శక్తి ద్వారా వ్యక్తి జీవిత లక్ష్యాలను ధైర్యంగా చేరుకునేలా సహాయపడుతాయని తెలిపారు. తక్కువ చార్జీలు, పరిపక్వత సమయంలో పన్ను మాఫీ వంటి ప్రయోజనాలతో యూఎల్ఐపీ కేవలం ఇన్సూరెన్స్ ఉత్పత్తులు మాత్రమే కావన్నారు. ఈ క్రమంలో ఇప్పుడు యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్స్ కు మళ్లీ ప్రాధాన్యత పెరిగిందన్నారు.

### కాగ్నిజెంట్ మూడవ త్రైమాసిక ఆదాయ మరియు లాభాలు

cognizant

కాగ్నిజెంట్ 2025 మూడవ త్రైమాసికంలో 7.4% వృద్ధితో $5.42 బిలియన్ ఆదాయం సాధించింది. సాధారణ ఆపరేటింగ్ మార్జిన్ 16% కు పెరిగింది. జిఎఎపి డైల్యూటెడ్ ఈపీఎస్ $0.56 గా ఉన్నప్పటికీ, ఒకసారిగానే కలిగిన పన్ను కారణంగా తగ్గింది. సమాయోచిత ఈపీఎస్ $1.39, గత సంవత్సరం తో పోలిస్తే 11% పెరిగింది. పెద్ద ఒప్పందాలు కొనసాగుతున్నాయి, మరియు మొత్తం 2025ఆదాయ వృద్ధి 6.0% - 6.3% గా అంచనా వేస్తున్నారు. సంస్థ 349,800 ఉద్యోగులతో, వాలంటరీ అట్రిషన్ 14.5% గా ఉంది. షేర్ రిపర్చేస్ మరియు డివిడెండ్ల ద్వారా $1.5 బిలియన్ వరకు వాటాదారులకు తిరిగి ఇచ్చింది. కొత్త కస్టమర్ ఒప్పందాలు, ఎఐ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌లు మరియు భాగస్వామ్యాలతో సంస్థ యొక్క వ్యాపార విస్తరణను కొనసాగిస్తోంది. కాగ్నిజెంట్, విద్య, రీటైల్, ఫైనాన్స్ మరియు ఇతర విభాగాల్లో ఎఐ మరియు డిజిటల్ పరిష్కారాలలో గ్లోబల్ లీడర్ గా గుర్తించబడింది. కాగ్నిజెంట్ నాలుగవ త్రైమాసికానికి $5.27 నుండి $5.33 బిలియన్ ఆదాయం ఆశిస్తోంది, సంవత్సరం మొత్తం ఆదాయం $21.05 నుండి $21.10 బిలియన్ వరకు ఉండేలా అంచనా వేస్తోంది.



"మీరు ఇతర ప్రణాళికలు రూపొందించడంలో బిజీగా ఉన్నప్పుడు ఏమి జరుగుతుందో అదే జీవితం."- జాన్ లెన్నాన్



"భవిష్యత్తును అంచనా వేయడానికి ఉత్తమ మార్గం దానిని కనిపెట్టడం."
- అలాన్ కే



"మీ స్వంత విధికి మీరు యజమాని అయి ఉండాలి."
- నెపోలియన్ హిల్



# ప్రపంచ శాంతికి భారత్- జపాన్ సంబంధాలు కీలకం

- శాంతి, స్థిరత్వం, సమృద్ధికి కీలకమన్న ప్రధాని మోదీ
- వాణిజ్య, రక్షణ రంగంలో సహకార సంబంధాల మెరుగు
- జపాన్ తొలి మహిళా ప్రధాని తకాయిచికి అభినందనలు
- ప్రపంచ భాగస్వామ్యానికి ప్రత్యేక వ్యూహాత్మక, ప్రోత్సాహిస్తాం

న్యూఢిల్లీ : భారత్-జపాన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య, రక్షణ రంగంలో సహకార సంబంధాలను మెరుగుపరిచేందుకు దృష్టి సారిస్తామని తెలిపారు. భారత్-జపాన్ సంబంధాలు ప్రపంచ శాంతి, స్థిరత్వం, సమృద్ధికి కీలకంగా వ్యవహరిస్తాయని పేర్కొన్నారు. ఈ మేరకు జపాన్ ప్రధాని సనాయే తకాయిచితో జరిగిన సంభాషణను ఎక్స్ వేదికగా మోదీ పంచుకున్నారు. జపాన్ తొలి మహిళా ప్రధానిగా ఎన్నికై పదవీ బాధ్యతలు చేపట్టిన తకాయిచికి అభినందనలు తెలియజేశారు.'జపాన్ ప్రధాని సనాయే తకాయిచితో ఆత్మీయ సంభాషణ జరిగింది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టినందుకు గానూ ఆమెకు అభినందనలు తెలియజేశాను. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాల సంబంధాలు చాలా ముఖ్యమని అంగీకరించాం' అని మోదీ ఎక్స్‌లో రాసుకొచ్చారు.

**ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యాన్ని మరింతగా ప్రోత్సహిం :** మరోవైపు 'జపాన్- భారత్ ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యాన్ని మరింతగా ప్రోత్సహించడం కోసం మీతో కలిసి పని చేయాలని కోరుకుంటున్నా' అని సనాయే తకాయిచి పోస్ట్ చేశారు. జపాన్ దౌత్య, భద్రతా విధానాలకు యునైటెడ్ స్టేట్స్ కూటమి మూలస్తంభమని సనాయే తకాయిచి ఎక్స్‌లో పేర్కొన్నారు.

**జపాన్ తొలి మహిళా ప్రధానిగా సనాయే తకాయిచి! :** పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. దీంతో లిబరల్ డెమొక్రటిక్ పార్టీకి చెందిన సనాయె తకాయిచి (64) జపాన్ తొలి మహిళా ప్రధానిగా గౌరవం దక్కించుకున్నారు. దీంతో బ్రిటన్ మాజీ ప్రధాని మార్గరెట్ థాచర్‌కు వీరాభిమాని అయిన తకాయిచి జపాన్ రాజకీయాల్లో ఉక్కు మహిళగా పేరు పొందారు. ప్రధానమంత్రిగా ఎన్నిక కావడానికి ఆమె చేసిన మూడో ప్రయత్నం సఫలం కావడం గమనార్హం. గడచిన ఐదేళ్లలో జపాన్ ప్రధానమంత్రిగా ఎన్నికైన నాలుగో వ్యక్తి. లిబరల్ డెమొక్రటిక్ పార్టీలో సంప్రదాయ అతివాద ధోరణికి ప్రతినిధిగా ప్రసిద్ధులైన తకాయిచి మాజీ ప్రధాని షింజో అబె అనుయాయి. మందగమనంలో ఉన్న జపాన్ ఆర్థిక రంగాన్ని పునరుద్ధరించడం ప్రధానమంత్రిగా ఆమె ముందున్న అతిపెద్ద సవాలు అని చెప్పవచ్చు. అయితే పురుషాధిక్య రాజకీయాలకు ప్రసిద్ధిగాంచిన జపాన్ దేశానికి మొట్టమొదటిసారిగా ఒక మహిళ ప్రధానమంత్రిగా ఎన్నికకావడం విశేషం.

**ఐరన్ లేడీ 2.0గా సనాయే తకాయిచి! :** జపాన్‌లోని నారాలో సనాయే తకాయిచి జన్మించారు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో డిగ్రీ చేశారు. మోటార్ సైకిళ్లంటే ప్రాణం.హెవీ మెటల్ డ్రమ్మర్ కూడా. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని కుటుంబం ఆమెది.



అయినా సరే అకస్మాత్తుగా రాజకీయాల మీద ఆసక్తి పెంచుకుని, పబ్లిక్ సర్వీస్‌లో కోర్సు చేశారు. 1993లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన తకాయిచి, ఎకనామిక్ సెక్యూరిటీ మినిస్టర్ సహా ఎన్నో కీలక పదవులను చేపట్టారు. బ్రిటన్ మాజీ ప్రధాని ఐరన్ లేడీగా పేరొందిన మార్గరెట్ థాచర్ తకాయిచికి ఆదర్శం. ఆమెలాగే తకాయిచి కూడా దృఢమైన నాయకత్వశైలి. పైగా సంప్రదాయవాది. జాతీయ రక్షణ విషయంలో కఠిన వైఖరి తప్పనిసరి అంటారు. అందుకే సనాయే తకాయిచి 'ఐరన్ లేడీ 2.0'గా

# ధన్‌ఖడ్ రాజీనామాకు 100రోజులు

- కనీసం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించని మోడీ సర్కార్
- కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ విమర్శలు



న్యూఢిల్లీ: మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖ డ్ తన పదవికి రాజీనామా చేసి 100 రోజులు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ధన?డ్ గత 100 రోజులుగా పూర్తి మౌనంగా ఉన్నారని, ఆయనకు కనీసం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించాలని పేర్కొన్నారు."హఠాత్తుగా ఆశ్చర్యకరంగా జులై 21 అర్ధరాత్రి సమయంలో అప్పటి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?డ్ రాజీనామా చేశారు. ఆయన ప్రధాని మోదీని నిత్యం ప్రశంసిస్తున్నప్పటికీ చివరికి రాజీనామా చేయాల్సి వచ్చింది. భారత రాజకీయ చరిత్రలో అపూర్వమైన ఘటన (ధన?డ్ రాజీనామా) జరిగి సరిగ్గా 100 రోజులు పూర్తి అయ్యింది. అప్పటి నుంచి ఆయన మౌనంగా ఉంటున్నారు. కనీసం బయట కనిపించడం లేదు. ఏదిఏమైనప్పటికీ ఇంతకు ముందటి ఉపరాష్ట్రపతులు లాగానే ఆయన కూడా వీడ్కోలు కార్యక్రమానికి అర్హుడు."- జైరాం రమేశ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఎక్స్ పోస్టు

**ఆయన మా స్నేహితుడు కాదు!** "మాజీ ఉపరాష్ట్రపతి, మాజీ రాజ్యసభ ఛైర్మన్ అయిన జగదీప్ ధన?డ్ ప్రతిపక్షానికి గొప్ప స్నేహితుడేమీ కాదు. ఆయన ప్రతిపక్షాన్ని నిరంతరం, అన్యాయంగా వేధించేవాడు. అయినప్పటికీ ప్రజాస్వామ్య సంప్రదాయాలకు అనుగుణంగా, ఆయన కూడా ఇంతకు ముందటి ఉపరాష్ట్రపతుల మాదిరిగానే సరైన వీడ్కోలుకు అర్హుడు అని ప్రతిపక్షం చెబుతోంది. కానీ అది ఇప్పటికీ జరగలేదు" అని జైరాం రమేశ్ అన్నారు.

**ఆరోగ్య సమస్యలు కాదు ఇంకేదో ఉంది!** ధన?డ్ ఆరోగ్య సమస్యలు అనే కారణం చెప్పి, ఉపరాష్ట్రపతిపదవికి రాజీనామా చేశారు. అయితే ఇది అసలు కారణం కాదని, ఇంకేదో బలమైన కారణం ఉందని కాంగ్రెస్ అంటోంది. ధన?డ్ను ఆ పదవిలో కూర్చోబెట్టిన మోదీ ప్రభుత్వమే, ఆయన రాజీనామా వెనుకున్న కారణాలను చెప్పాలని డిమాండ్ చేస్తోంది. జగదీప్ ధన్ ఖ డ్ జులై 21న తన పదవికి హఠాత్తుగా రాజీనామా చేశారు. రాజ్యసభ ఛైర్మన్గా ఉన్న ఆయన పార్లమెంట్ వర్షాకాల సమావేశాల మొదటి రోజునే రాజీనామా చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. వాస్తవానికి ఆయన ఆరోగ్య కారణాలు చెబుతూ తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. ఆమె కూడా ధన?డ్ రాజీనామాను వెంటనే అంగీకరించారు.

రాజ్యసభ ఛైర్మన్గా ఉన్న సమయంలో ధన్ ఖ డ్కు ప్రతిపక్ష పార్టీలతో అనేక సార్లు వాగ్వాదాలు జరిగాయి. దీనితో ఆయనను అభిశంసించడానికి విపక్షాలు అన్నీ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. స్వతంత్ర భారతదేశంలో ఒక ఉపరాష్ట్రపతిని తొలగించడం కోసం తీర్మానం చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అయితే ఈ తీర్మానాన్ని రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ తిరస్కరించారు.

**ఇకపై మోదీ- ట్రంప్ను కౌగిలించుకోకపోవచ్చు!**
భారత్-పాక్ మధ్య చెలరేగిన ఘర్షణలను ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెబుతున్న నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ బుధవారం ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు చేసింది."యుద్ధం ఆపకపోతే వాణిజ్య ఒప్పందం చేసుకోమని చెప్పి భారత్-పాక్ సైనిక ఘర్షణలను ఆపానని ట్రంప్ పదేపదే చెబుతున్నారు. ఇప్పటి వరకు ఇలా 54 సార్లు చెప్పారు. అమెరికా, ఖతార్, సౌదీ అరేబియా, ఈజిప్టు, యూకేలలో, చివరికి యూఎన్‌లోనూ పునరుద్ఘాటించారు. నిన్న జపాన్లోనూ ఇదే మాట చెప్పారు. దీనితో మోదీ ఇకపై తన స్నేహితుడు ట్రంప్ను కౌగిలించుకోవడానికి ఇష్టపడకపోవడంలో ఆశ్చర్యం లేదు" అని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు.

## పోలీస్ కాల్పుల్లో 64 మంది మృతి!



న్యూఢిల్లీ : బ్రెజిల్ రియో డి జనైరోలో డ్రగ్ దందా నిర్వహిస్తున్న ముఠాలపై ఆ దేశ పోలీసులు, భద్రత సిబ్బంది చేపట్టిన స్పెషల్ ఆపరేషన్ లో ఒకేసారి 64మంది మరణించారు. దాదాపు 2500 మంది భద్రతా సిబ్బంది.. డ్రగ్ ట్రాఫికింగ్ ముఠాలపై ఒకేసారి విరుచుక పడ్డారు. సాయుధ వాహనాలు, హెలికాప్టర్లు, డ్రోన్లతో పోలీసులు నిర్వహించిన ఆపరేషన్ లో భాగంగా నలుగురు భద్రతాధికారులు సహా 60మంది డ్రగ్ ముఠాల సభ్యులు మృతి చెందారు. నార్తర్న్ బ్రెజిల్లో ఉన్న రెండు మురికివాడల్లో ఈ దాడులు నిర్వహించారు. పోలీసు దాడు లతో రియో పట్టణంలోని ఉత్తర ప్రాంతం వణికిపోయింది. రియో ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టు సమీపంలో కాల్పుల మోత మోగింది.పోలీస్ ఆపరేషన్కు ప్రతీకా రంగా.. వారిని లక్ష్యంగా చేసుకుని డ్రగ్ ముఠాలు డ్రోన్లు, ఆయుధాలతో ప్రతిదా డులకు దిగాయి. భద్రతా బలగాలు వెనక్కి తగ్గకుండా ఆపరేషన్లో కొనసాగి స్తున్నాయి. కొన్ని గంటల పాటు సాగిన కాల్పులలో నలుగురు అధికారులతో సహా 64 మంది ప్రాణాలు కోల్పోయారని, కాల్పులు కొనసాగుతున్నందునా మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భద్రతాధికారులు తెలిపారు. మరో 81 మంది అనుమానితులను అరెస్టు చేసినట్లుగా పేర్కొన్నారు. దాదాపు ఏడాది పాటు ప్రణాళిక రచించి ఈ ఆపరేషన్ చేపట్టినట్లుగా వెల్లడించారు. రియో రాష్ట్ర చరిత్రలోనే ఇది అతిపెద్ద ఆపరేషన్ అని గవర్నర్ క్లాడియో క్యాస్ట్రో తెలిపారు.75 రైఫిల్స్తో పాటు పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దాడు ల సమయంలో సమీపంలోని 46 పాఠశాలలను మూసివేసినట్లు తెలిపారు.డ్రగ్స్ ముఠాలను లక్ష్యంగా చేసుకుని బ్రెజిల్ సాయుధ బలగాలు నిర్వహించిన ఈ దాడిని మానవ హక్కుల సంఘాలు తీవ్రంగా ఖండించాయి. హ్యూమన్ రైట్స్ వాచ్ బ్రెజిల్ డైరెక్టర్ సీసార్ మయోజన్ మాట్లాడుతూ.. ఈ హింసాత్మక ఘటన పెద్ద విషాదక రమన్నారు. దీనిపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఈ ఆపరేషన్ను ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం కూడా ఖండించింది. ఇది తమను భయభ్రాంతులకు గురిచేసిందంటూ ఎక్స్లో పోస్టు పెట్టింది. దీనిపై దర్యాప్తు జరపాలని పేర్కొంది.

## రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదు

### అమిత్ షా కీలక వ్యాఖ్యలు



పట్నా: రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగాకొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలనుకుంటున్నారని, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తన కుమారుడు రాహుల్‌గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. "ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారు" అని గుర్తుచేశారు. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది

# ప్రధాని మోడీ చాలా మంచి వ్యక్తి

- నాకు తండ్రి లాంటి వారు
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు

వాషంగ్టన్ : భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రశంసలు కురిపించారు. ఆయన ఓ తండ్రిలాంటి వారని అన్నారు. ప్రధాని మోదీ చాలా మంచి వ్యక్తి అనీ అదే సమయంలో ఆయన చాలా కఠినమైనవారని ట్రంప్ తెలిపారు. భారత్తో అతి త్వరలోనే వాణిజ్య ఒప్పందం జరగనున్నట్లు ట్రంప్ వెల్లడించారు. దక్షిణ కొరియాలో జరుగుతున్న ఆసియా పసిఫిక్ ఎకనామిక్ కార్పొరేషన్ (అపెక్) సదస్సులో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.
'నాకు ప్రధాని మోదీ పట్ల ప్రేమ, గౌరవం ఉంది. ఆయనతో నాకు అద్భుతమైన సంబంధం ఉంది. మోదీ చాలా మంచిగా కనిపిస్తారు. ఒక తండ్రిలా ఉంటారు. కానీ ఆయన చాలా కఠినమైనవారు. మేం యుద్ధం చేసి తీరుతాం అని అన్నారు. నాకు తెలిసిన వ్యక్తి ఆయనేనా అని అనిపించింది. అలా జరిగితే భారత్పై టారిఫ్లు భారీగా పెంచుతానని హెచ్చరించా. అటు పాక్ను కూడా బెదిరించా. రెండు రోజుల తర్వాత భారత్-పాక్ ప్రధానులు నాకు ఫోన్ చేశారు. పరిస్థితిని అర్థం చేసుకున్నామని, యుద్ధాన్ని ముగిస్తామని చెప్పారు. ఇది అద్భుతం గా అనిపించింది' ట్రంప్ అన్నారు.
ఇప్పటికే ఆలస్యమైన వాణిజ్య ఒప్పందంపై త్వరలో భారత్-అమెరికా సంతకం చేస్తాయని ట్రంప్ పేర్కొన్నారు. పాడి,వ్యవసాయ రంగాల్లో మార్కెట్ తెరిచేందుకు భారత్ నిరాకరించడంతో పాటు ట్రంప్ భారీ సుంకాలు, రష్యా నుంచి చమురు కొనుగోలు వంటి అంశాల వల్లరెండు దేశాల మధ్య వాణిజ్య చర్చలు ఆలస్యమవుతూ వచ్చాయి. అయితే కొన్నివారాల క్రితం ఇవి వేగం పుంజుకున్నాయి.
నవంబర్ నెలాఖరు కల్లా అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఇటీవల కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలుప్రాధాన్యం సంతరించుకున్నాయి. దీంతో భారత్- అమెరికా మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగోన్న వాణిజ్య చర్చలు త్వరలోనే కొలిక్కి వచ్చే అవకాసం ఉంది. ఈ ట్రేడ్ డీల్తో భారత్పై ట్రంప్ టారిఫ్లు భారీగా తగ్గ నున్నట్లుగా కనిపిస్తోంది. ప్రస్తుతం భారత్ వస్తువులపై 50శాతం టారిఫ్ ఉంది. వాణిజ్య ఒప్పంద కుదిరితే 15-16 శాతానికి తగ్గే అవకాశం ఉందని ఇటీవల పలు కథనాలు వెల్లడించాయి.
ఏప్రిల్లో జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్పై భారత్ ఆపరేషన్ సిందూర్ను చేపట్టింది. ఈ ఏడాది మే 10న సామాజిక మాధ్యమంలో అమెరికా మధ్య



వర్తిత్వంతోనే భారత్-పాకిస్థాన్ యుద్ధాన్ని పరిష్కరించానని ట్రంప్ పేర్కొన్నారు. అందుకోసం ట్రేడ్ డీల్ను ఉపయోగించినట్లు పలుమార్లు చెబుతూ వస్తున్నారు. మూడో వ్యక్తి మధ్యవర్తిత్వం లేకుండా కాల్పుల విరమణకు వచ్చామని ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత్ ఖండిస్తూనే వస్తోంది. చర్చల ద్వారానే కాల్పుల విరమణకు వచ్చినట్లు చెప్పింది. అలాగే గత కొన్ని రోజులుగా రష్యా నుంచి చమురు భారత్ చమురు కొనుగోళ్లను తగ్గిస్తుందని డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నారు. త్వరలోనే చమురు కొనగోళ్లను పూర్తిగా నిలిపేస్తోందని భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చినట్లు ఇటీవల వ్యాఖ్యలు చేశారు.

# కచ్చతీవు సమస్య రాజకీయాలకు అతీతం

- చర్చల ద్వారానే పరిష్కారం
- శ్రీలంక మంత్రి ప్రదీప్

న్యూఢిల్లీ : భారత్-శ్రీలంక నడుమ ఉన్న కచ్చతీవును 1974లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ శ్రీలంకకు ఇచ్చా రు. ఆ అంశాన్ని ప్రస్తావిస్తూ గత లోక్సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్, డీఎంకేలపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపణలు చేశారు. కచ్చతీవు విషయంలో కాంగ్రెస్ ప్రదర్శించిన వైఖరి దేశ జాలర్ల ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీసిందని ఎద్దేవా చేశారు. అలాగే, కచ్చతీవును వదులుకోవడంవల్లే గడచిన 20ఏళ్లలో వేలాది తమిళ జాలర్లను శ్రీలంక నావికాదళం అరెస్టు చేసిందని, పడవలను స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి జైశంకర్ సైతం విమర్శించారు. కచ్చతీవు అంశం ఇరుదేశాలకు సంబంధించినది కావడంతో అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే ఈ అంశంపై ఇటీవలే భారత పర్యటనకు వచ్చిన శ్రీలంక మంత్రి సుందరలింగం ప్రదీప్ స్పందించారు. ఆయన ఈటీవీ భారత్కు ఎక్స్క్లూజివ్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ క్రమంలో కచ్చతీవు వివాదం, భారత్- శ్రీలంక మైత్రి, తమ దేశ ఆర్థికపరిస్థితితదితరఅంశాలపైగురించి ప్రస్తావించారు.

**'రాజకీయాల అతీతంగా కచ్చతీవు సమస్య'** కచ్చతీవు సమస్యను రాజకీయాలకు అతీతంగా చూడాలని శ్రీలంక మంత్రి సుందరలింగం ప్రదీప్ అభిప్రాయ పడ్డారు. 1974లో భారత్, శ్రీలంక మధ్య జరిగిన ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం కచ్చతీవును తమ దేశానికి అప్పగించారని గుర్తు చేసుకున్నారు. అంతర్జాతీయ ఒప్పందం ద్వారా చట్టపరంగానే భారత్ తమ దేశానికి కచ్చతీవును అప్పగించిందని పేర్కొన్నారు. భారత్ నుంచి శ్రీలంక కచ్చతీవును బలవంతంగా లాక్కోలేదని వెల్లడించారు. ఎన్నికల సమయంలో కచ్చతీవు సమస్య గురించి మాట్లాడే రాజకీయ నాయకుల ప్రకటనలను ప్రజలు గ్రహించాలని కోరారు.

**'శ్రీలంక అండగా నిలిచిన తొలి దేశం భారత్'** "భారత్, శ్రీలంక మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. కచ్చతీవు వంటి సమస్యలు ఇరుదేశాల మధ్య సంబంధాలను దెబ్బతీయకూడదు. రెండు దేశాల మత్స్యకారులపై సముద్ర వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది. మత్స్యకారుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి భారత్, శ్రీలంక ప్రభుత్వాలు కూర్చొని మాట్లాడుకోవడం ఉత్తమం. మత్స్యకారుల సమస్యను సోదర-సోదరి సమస్యలా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. శ్రీలంక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు తమకు సహాయం చేసిన తొలి దేశం భారత్. తమ దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నప్పుడు కూడా భారత్ అండగా నిలిచింది. అందుకు భారత్కు మేం ఇప్పటికీ కృతజ్ఞులం. చర్చల ద్వారా మనం ఏ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చు. " అని ప్రదీప్ వ్యాఖ్యానించారు. తమిళనాడు మత్స్యకారులపై దాడులు, వారి అరెస్టుల గురించి అడిగిన ప్రశ్నకు ప్రదీప్ సమాధానం ఇచ్చారు. రెండు దేశాలు చర్చలు జరిపితేనే ఈ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. భారత్, శ్రీలంక ప్రభుత్వాలు చాలా కాలంగా సరిహద్దు దాటి చేపలు పడుతున్న మత్స్యకారులను అరెస్టు చేస్తున్నాయని గుర్తు చేసుకున్నారు. అందువల్ల, రెండు దేశాల మత్స్యకారులు ముందుగా సమావేశమై మాట్లాడుకోవాలని సూచించారు. భారత్, శ్రీలంక మత్స్యకారులు తమ మధ్య అవగాహన కుర్చుకోవాలని వెల్లడించారు. "రాజకీయ లబ్ధి, ఎన్నికల కోసం మాట్లాడకుండా మత్స్యకారుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ఏకైక మార్గం రెండు దేశాల ప్రభుత్వాలు చర్చలు జరపడమే. భారత్,శ్రీలంక మధ్య ప్రస్తుతం సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. చర్చల ద్వారా మాత్రమే మత్స్యకారుల సమస్యను పరిష్కరించవచ్చు. సోదర-సోదరి సమస్యలానే మత్స్యకారులసమస్యను కూర్చుని మాట్లాడుకోవడం ద్వారా పరిష్కరించాలి. బదులుగా, మనం రాజ కీయాలకోసం ఏదైనా మాట్లాడితే, అది సమస్యను మరింత జఠిలం చేస్తుంది. "అని ప్రదీప్ పేర్కొన్నారు.

**'అందర్నీ సమానంగా చూస్తున్నాం'** ఈలంలో తమిళులు వివక్ష ఎదుర్కొంటున్నారన్న ఆరోపణలపై కూడా సుందరలింగం ప్రదీప్ వివరణ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో మతపరమైన ధోరణితో కొన్ని సంఘటనలు జరిగాయనేది నిజమన్నారు. కానీ నేడు అలా జరగడం లేదని పేర్కొన్నారు. "మా ప్రభుత్వం తమిళులు, ముస్లింలు సహా అన్ని వర్గాల ప్రజలకు వారి సంస్కృతిని పాటించే పూర్తి హక్కును ఇచ్చింది. దానికి ఉత్తమ



ఉదాహరణ అయ్యప్ప యాత్రను పవిత్రమైనదిగా ప్రకటించడం. ప్రతి ఏటా శ్రీలంక నుంచి 15,000 మంది శబరిమల యాత్రకు వెళ్తున్నారు. గత 50 ఏళ్లుగా శబరిమల యాత్రను పవిత్ర యాత్రగా ప్రకటించాలని ప్రజలు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోపే శబరిమల యాత్రను పవిత్ర యాత్రగా ప్రకటించాం. శబరిమల యాత్రను పవిత్ర యాత్రగా ప్రకటించిన ప్రపంచంలోని ఏకైక దేశం శ్రీలంక. అంతే కాదు, తమిళ ముస్లింల సంస్కృతి, మత స్వేచ్ఛకు ప్రాముఖ్యత ఇస్తున్నాం" అని శ్రీలంక మంత్రి సుందరలింగం ప్రదీప్ అన్నారు.

**శ్రీలంక ఆర్థిక స్థితి గురించి వివరణ** అలాగే శ్రీలంక ఆర్థిక పరిస్థితి గురించి ఎదురైన ప్రశ్నకు వివరంగా సమాధానమిచ్చారు ప్రదీప్. గతంలో తీవ్ర ఆర్థికసం క్షోభంలో కొట్టుమిట్టాడిన శ్రీలంక నేడు అద్భుతంగా పుంజుకుందన్నారు. అపారమైన ఆర్థిక వృద్ధి కలిగిన దేశంగా మారుతోందన్నారు. గతంలో విదేశీయులు శ్రీలంకను జాతి సంఘర్షణలు ఉన్న దేశంగా చూసేవారని అన్నారు. కానీ నేడు శ్రీలంక తమిళులు, సింహళీయులు, ముస్లింలు సహా అందరూ ఐక్యతతో నివసించే దేశంగా మారిందని వెల్లడించారు. అనుర కుమార దిసనాయక పాలనలో శ్రీలంక ఐక్య దేశంగా మారిందని ప్రశంసించారు."శ్రీలంకలో తమిళ ముస్లింలు మైనారిటీలు. గత ప్రభుత్వ హయాంలో వారు సమస్యల ఎదుర్కొన్నారు. కానీ ఇప్పుడు వారికి ఎటువంటి సమస్యలు లేవు.భారతప్రభుత్వ ఆర్థికసహాయంతో మలయహ తమిళుల కోసం 10,000 ఇళ్లను నిర్మిస్తున్నాం. గత ప్రభుత్వమే ఈ పనులను పూర్తి చేయలేదు. ప్రస్తుతం, తమిళులకు ఇళ్లు నిర్మించే ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం" అని ప్రదీప్ వెల్లడించారు.

# మరపురాని అనుభవం

రఫేల్లో విహరించిన రాష్ట్రపతి ముర్ము



న్యూఢిల్లీ : భారత దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము శక్తిమంతమైన రఫేల్ యుద్ధవిమానంలో విహరించారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరం నుంచి ఆమె ప్రయాణించారు. ఎయిర్ఫోర్స్ అధిపతి మార్షల్ ఏపీ సింగ్ ప్రత్యక్షంగా వీక్షించారు. రఫేల్ జెట్లోకి ఎక్కేముందు ఆమె జీ సూట్ ధరించారు. చేతిలో హెల్మెట్ పట్టుకుని, సన్గ్లాసెస్ ధరించిన ముర్ము, పైలట్తో ఫొటో దిగారు. అయితే గగనవిహారం అనంతరంకొద్దిసేపటి తర్వాత ముర్ము యథాస్థానానికి క్షేమంగా చేరుకున్నారు.

**గగనవిహారం- మరపురాని అనుభవం!** అయితే రఫేల్లో గగనవిహారం మరపురాని అనుభవమని ముర్ము తెలిపారు. శక్తివంతమైన రఫేల్లో ప్రయాణించడం, దేశ రక్షణ సామర్థ్యాలపై నూతన గర్వాన్ని నింపిందని ఎక్స్లో పోస్టు చేశారు. ఈ విన్యాసాన్ని విజయవంతంగా నిర్వహించిన భారత వైమానిక దళం బృందాన్ని అభినందిస్తున్నాట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ ఏడాది పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్పై భారత్ జరిపిన దాడుల్లో(ఆపరేషన్ సిందూర్) రఫేల్ జెట్లు కీలక పాత్ర పోషించాయి. ఈ జెట్లు అత్యంత కచ్చితత్వంతో పాక్లోని ఉగ్రస్థావరాలను మట్టికరిపించాయి. అయితే ఆపరేషన్ సిందూర్కు 6నెలల తర్వాత రాష్ట్రపతి యుద్ధవిమానంలో గగనవిహారం చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. అంతకుముందు రాష్ట్రపతి ఎయిర్బేస్లో భారత వాయుసేన నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ద్రౌపదీ ముర్ము యుద్ధ విమానంలో విహరించడం ఇది రెండోసారి. 2023లో ఆమె రష్యా తయారీ సుఖోయ్-30 ఫైటర్ జెట్లో గగనవిహారం చేశారు. 2006లో ఏపీజే అబ్దుల్ కలామ్ రాష్ట్రపతిగా తొలిసారి సుఖోయ్-30 యుద్ధవిమానంలో సూపర్సోనిక్ వేగంతో గగనవిహారం చేశారు. అనంతరం 2009లో అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ కూడా అదే ఫైటర్లో పయనించారు.

**సెప్టెంబర్ 2020లో అంబాలలోకి రఫేల్ యుద్ధ విమానాలు చేరిక! :** ఫ్రెంచ్ ఏరోస్పేస్ మేజర్ డసాల్ట్ ఏవియేషన్ తయారు చేసిన రఫేల్ యుద్ధ విమానాలను, సెప్టెంబర్ 2020లో అంబాలలోని ఎయిర్ఫోర్స్ స్టేషన్లో అధికారికంగా భారత వైమానిక దళం చేర్చింది. అయితే ఇటీవల మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా రఫేల్ యుద్ధవిమానాల తయారీకి సంబంధించి టాటా అడ్వాన్స్ సిస్టమ్, ఫ్రాన్స్కు చెందిన రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్ సంస్థల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. రఫేల్ యుద్ధవిమానాలకు చెందిన ప్రధాన భాగాలు హైదరాబాద్లోని టీఏఎస్-ఎల్లో తయారు చేయాలని ఇరు సంస్థలు ఒప్పందానికి వచ్చాయి. రఫేల్ ఎయిర్ క్రాఫ్ట్ విడిభాగాలు ఫ్రాన్స్కు వెలుపల తయారు కావడం ఇదే తొలిసారి. ఏరోస్పేస్ రంగంలో భారత్ గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందని చెప్పడానికి తాజా ఒప్పందాన్ని ఓ ఉదాహరణగాచెప్పొచ్చు.యుద్ధవిమానాల తయారీలో మరింత వేగం పెంచేందుకు ఈ ఒప్పందం దోహదం పడనుంది.2028 ఆర్థిక సంవత్సరం నాటికి ఫ్యూజ్లేజ్ అసెంబ్లింగ్ లైన్, ఎయిర్క్రాఫ్ట్ విడిభాగాలను ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ సంస్థ ఏర్పాట్లు చేయనుంది. నెలకు రెండు ఫ్యూజ్లేజ్లను అందించ నున్నారు. 'భారత్లో మా ఉత్పత్తిని బలోపేతం చేయడంలో ఇది నిర్ణయాత్మక అడుగు. భారత రక్షణ రంగంలో మా సేవలను విస్తరిస్తున్నందుకు ధన్యవాదాలు. ఈ నిర్ణయం రఫేల్ విస్తరణకు మరింత దోహదం చేస్తుంది. నాణ్యమైన సేవలు అందిస్తూ సైనిక అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడుతుంది' అని డసో ఏవియేషన్ ఛైర్మన్ అండ్ సీఈవో ఎరిక్ ట్రాపియర్ పేర్కొన్నారు. అయితే భారత రక్షణ రంగ చరిత్రలో ఈ ఒప్పం దం ఓ మైలురాయిగా నిలుస్తుందని టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ లిమిటెడ్ సీఎండీ సుకరన్ సింగ్ తెలిపారు. డసో ఏవియేషన్ సంస్థతో చేసుకున్న ఈ ఒప్పందం టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ సామర్థ్యాలను గుర్తు చేస్తుందనిఅన్నారు. భారతదేశ వైమానిక వ్యవస్థ అభివృద్ధి, పురోగతిని ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుందని సుకరన్ సింగ్ తెలిపారు.

# ఉద్యోగాలు అమ్మేసారు

వెలుగులోకి భారీ జాబ్ స్కామ్!

రూ.35 లక్షలు ఇస్తే చాలు ప్రభుత్వ ఉద్యోగం పక్కా

స్కామ్ వెనుక బడా రాజకీయ నేతలు

బీజేపీ అవినీతిపై తమిళ సింఎం స్టాలిన్ ఫైర్



చెన్నై: తమిళనాడు భారీ జాబ్ స్కామ్ బయటపడింది. రూ.35 లక్షలు లంచం చొప్పున తీసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు అమ్మేస్తున్న వైనం తాజాగా వెలుగుచూసిం ది. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ చేపట్టిన సోదా ల్లో ఈ భారీ కుంభకోణం బట్టబయలు అయ్యింది.
తమిళనాడు రాష్ట్ర మున్సిలప్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై విభాగం లో ఉద్యోగాల కోసం రూ.25 లక్షల నుంచి రూ.35 లక్షలు వరకు ముడుపులు తీసుకుంటున్నారు. ఓ మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ చేపట్టిన సోదాల్లో ఈ జాబ్ స్కామ్ బయటపడింది. దీనితో వారు తమిళనాడు పోలీసు విభాగానికి లేఖ రాశారు. ఈ కుంభకోణంలో అత్యంత శక్తివంతమైన రాజకీయ నాయకులు, ప్రముఖులు ఉన్నారని తెలుస్తోంది.తమిళనాడు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై విభాగానికి సంబంధించి 2024లో రిక్రూట్మెంట్ చేపట్టారు. ఇందులో అసిస్టెంట్ ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, జూనియర్ ఇంజినీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితర పోస్టులు ఉన్నాయి. ఈ ఉద్యోగాల కోసం దాదాపు 1.12 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే రిక్రూట్మెంట్ పరీక్షను నిర్వహించి 2,538 మందిని జాబ్స్ కోసం ఎంపిక చేశారు. అంతేకాదు ఈ ఏడాది ఆగస్టులో తమిళనాడు ముఖ్య మంత్రి ఎంకే స్టాలిన్ స్వయంగా వీరికి నియామక పత్రాలు కూడా అందజేశారు.

**స్కామ్ వెనుక బడా రాజకీయ నేతలు :** అయితే ఈ నియామక ప్రక్రియలో చాలా అవకతవకలు జరిగినట్లు ఈడీ గుర్తించింది. దాదాపు 150 మంది అభ్యర్థులకు అనుకూలంగా పరీక్షలో రిగ్గింగ్ జరిగిందని తెలిపింది. ఇందుకోసం ఆయా అభ్యర్థుల నుంచి ఏకంగా రూ.25 లక్షల నుంచి రూ.35 లక్షలు చొప్పున లంచాలు తీసుకున్నట్లు గుర్తించామని చెప్పింది. అంతకంటే ఘోరమైన విషయం ఏమిటంటే, ఈ జాబ్ స్కామ్ వెనుక తమిళనాడుకు చెందిన పలువురు బడా రాజకీయ నాయకులు, కొన్ని సంస్థలు ఉన్నాయని తెలిపింది. దీనిపై దర్యాప్తు చేయాలని కోరుతూ తమిళనాడు హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్కు ఈడీ లేఖ రాసింది. అంతేకాదు ఈ కుంభకోణానికి సంబంధించి 232 పేజీల ఆధారాలను సమర్పించింది. ఈ పరీక్ష నిర్వహించిన అన్నా యూనివర్సిటీపై కూడా దర్యాప్తు చేయాలని ఈడీ కోరినట్లు తెలుస్తోంది.ఈ జాబ్ స్కామ్ వెలుగులోకి రావడంతో తమిళనాడులో రాజకీయ దుమారం చెలరేగింది. నటుడి విజయ్కు చెందిన టీవీకే పార్టీ తమ సోషల్ మీడియాలో ఈ కుంభకోణం గురించి ఓ పోస్టు పెట్టి, స్టాలిన్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. అయితే ఈ వార్తలపై ఇప్పటి వరకు తమిళనాడు ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రి స్టాలిన్ కానీ స్పందించకపోవడం గమనార్హం. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో, ఈ కుంభకోణం వెలుగులోకి రావడంతో స్టాలిన్ సర్కార్ ఇరకాటంలో పడింది.

**బీజేపీ అవినీతిపై స్టాలిన్ ఫైర్ :** ఇంతకుముందు కేంద్ర ప్రభుత్వంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ధ్వజమెత్తారు. అవినీతిపరులు బీజేపీలో చేరగానే కడిగిన ఆణిముత్యాల్లా వైట్ వాష్ ఎలా అవుతున్నారని ఆయన ప్రశ్నించారు. తమిళనాడు ఆర్థిక మంత్రి తంగం తెన్నరసుతో పాటు యావత్ దేశ ప్రజల మనసుల్లో ఇంకా చాలా ప్రశ్నలు మెదులుతున్నాయని అన్నారు. వాటిలో కొన్ని ప్రశ్నలను తాను ఇప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నానని చెప్పారు. బీజేపీ కూటమి అనే వాషింగ్ మెషీన్ అవినీతిపరులు, లంచగొండులను మరక లేని తెలుపు రంగులోకి ఎలా మారుస్తోందో చెప్పాలని మోదీ సర్కారును సీఎం నిలదీశారు.



"మీ జీవితం మీ కళ. ప్రేమ, అభిరుచి మరియు ఉద్దేశ్యంతో దాన్ని సృష్టించండి."
- శక్తి గవైన్



"పెద్దగా కలలు కనండి. చిన్నగా ప్రారంభించండి. ఇప్పుడే చర్య తీసుకోండి."
- రాబిన్ శర్మ



"మరియు అకస్మాత్తుగా మీకు తెలుస్తుంది: కొత్తగా ఏదైనా ప్రారంభించి, ప్రారంభాల మాయాజాలాన్ని విశ్వసించాల్సిన సమయం ఇది."
- మీస్టర్ ఎకార్ట్

# సాంకేతికతతో రాష్ట్రాన్ని ఇన్నోవేషన్ హబ్‌గా మారుస్తాం

● పెట్టుబడులతో రావాలని ఎన్నారైలకు ఏపీ టీఎస్ ఛైర్మన్ మన్నవ పిలుపు
● అమెరికాలో మీట్ విత్ మన్నవలో పాల్గొన్న ఏపీ టీఎస్ ఛైర్మన్ ● గూగుల్‌తో రాష్ట్రాన్ని టెక్నాలజీలో అభివృద్ధి చేస్తాం
● మోదీ, బాబు, పవన్, లోకేష్ సారథ్యంలో అభివృద్ధి పథంలో రాష్ట్రం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమెరికా లోని న్యూజెర్సీ రాష్ట్రం లో జరిగిన "మీట్ విత్ మన్నవ మోహన కృష్ణ" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ అన్నారు. ప్రవాస ఆంధ్రులు, వ్యాపార వేత్తలు, అమెరికా టీడీపీ నాయకులు, స్థానిక తెలుగు సంఘాల ప్రతినిధులు శ్రేయోభిలాషులు బుధవారం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ... "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి పునరుద్ధరణ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిస్తున్న నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. రాష్ట్రాన్ని సాంకేతికత, పారిశ్రామికత, ఇన్నోవేషన్ కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అపూర్వం" అని పేర్కొన్నారు. అలాగే మంత్రి నారా లోకేష్ యువతకు కలసి రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఉత్సాహం నింపుతున్నారని అన్నారు. ఇటీవల గూగుల్‌తో సంతకం చేసిన చారిత్రాత్మక ఎం ఓ యు రాష్ట్రానికి బలమైన సాంకేతిక పునాది వేస్తుంది. గూగుల్ డేటా సెంటర్, ఏఐ పరిశోధనా కేంద్రాలు, స్టార్టప్‌లకు మద్దతు కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాయి," అని అన్నారు. చంద్రబాబు కలల ప్రాజెక్ట్ అయిన క్వాంటం వ్యాలీ అమరావతిని ఆసియాలోనే అతిపెద్ద టెక్నాలజీ హబ్‌గా నిలబెడుతుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా అధునిక కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయి. వేలాది ఉద్యోగ అవకాశాలు, బిలియన్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ఖాయం," అని పేర్కొన్నారు. "ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమన్వయంతో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో అడుగులు వేస్తోంది. ఇది కేవలం రాజకీయ కూటమి కాదు ఇది అభివృద్ధి కూటమి. కేంద్రం%-%రాష్ట్రం సమన్వయంతో పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక రంగాల్లో విశేష ఫలితాలు సాధ్యమవుతున్నాయి

తదుపరి ఆయన అమెరికాలోని ప్రవాస ఆంధ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ "ప్రవాస ఆంధ్రులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. మీరు అందరూ పరిశ్రమలు స్థాపించి, పెట్టుబడులు పెట్టి, టెక్నాలజీ పరిజ్ఞానాన్ని రాష్ట్రానికి తీసుకురావాలి. చంద్రబాబు దూరదృష్టి, లోకేష్ నాయకత్వం కలయికతో



ఆంధ్రప్రదేశ్ మళ్లీ సుజలాంసుఫలాం రాష్ట్రంగా మారుతోందని మన్నవ అన్నారు. మన రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాస ఆంధ్రుల పాత్ర ఎంతో కీలకం. మీ పెట్టుబడులు, మీ సహకారం ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లగలవు. పెట్టుబడులు పెట్టి రాష్ట్ర పునర్నిర్మాణ యాత్రలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్ ఆర్ ఐ లు మన్నవ మోహన కృష్ణ ని సత్కరించి, రాష్ట్రంలోని అభివృద్ధి రంగాలపై విస్తృతంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిన ప్రవాస ఆంధ్రులు మన్నవతో పలు అంశాలపై సంప్రదింపులు జరిపారు.

# గండం గడిచింది

● ముందస్తు చర్యలతో తప్పిన ప్రాణ నష్టం ● ముంపునకు గురైన పంట పొలాలు ● ప్రాథమిక అంచనాల్లో అధికార యంత్రాంగం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. తీరం దాటే సమయంలో మొంథా ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ప్రజలు ఆందోళన చెందారు. అయితే ప్రభుత్వం ముందస్తుగా తీసుకున్న చర్యల వలన ప్రాణ నష్టం జరగలేదు. అయితే భారీగా పంట నష్టం జరిగింది. భారీ వర్షాలకు పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. ఈదురుగాలులకు నివాస గృహాలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా తీర ప్రాంతాల్లోని మత్స్యకార కుటుంబాలకు చెందిన ఇళ్లు నేలమట్టం అయ్యాయి. వారి జీవనాధారమైన నావలు, పడవలు సముద్రంలోని అలల తాకిడికి తీవ్రంగా దెబ్బతిన్నాయి. పట్టణాలు, నగరాల్లో విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్ శాఖకు నష్టం వాటిల్లింది. అనేక ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లడంతో రహదారులు దెబ్బతిన్నాయి. సముద్ర అలల తాకిడికి ఉప్పాడ వలన రహదారి తీవ్రంగా దెబ్బతిన్నది. కోనసీమ జిల్లాతో పాటు పలు జిల్లాల్లో వరి, ఆక్వా, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షం నమోదు అయింది. దీని కారణంగా సబ్ స్టేషన్లు దెబ్బతిన్నాయి. విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగాయి.. వంతెనలు, కల్వర్టులు, చెరువులు, కుంటలు, కాలువగట్లు దెబ్బతిన్నాయి.

**ప్రాథమిక అంచనాల్లో అధికార యంత్రాంగం**

తుఫాను కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం నుంచి అంచనాలు వేయడం ప్రారంభించారు. గ్రామస్థాయిలో సచివాలయ వ్యవస్థ ఉండటంతో ఒకటి రెండు రోజుల్లోనే నష్టపరిహారంపై అధికారులు నివేదికను అందచేయనున్నారు. దానిని ఆధారంగా చేసుకుని ప్రభుత్వం సహాయక చర్యలు, నష్టపరిహారం చెల్లింపులపై నిర్ణయం తీసుకోనున్నది. ప్రధాని మోదీకి ఏపీలో తుపాను వలన జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ రంగానికి చెందిన రైల్వే, జాతీయ రహదారుల సంస్థలు జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నాయి.

## హైదరాబాద్‌లో కమిషనర్ల క్షేత్ర స్థాయి పర్యటన



హైదరాబాద్ : మొంథా తీవ్ర తుఫానుతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో లక్డీకాపూల్ పరిసర ప్రాంతాలను హైడ్రా, జీహెచ్ ఎంసీ కమిషనర్లు ఏవీ రంగనాథ్, ఆర్ వీ కర్ణన్ లు పరిశీలించారు. మాసబ్ ట్యాంకు నుంచి లక్డీకాపూల్ వైపు వస్తున్నప్పుడు మెహదీ ఫంక్షన్ హాల్ వద్ద వర్షపు నీరు రోడ్డు మీద నిలవడానికి కారణాలను కమిషనర్లు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వర్షపు నీరు నిలవడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని.. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ఇరువురు కమిషనర్లు అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఇక్కడ ఇరువైపులా రోడ్డును తవ్వి రెండు ఫీట్ల విస్తీర్ణంతో ఉన్న పైపులైన్లను వేశామని.. వాటికి మహావీర్ ఆసుపత్రి పరిసరాలతో పాటు చింతలబస్తీ ప్రాంతాల నుంచి వచ్చిన మురుగు, వరద నీటిని అనుసంధానం చేయాల్సినవసరం ఉందన్నారు.
త్వరితగతిన ఈ పనులు కూడా పూర్తి చేయాలని సూచించారు. ఈలోగా మహావీర్ ఆసుపత్రి ముందు నుంచి మెహిదీ ఫంక్షన్ హాల్ వరకు రోడ్డుకు పక్కగా ఉన్న పైపులైన్లలో పేరుకుపోయిన మట్టిని తొలగిస్తే.. సమస్య చాలా వరకు పరిష్కారం అవుతుందని కమిషనర్లు సూచించారు. ఒకటి రెండు రోజుల్లో ఈ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు కూడా సహకరించి పైపులైన్ల అనుసంధాన పనులు త్వరగా జరిగేలా సహకరించాలని సూచించారు. లక్డీకాపూల్ పరిసరాలను సందర్శించిన వారిలో హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ ఉన్నారు.

# ఎర్రన్న విద్యా సంకల్పంలో ఆఖరి సిబిటి మాక్ టెస్ట్

● గ్రూప్-డి అభ్యర్థులకు సువర్ణావకాశం.. మాక్ టెస్ట్‌తో మంచి స్కోరింగ్‌కు అవకాశం ● మెయిన్ ఎగ్జామ్‌కు తీసిపోని స్థాయిలో మాక్ టెస్ట్ ● విస్తృత ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు ● గ్రూప్ డి పరీక్షకు సమయం సమీపిస్తుండటంతో మాక్ టెస్ట్‌కు పెరుగుతున్న ఆదరణ ● గ్రూప్-డి పరీక్షకు ఆఖరి మాక్ టెస్ట్ అంటూ స్పష్టం చేసిన నిర్వాహకులు, ఇప్పటికే వెల్లువలా రిజిస్ట్రేషన్లు
● శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల నుండి ఆసక్తి చూపిస్తున్న నిరుద్యోగులు

అక్టోబర్ 29 : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేపట్టిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమం "ఎర్రన్న విద్యా సంకల్పం" లో భాగంగా ఉద్యోగార్థులకు ఉపయోగపడేలా విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నారు. పోటీ పరీక్షలకు నిరుద్యోగులు సన్నద్ధం అయ్యే దిశగా ఇవి ఉపయోగపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్.ఆర్.బి, గ్రూప్ – డి పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే ఉద్యోగార్థులకు వీలుగా రెండు మాక్ టెస్టులు, శిక్షణా తరగతులు ఇలా ఇప్పటికే అనేక కార్యకమాలు చేపట్టారు. తొలుత శ్రీకాకుళం పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కేంద్ర



మంత్రి రామ్మోహన్ నాయుడు భావించినప్పటికీ.. మిగిలిన ప్రాంతాల నుండి ఉద్యోగార్థులు కోరిక మేరకు పరీక్ష పరిధిని విస్తరించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. శ్రీకాకుళం తో పాటుగా విజయనగరం, విశాఖపట్నం, మన్యం జిల్లాల నుండి పాల్గొన్న విద్యార్థులు పరీక్షను రాసి.. సంతృప్తిని, భవిష్యత్ పరీక్షలకు సన్నద్ధతను వ్యక్తం చేశారు. అయితే గ్రూప్-డి ప్రధాన పరీక్షకు సమయం సమీపిస్తున్న తరుణంలో ఆఖరి మాక్ టెస్ట్ కు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇదివరకే రెండు మాక్ టెస్టులను నిర్వహించగా విశేషంగా విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధాన పరీక్షకు తీసిపోని స్థాయిలో కంప్యూటర్ బేస్డ్ మాక్ టెస్ట్ జరుగుతూ ఉండటం, ప్రశ్నాపత్రం కూడా నిపుణులతో రూపొందించి మంచి మార్కుల సాధనకు ఉపయోగపడుతూ ఉండటంతో ఎర్రన్న విద్యా సంకల్పం మాక్ టెస్ట్ లకు విశేష స్పందన లభిస్తోంది. కాగా ఇదే పరీక్షకు కొనసాగింపుగా నవంబర్ రెండవ తేదీన మరో మాక్ టెస్ట్ ను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ లు బుధవారం నాడు నిర్వాహకులు విడుదల చేశారు. నవంబర్ 2వ తేదీ ఆదివారం నాడు ఈ పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకోసం శ్రీకాకుళం నగరంలోని ఉమెన్స్ కళాశాల రోడ్ దరిలోని కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. మాక్ టెస్ట్ రిజిస్ట్రేషన్ లింక్ ద్వారా రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థులు పరీక్ష రోజు ఉదయం పది గంటలకు హాజరు కావాలని కోరారు. గతంలో రిజిస్టర్ చేసుకున్నా సరే.. మరోసారి రిజిస్టర్ అయి హాల్ టికెట్ ను పొందాలని కోరారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, మన్యం జిల్లాలకు చెందిన నిరుద్యోగులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేవారికి ఈ మాక్ టెస్ట్ లు ఎంతగానో ఉపయోగపడతాయని, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఏర్పాటు చేసిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఉత్తరాంధ్ర వాసులు వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# ఎల్‌ఆర్‌ఎస్‌కు గడువు పొడగింపు

● జవనరి 23 వరకు అవకాశం ● ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్‌ఆర్‌ఎస్ గడువు మరో మూడు నెలలు పొడిగించింది. అక్రమ, అనధికారిక లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం ఆగస్ట్ నెలలో ఏపీ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ తీసుకువచ్చింది. ఈ గడువు అక్టోబర్ 31తో ముగుస్తోంది. అయితే లేఅవుట్ల డెవలపర్లు, ప్లాట్ల యజమానుల నుంచి ఊహించినంత స్పందన లేకపోవటంతో ఎల్‌ఆర్‌ఎస్ గడువును మరో మూడు నెలలు పొడిగించాలని నిర్ణయం తీసుకుంది. జనవరి 23 వరకూ అవకాశం కల్పిస్తోంది.

# వసతి గృహాలను సందర్శించండి

ఒంగోలు,: ఒంగోలు భాగ్యనగర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ డోలా బాల వీరాంజనేయస్వామి ఒంగోలు పట్టణంలోని భగ్యనగర్ లోని గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికముగా తనిఖీ చేయడం జరిగినది అందులో భాగముగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాహాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు గారిని జిల్లాలోని అన్ని వసతి గృహాలు అయిన సాంఘిక సంక్షేమ బాలుర బాలికల బలహీన వర్గాల సంక్షేమశాఖ బాలుర బాలికల గిరిజన సంక్షేమ బ్లుత్ర మరియు బాలికల వసతి గృహాలను ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రముల పరిధిలో గల అన్ని వసతి గృహాలను సందర్శించి వైద్య సేవలు అందించాలని ఆదేశించడమైనది అందులో భాగముగా డాక్టర్ టి.వెంకటేశ్వర్లు ప్రాథమిక మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రా డాక్టర్లుకు ఆదేశములు ఇస్తూ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని పట్టాన ప్రాథమిక ఆరోగ్యకేంద్రముల మరియు ప్రాథమిక ఆరోగ్యకేంద్రముల వైద్య అధికారులు వైద్య సిబ్బంది తక్షణమే వారి పరిధిలోని వసతి గృహాలను సందర్శించాలని ఆరోగ్యసేవలు అందించాలని తెలిపారు.

# మన్యంకొండ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కల్వకుంట్ల కవిత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మహబూబ్ నగర్ జిల్లా సమీపంలోని మన్యంకొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామిని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దర్శించుకున్నారు. బుధవారం ఉదయం ఆలయానికి చేరుకున్న కవిత ను ఆలయ సంప్రదాయబద్దంగా అర్చకులు ఆహ్వానించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేయించి వేద ఆశీర్వచనం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆయురారోగ్య ఆశైర్యాలు ప్రసాదించాలని స్వామివారికి కల్వకుంట్ల ముడుపుకట్టారు. బుధవారం రోజంతా వర్షాలు పడడంతో జాగృతి జిల్లా అధ్యక్షులు ఆమె వెంట ఉండి సహకరించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ తదితరులు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తో పాటు మన్యంకొండ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం దేవరకద్ర మండలం అప్పంపల్లి కి చేరుకున్న కవిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ ఇక్కడకు ఉద్యమ సమయంలో రావటం జరిగింది. ఆనాడు కూడా తెలంగాణ ప్రజల కోసం ఎవరైతే ప్రాణాలు అర్పించారో వారి స్ఫూర్తితో తెలంగాణ సాధించాలని అనుకున్నాం. ఈ రోజు కూడా అమరవీరుల స్ఫూర్తితోనే తెలంగాణ బాగు చేసుకోవాలని అనుకుంటున్నాం. గత పదేళ్లలో చాలా మంచి చేసుకోవటం జరిగింది. ఐతే ఇంకా చేయాల్సింది చాలా ఉంది. 1948 ప్రాంతంలో భూమి కోసం, తెలంగాణ కోసం ఆనాటి దొరలు, నిజాం ప్రభువుల అరాచకాలపై పోరాడిన గ్రామ ప్రజల చరిత్ర ఇక్కడ ఉంది. గ్రామంలో ఉన్న సబ్బండ వర్గాల ప్రజల ఆనాటి అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడారు. ఇవ్వాళ కూడా మన హక్కులను సాధించుకోవాలంటే అందరం కలిసి ముందుకు సాగాలి. 1948, 1969, మలిదశ తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సాయం అందాల్సిఉండే. కానీ వారికి అందాల్సినంత సాయం అందలేదని ప్రభుత్వంలో ఉన్నప్పుడు లేనప్పుడు ఇప్పుడు కూడా చెబుతున్నాను. వారందరికీ సాయం అందేంత వరకు కూడా నా తరపున కృషి చేయటం జరుగుతుంది. తెలంగాణ లో అనేక గ్రామాల్లో ఇలాంటి స్థూపాలు కనబడతాయి. వారి కుటుంబాల దగ్గరకు కూడా వెళ్తాం. వారికి సముచిత గౌరవం ఇచ్చే ప్రయత్నం చేస్తాం. 1948 లో పోరాటం చేసిన యోధులు మహబూబ్ నగర్ లో ఇంకా బతికే ఉన్నారు. వారందరినీ అనుభవాలు, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాను. గతంలో ఇక్కడికి వచ్చినప్పుడు మీలో ఒకరిగా పోరాటం చేశా. ఇవ్వాళ కూడా నేను అలాగే ఉన్నా. ఏం మారలేదు. జనంబాట కార్యక్రమం ద్వారా మహబూబ్ నగర్ లో రెండు రోజులు పర్యటించనున్నాను. ఈ క్రమంలో మీ అందరినీ కలుసుకోవటం సంతోషంగా ఉంది. అమరవీరుల కుటుంబాలను సముచితంగా గౌరవించుకోవాల్సి ఉంది. 1948 పోరాట అమరవీరులకు



సంబంధించి అక్కడక్కడ స్థూపాలు ఉన్నాయి. కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక వారి విషయంలో పెద్దగా పట్టించుకోలేదు. ఈ విషయంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న దానిపై మేధావులతో రేపు చర్చలు జరపనున్నాం. అమరవీరుల కుటుంబాల నుంచి కూడా రావాలని కోరుతున్నా.యావత్తు తెలంగాణలో పోరాటం చేసిన వీరులను ఒక్క దగ్గరికి ఎలా తీసుకురావాలన్న దానిపై కూడా చర్చలు చేస్తాం. అందుకే మేధావులతో సమాలోచన...ప్రజలతో మమేకం కార్యక్రమం చేపట్టాం. దీనికి మీ అందరి ఆశీర్వాదం కావాలని కోరుతున్నాను" అని కల్వకుంట్ల కవిత అన్నారు.

## ఎన్నికల నీయమావళిని సీఎం ఖాతరు చేయడం లేదు

● ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు హామీలు గుమ్మరిస్తున్నారు
● అమాయకుల ఓట్లు దండుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నారు
● ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఎన్నికల నీయమావళి ని సీఎం ఖాతరు చేయడం లేదని ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సీ.సుదర్శన్ రెడ్డిని బుధవారం సాయంత్రం కలిసి వినతిపత్రం అందజేశారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నిక సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీయమావళి ఏ మాత్రం ఖాతరు చేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని,హామీలు గుమ్మరించి సినిమా వాళ్ల,అమాయకుల ఓట్లు దండుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నారని వినతిపత్రం ద్వారా ప్రధానాధికారికి తెలిపారు.అధికార కాంగ్రెస్,ఆ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ నియమ, నిబంధనలను అతిక్రమించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ మంత్రి ,ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ను కలిశాం. సీఎం రేవంత్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు సుమోటోగా ఈ కేసును టేకప్ చేయాలని కోరాం. ఎన్నికల హామీలు గుర్తించినట్లుగా సినీ కార్మికులకు హామీలు ఇచ్చారు . . ఇది చట్టరీత్యా నేరం . పెన్ డ్రైవ్ లో ఎన్నికల కమిషన్కు అందించాం . స్టార్ క్యాంపెట్నర్ సీఎం రేవంత్ రెడ్డిని తొలగించాలని కోరాం . రాష్ట్ర పోలీసులు వద్దని కేంద్ర పోలీసులు కావాలని అడిగాం సెంట్రల్ నుంచి ఒక అబ్జర్వర్ తో పాటు, కేంద్ర బలగాలను కూడా ఇక్కడ తీసుకురావాలని భద్రతాపరంగా కోరాం . గతంలో మా ప్రభుత్వంలో ఉప ఎన్నికలు జరిగితే కేంద్రఫలగాలను తీసుకొచ్చారు . ఇప్పుడు కూడా కేంద్ర బలగాలు కావాలని ఎన్నికల కమిషన్ కోరాం . ఎన్నికలు పారదర్శకంగా జరగాలని ఎన్నికల కమిషన్ కోరాం . రాష్ట్ర పోలీసుల మీద నమ్మకం లేదు . కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా రాష్ట్ర పోలీసులు పని చేస్తున్నారు . కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భయభ్రాంతులకు గురిచేసి బెదిరిస్తున్నారు . వెంటనే తనను డిస్ క్వాలిఫై చేయాలని ఎన్నికల కమిషన్ కోరాం . హైదరాబాద్ నడిబొట్టున జరుగుతున్న ఎన్నికల్లో చంపేస్తామని నవీన్ యాదవ్ బెదిరిస్తున్నారు . ఇప్పటివరకు ఎన్నికల కమిషన్ కానీ పోలీసులు కానీ ఈ అంశంపై పట్టించుకోవడం లేదు . ఏ పార్టీకి మద్దతు లేకుండా ఎన్నికల కమిషన్ సజావుగా ఎన్నికలు జరగాలని జరిపించాలని మేము చీఫ్ ఎలక్ట్రానిల్ ఆఫీసర్ను కోరాం అని గంగుల కమలాకర్ అన్నారు.



# జూబ్లిహిల్స్ మీ అయ్య జాగీరా?

● నవీన్ యాదవ్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్ ● బీఆర్ఎస్ లీడర్లను గంజాయి కేసులు పెట్టిస్తామని వేధిస్తున్నారు
● సినీ కార్మికులు రేవంత్ రెడ్డి లాంటి ఫేక్ ఆర్టిస్టులను నమ్మొద్దు ● బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోని బోరబండలో జరిగిన ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జూబ్లిహిల్స్ దాటి బయటకు పోలేరని,ఇది నా అడ్డా అని,బిఆర్ఎస్ వాల్లు తమాషాలు చేయొద్దని మాట్లాడడంపై ఫైరయ్యారు.జూబ్లిహిల్స్ ఏమీ నీ అయ్య జాగీరు కాదంటూ ధ్వజమెత్తారు.బిఆర్ఎస్ నాయకులను వారి ఇళ్లలో గంజాయి ప్యాకెట్లు వేసి కేసులు పెట్టిస్తామంటూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి అలా బెదిరించే బాబా ఫసీయుద్దిన్ వంటి గుండాలకు గన్ మెన్ లను ఎలా ఇచ్చారని నిలదీశారు.పోలీసులు బహిరంగంగా నవీన్ యాదవ్ బెదిరింపులకు పాల్పడుతుంటే,ఓటర్లను భయాందోళనకు గురి చేస్తుంటే సుమోటో కేసు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు.ఎన్నికలకు ముందే ఇలా ఉంటే,ఆ గుండాలు పొరపాటున ఎన్నికల్లో గెలిస్తే అక్కడ మహిళల పరిస్థితి ఎలా ఉంటుందో ఓటర్లు ఆలోచించాలని కోరారు. నవంబర్ 11 న మహిళలు,పురుషులు పెద్ద ఎత్తున వచ్చి ప్రజాస్వామ్య పద్దతిలో రౌడీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.సినీ కార్మికులు,కళ ను నమ్ముకొని బతికే కళాకారులు రేవంత్ రెడ్డి వంటి ఫేక్ ఆర్టిస్టులను గుర్తించాలని,వారితో జాగ్రత్తగా ఉండాలని,అలాంటి ఫేక్ ఆర్టిస్టుల హామీలను నమ్మి మోసపోవద్దని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.నిన్న జరిగిన సినీ కార్మికుల సన్మాన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనే ఫేక్ ఆర్టిస్టు వచ్చి రసవత్తర ప్రదర్శన చేశారన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా,ఇప్పటికీ ఒక్క ఇటుక కూడా పెట్టలేదని,ఆయన సొంత నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కూల్ కట్టడానికి గుంత తీసి వదిలేశారని గుర్తుచేశారు.అలాంటి పాలకులు సినీ కార్మికుల కోసం ఉచిత పాఠశాల నిర్మిస్తామంటే ఎలా నమ్ముతారన్నారు.టికెట్ల ధరలు పెంచగా వచ్చిన లాభాల్లో 20 శాతం కార్మికులకు ఇవ్వాలన్న ఆలోచన జూబ్లిహిల్స్ ఎన్నికల ముందే ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలకులు వాటాలు పంచివ్వడం పక్కనపెడితే,జూబ్లిహిల్స్ లో కాంగ్రెస్ గెలిస్తే కార్మికుల దగ్గర మామూళ్లు వసూలు చేయకుండా ఉంటే చాలని ఎద్దేవా చేశారు.వాటా పంచే పాలకులు కాదు,మామూళు వసూలు చేసే రౌడీలు అని స్పష్టం చేశారు. అందుకే వారి మాటలు నమ్మి మోసపోయి తర్వాత బాధపడొద్దని,జాగ్రత్తగా ఉండాలంటూ ఆయన సినీ కార్మికులను ఎక్స్ వేదికగా కోరారు.

# తెలంగాణ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

ఎన్జీవో సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉద్యోగ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం గత 22 నెలలుగా ఎదురు చూస్తూ అనేక పర్యాయాలు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గ ఉపసంఘంతో, అధికారుల కమిటీతో చర్చలు జరిపిన నేపథ్యంలో ముఖ్యమంత్రి , మంత్రులు స్పష్టమైన హామీలు ఇచ్చి కాలం వెళ్లదీస్తున్నారని, ఉద్యోగుల సమస్యలు ఇంకా పెండింగ్లో ఉండటం శోచనీయమని తెలంగాణ ఎన్జీవో సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ , జనరల్ సెక్రటరీ ఎస్.ఏం హుస్సేని ముజీభ్ తేదీ 28.10.2025 న హైదరాబాద్ లోని టీఎన్జీవో కేంద్ర సంఘం భవనంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తమ అసహనాన్ని ప్రదర్శించారు..కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్, కోశాధికారిబీ ముత్యాల సత్యనారాయణ గౌడ్, అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, కేంద్ర సంఘ కార్యవర్గ సభ్యులు హాజరు అయిన సమావేశంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం పెండింగ్ బిల్లులు నెలకు 700 కోట్లు ఉద్యోగ లోకానికి చెల్లిస్తామని చెప్పినప్పటికీ బకాయిలు ఇప్పటివరకు చెల్లించకుండా తాత్సర్యం చేస్తున్న ఉద్యోగుల గోడును పెడచెవిన పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అలాగే ఈహెచ్ఎస్ ఉద్యోగుల ఆరోగ్య కార్డులను మంజూరు చేస్తామని చెప్పి గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన కమిటీ తోనే పథకాన్ని ప్రారంభిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ అలాగే, బకాయిపడ్డ 5 %డిఏ% లు అడిగితే కేవలం ఒక్కడిఏ మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడం, అలాగే 1.7.2023 నుండి అమలు చేయాల్సిన నూతన వేతన సవరణ మాట ఎత్తకపోవడం, గౌరవ ముఖ్యమంత్రి, యావత్ మంత్రిమండలి సభ్యుల ఆదేశాలను గౌరవించాల్సిన అధికారులందరూ ఉద్యోగులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారా అనే అనుమానం కలగకుండా ఉండాలంటే, సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని డిమాండ్ చేస్తున్నాము...అందుకే, టీఎన్జీవోలుగా ప్రభుత్వాన్ని కోరుతున్న ఈక్రింది ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మరొక్క సారి విజ్ఞప్తి చేస్తున్నాము. ఉద్యోగుల ప్రధాన సమస్యలు ఇలా ఉన్నాయి. పెండింగ్ బిల్లులను యుద్ధప్రాతిపదికన క్లియర్ చేయాలి. పెండింగ్‌లో ఉన్న ఐదు కరువు భత్యాలను తక్షణమే విడుదల చేయాలి.





ఆరోగ్య రక్షణ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలుచేయాలి. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని 51శాతం ఫిట్‌మెంట్ అమలు చేయాలి. వివిధకారణాలతో సస్పెండ్ అయిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి. గచ్చిబౌలి స్థలాలను భాగ్యనగర్ టీఎన్జీవోలకు కేటాయించాలి. స్థానికత ప్రాతిపదికగా అదనపు పోస్టులు సృష్టించి జీఓ 317 బాధితులకు న్యాయం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పదోన్నతుల కమిటీలను సకాలంలో ఏర్పాటు చేసి ప్రమోషన్లు ఇవ్వాలి. అలాగే మిగితా పెండింగ్ సమస్యలనింటిని వెంటనే పరిష్కరించాలరి కోరారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 51 మంది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 51 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 9 మంది మహిళా నక్సల్స్ ఉన్నారని పోలీసులు తెలిపారు. వీరిపై రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. వీరందరూ మావోయిస్టు పార్టీ కంపెనీ నంబర్ 1, 2 ,5 సభ్యులని తెలిపారు. మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు.






**భారత సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియమితులు కానున్నారు. జస్టిస్ సూర్యకాంత్ను తదుపరి సీజేఐగా నియమించాలని ప్రస్తుత సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సిఫార్సు చేశారు. ఈ మేరకు కేంద్రానికి లేఖ పంపారు. వివరాలు... ప్రస్తుత సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలోనే తదుపరి సీజేఐ నియామక ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

తదుపరి సీజేఐ పేరును సిఫారసు చేయాల్సిందిగా కోరుతూ ప్రస్తుత సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్కు కేంద్ర ప్రభుత్వం లేఖ రాసింది. ఆయన ఈ లేఖకు బదులిచ్చారు. తదుపరి సీజేఐ ఎంపికకు సంబంధించి ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తుల్లో అత్యంత సీనియర్గా ఉన్న జస్టిస్ సూర్యకాంత్ పేరును సిఫారసు చేశారు.

సుప్రీం కోర్టు తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ పేరు రాష్ట్రపతి ఆమోదం తెలుపనున్నారు. ఆ తర్వాత జస్టిస్ సూర్యకాంత్ నవంబర్ 24న 53వ సీజేఐగా పదవీ బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. ఆయన దాదాపు 14 నెలల పాటు ఈ పదవిలో కొనసాగే అవకాశం ఉంది. ఆయన 2027 ఫిబ్రవరి 9న పదవీ విరమణ చేయనున్నారు.

ఇక, సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఈ ఏడాది మే 14న భారత 52వ సీజేఐగా బాధ్యతలు చేపట్టారు. ఆయన దాదాపు 7 నెలల పాటు సీజేఐ పదవిలో కొనసాగారు. ఆయన పదవీకాలం నవంబర్ 23తో ముగుస్తుంది. ఈ క్రమంలోనే సంప్రదాయం ప్రకారం... నెల రోజుల ముందుగానే కేంద్రం తదుపరి సీజేఐ ఎంపిక ప్రక్రియ చేపట్టింది. సాధారణంగా సుప్రీం కోర్టులో సీనియర్ మోస్ట్ జడ్జిని సీజేఐగా నియమిస్తుంటారు.

సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకాలను పర్యవేక్షించే మెమొరాండం ఆఫ్ ప్రొసీజర్ ప్రకారం.. అత్యంత సీనియర్ న్యాయమూర్తిని ప్రధాన న్యాయమూర్తిగా నియమించాల్సి ఉంటుంది. సాధారణంగా- ప్రస్తుత చీఫ్ జస్టిస్ పదవీ విరమణకు ఒక నెల ముందు కేంద్ర న్యాయ శాఖ సిఫారసును కోరుతుంది. దీనికి అనుగుణంగా తాజాగా గవాయ్.. సీనియారిటీ ప్రకారం జస్టిస్ సూర్యకాంత్ పేరును తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా కేంద్రానికి సిఫారసు చేశారు.

**నెల ముందే ప్రక్రియ :** సాధారణంగా సిజెఐ పదవీ విరమణకు నెల ముందే ఈ ప్రక్రియ ప్రారంభమవుతుంది. జస్టిస్ గవాయ్ తర్వాత జస్టిస్ సూర్యకాంత్ సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్నారు. ఆయనకే సిజెఐ గా అవకాశం దక్కనుంది.

### 15 నెలల పాటు పదవిలో జస్టిస్ సూర్యకాంత్

జస్టిస్ గవాయి తర్వాత సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు. ఆయనే భారత న్యాయవ్యవస్థకు తదుపరి అధిపతి అయ్యే క్యూలో మొదటి స్థానంలో ఉన్నారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును సిఫార్సు చేసి, దానికి ఆమోదం లభించిన తర్వాత ఆయన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియమితులైతే నవంబరు 24న ఆయన బాధ్యతలు చేపడతారు. ఆయన దాదాపు 15నెలల పాటు అంటే 2027 ఫిబ్రవరి 29 వరకూ సీజేఐగా కొనసాగుతారు.



## జస్టిస్ సూర్యకాంత్ గురించి...



జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10 హర్యానాలోని హిసార్ పట్టణంలో జన్మించారు. జస్టిస్ కాంత్ 1981లో హిసార్లో పాఠశాల విద్యను పూర్తి చేసి... హిసార్లోని ప్రభుత్వ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాల నుండి పట్టభద్రుడయ్యారు.. 1984లో రోహ్తక్లోని మహర్షి దయానంద్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయ పట్టా పొందారు. 2011లో కురుక్షేత్ర విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. ఎల్ఎల్ఎంలో ఆయన ఫస్ట్ క్లాస్ ఫస్ట్ సాధించారు.

జస్టిస్ కాంత్ 1984లో హిసార్ జిల్లా కోర్టులో తన న్యాయవాద వృత్తిని ప్రారంభించి... మరుసటి ఏడాదికి చండీగఢ్కు వెళ్లారు. అక్కడ ఆయన పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టులో న్యాయవాద వృత్తిని బలంగా కొనసాగించారు. రాజ్యాంగ, పౌర, సేవా చట్టాలలో బలమైన ప్రావీణ్యాన్ని సంపాదించుకున్నారు. ఆయన విశ్వవిద్యాలయాలు, కార్పొరేషన్లు, బోర్డులకు తరఫున కేసులలో పదునైన వాదనల వినిపించి తక్కువకాలంలో ఖ్యాతిని పొందారు.

2000 జూలైలో కేవలం 38 సంవత్సరాల వయసులో ఆయన హర్యానా అడ్వకేట్ జనరల్గా నియమితులయ్యారు. రాష్ట్ర చరిత్రలో ఆ పదవిని నిర్వహించిన అతి పిన్న వయస్కుడిగా నిలిచారు.

### న్యాయమూర్తిగా ప్రయాణం...

జస్టిస్ సూర్య కాంత్ 2004 జనవరిలో పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జనవరి 9న పంజాబ్ హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత వివిధ హైకోర్టులలో న్యాయమూర్తిగా విధులు నిర్వర్తించారు. 2004 అనంతరం 2018 అక్టోబరు 5న హిమాచల్ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి అందుకున్నారు. దీంతో పాటు 2024 నవంబరు 12 నుంచి సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్గా పనిచేస్తున్నారు. ప్రస్తుతము రాంచీ లోని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ స్టడీ అండ్ రీసెర్చ్ ఇన్ లా విజిటర్గా సేవలందిస్తున్నారు.

### సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా

ఆ తర్వాత జస్టిస్ సూర్యకాంత్ 2019 మేలో జస్టిస్ గవాయ్తో పాటే సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఈ నియామకంతో సూర్యకాంత్ హరియాణా నుంచి భారత్లో తొలి ప్రధాన న్యాయమూర్తిగా అవతరించబోతున్నారు. ఇది సీనియారిటీ ఆధారిత నియామక పద్ధతిని కొనసాగించడంలో కూడా ఒక ముఖ్యమైన ఘట్టం.



## సుదీర్ఘ అనుభవం, కీలక తీర్పులు



ఆయన 1,000కి పైగా తీర్పులు ఇచ్చి, రాజ్యాంగ, మానవహక్కులు, పరిపాలనా సమస్యలలో కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. గత ఆరు సంవత్సరాలలో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా స్టిస్ సూర్యకాంత్ 300కి పైగా తీర్పులను ఇచ్చారు. వాటిలో ఎక్కువగా సంక్లిష్టమైన రాజ్యాంగ, క్రిమినల్, పరిపాలనా సమస్యలకు సంబంధించిన కేసులు ఉన్నాయి. దాదాపు రెండు దశాబ్దాలపాటు న్యాయమూర్తిగా అనుభవం గడించారు. అధికరణ 370 రద్దు, వాక్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, స్త్రీ, పురుష సమానత్వం, వంటి అనేక కీలక అంశాలపై చారిత్రాత్మక తీర్పులు ఇచ్చారు. వలస పాలన కాలంనాటి రాజద్రోహం చట్టాన్ని సస్పెండ్ చేసిన ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ కూడా ఉన్నారు. ఈ చట్టాన్ని ప్రభుత్వం సమీక్షించే వరకు దీని కింద కొత్త కేసులను నమోదు చేయవద్దని ఆదేశించారు. పెగాసస్ స్పైవేర్ దర్యాప్తు, 2022లో ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో భద్రతా లోపం, రక్షణ సిబ్బందికి వన్ ర్యాంక్-వన్ పెన్షన్ పథకం వంటి కీలక కేసులను విచారించిన బెంచ్లలోనూ జస్టిస్ సూర్య కాంత్ ఉన్నారు.

బీహార్లో ఎన్నికల కమిషన్ నిర్వహించిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో ముసాయిదా ఓటర్ల జాబితాల నుంచి తొలగించిన 65 లక్షల పేర్లను, వివరాలను వెల్లడించాలని ఈసీని ఆదేశించారు.

ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను తీసుకొచ్చేందుకు ఈ ఆదేశాలిచ్చారు. బార్ అసోసియేషన్తో సహా అన్ని బార్ అసోసియేషన్లలోనూ మూడింట ఒక వంతు స్థానాలను మహిళలకు కేటాయించాలని ఆదేశించారు. రక్షణ దళాలకు వన్ ర్యాంక్-వన్ పెన్షన్ను సమర్థించారు. ఇది రాజ్యాంగ బద్ధంగా చెల్లుబాటయ్యేదేనని తెలిపారు. సాయుధ దళాల్లో పర్మనెంట్ కమిషన్లో సమానత్వం కావాలని మహిళా అధికారులు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపారు. 1967నాటి ఆలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం తీర్పును రద్దు చేసిన ఏడుగురు సభ్యుల ధర్మాసనంలో సూర్యకాంత్ కూడా ఉన్నారు. ఈ విశ్వవిద్యాలయానికి ఉన్న మైనారిటీ హోదాపై పునఃపరిశీలన చేసేందుకు ఈ తీర్పు బాటలు తెరిచింది. పెగాసస్ స్పైవేర్ కేసును విచారించిన ధర్మాసనంలో కూడా ఆయన ఉన్నారు. చట్ట వ్యతిరేక నిఘా ఆరోపణలపై దర్యాప్తు కోసం సైబర్ నిపుణులతో ఓ కమిటీని ఈ ధర్మాసనం ఏర్పాటు చేసింది. దేశ భద్రత ముసుగులో రాజ్యం స్వేచ్ఛగా వ్యవహరించజాలదని చెప్పింది.

సుప్రీంకోర్టులో జస్టిస్ సూర్యకాంత్ పలు చారిత్రాత్మక తీర్పులు ఇచ్చినరాజ్యాంగ ధర్మాసనాలలో భాగంగా ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దు కేసు, సెక్షన్ 6ఏ పౌరసత్వ చట్టం తీర్పు ఇచ్చిన ధర్మాసనాల్లో ఆయన భాగం. సీబీఐ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్కు జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసం బెయిల్ మంజూరు చేసింది.

# ప్రపంచ విజేత సుజీత్ కల్కాల్





గత ఏడాది పారిస్ ఒలింపిక్స్కు అర్హత సాధించేందుకు జోర్డాన్లోని అమ్మాన్లో వరల్డ్ రెజ్లింగ్ ఒలింపిక్ క్వాలిఫికేషన్ టోర్నమెంట్ (ఆసియా) జరుగుతోంది. భారత్లో జరిగిన సెలక్షన్ ట్రయల్స్లో గెలిచిన తర్వాత సుజీత్ కల్కాల్ ఇక్కడ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. అయితే అనూహ్య వరదలు దుబాయ్ నుంచి ముంచెత్తడంతో అక్కడి నుంచి విమానంలో అతను సరైన సమయానికి అమ్మాన్ చేరలేకపోయాడు. దాంతో సుజీత్ తీవ్రమైన పోటీ ఉండే వరల్డ్ క్వాలిఫయర్స్లో తలపడాల్సి వచ్చింది. ఇస్తాంబుల్లో జరిగిన ఈ టోర్నీ లో ఈ ఈవెంట్ ఆరంభంలో సత్తా చాటిన సుజీత్ సెమీఫైనల్కు అర్హత సాధించాడు. మరొక్క విజయం సాధిస్తే చాలు పారిస్ ఒలింపిక్స్ టికెట్ ఖాయమయ్యేది. కానీ తర్వాతి రెండు బౌట్లలో ఓటమిపాలై అతను ఆ అవకాశాన్ని కోల్పోయాడు. రెండో బౌట్లోనైతే వరల్డ్ చాంపియన్ జైన్ రూథర్ఫోర్డ్తో హెూరాహెూరీగా తలపడి 2-2తో నిలిచాడు. అయితే చివరి పట్టు (క్రయిటీరియా) ప్రత్యర్థిది కావడంతో సుజీత్ ఓటమి నమోదైంది. అయితే సుజీత్ నిరాశ చెందలేదు. ఆ పరాజయం తన కర్తవ్యాన్ని గుర్తు చేస్తుందని, పరాజయాన్నే స్ఫూర్తిగా తీసుకుంటానంటూ నాటి పరాజయం ఫొటోను అతను తన ఫోన్ వాల్పేపర్గా పెట్టుకున్నాడు. ఎప్పుడు దానిని చూసినా ఇంకా సాధించాలనే ప్రేరణ తనకు దక్కుతుందని సుజీత్ చెబుతాడు. 'నేను ఓడినా సరే ఈ రెండు మ్యాచ్లకు నా కెరీర్లో ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ పరాజయాలతో నేను ఎంతో నేర్చుకున్నాను' అని సుజీత్ తెలిపాడు.

**సంపూర్ణ ఆధిపత్యం...**

ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని ఎంత వేగంగా తాను పైకి లేవగలనో సుజీత్ ఇటీవలే నిరూపించాడు. గత నెలలో క్రొయేషియాలో జరిగిన ప్రపంచ సీనియర్ రెజ్లింగ్ చాంపియన్షిప్లో సుజీత్ పతకమే లక్ష్యంగా బరిలోకి దిగాడు. క్వార్టర్ ఫైనల్లో 5-6తో ఇరాన్ రెజ్లర్ రెహమాన్ మూసా అమూజాద?లీలి చేతిలో పోరాడి ఓడిపోయాడు. సుజీత్పై నెగ్గిన రెహమాన్ మూసా చివరకు ప్రపంచ చాంపియన్గా నిలిచాడు. రెహమాన్ ఫైనల్కు చేరుకోవడంతో సుజీత్కు 'రెపిచాజ్' రూపంలో కాంస్య పతకం సాధించే అవకాశం లభించింది.
అయితే 'రెపిచాజ్' తొలి రౌండ్లో సుజీత్ 5-7తో రియల్ మార్షల్ రే వుడ్స్ (అమెరికా) చేతిలో ఓడిపోయి పతకానికి దూరమైపోయాడు. కానీ ఈ మెగా ఈవెంట్లో తాను చేసిన తప్పిదాలను సమీక్షించుకొని ప్రపంచ అండర్-23 చాంపియన్షిప్ పోటీలకు సిద్ధమయ్యాడు. సుజీత్ పకడ్బందీ సన్నాహాలు సత్ఫలితాలు ఇచ్చాయి. సెర్బియాలోని నోవిసాద్లో సోమవారం ముగిసిన ప్రపంచ అండర్-23 చాంపియన్షిప్లో సుజీత్ విశ్వవిజేతగా అవతరించాడు. తన కెరీర్లో తొలిసారి ప్రపంచ టైటిల్ను సాధించాడు. స్వర్ణ పతకం సాధించే క్రమంలో సుజీత్... క్వార్టర్ ఫైనల్లో రెండుసార్లు అండర్-23 వరల్డ్ చాంపియన్ బషీర్ మగోమెదోవ్ (రష్యా)పై 4-2తో... సెమీఫైనల్లో ప్రపంచ మాజీ జూనియర్ చాంపియన్ యుటో నిషియుచి (జపాన్)పై 3-2తో గెలుపొందాడు. నిషియుచితో జరిగిన బౌట్లో సుజీత్ చివరి సెకను వరకు ఓటమి అంగీకరించకూడదనే తత్వం విజయాన్ని అందించింది. బౌట్ ముగియడానికి 7 సెకన్లు మాత్రమే ఉన్నదశలో సుజీత్ 1-2తో వెనుకబడి పరాజయం అంచుల్లో నిలిచాడు. కానీ ఈ 7 సెకన్లలో సుజీత్ తన బలాన్నంతా కూడదీసుకున్నాడు. నిషియుచిని కింద పడేసి రెండు పాయింట్లు సాధించాడు. చివరకు 3-2తో నెగ్గిన సుజీత్ ఫైనల్ బెర్త్ను ఖరారు చేసుకున్నాడు. గత నెలలో జరిగిన సీనియర్ ప్రపంచ చాంపియన్షిప్లో కాంస్య పతకం నెగ్గిన ఉమిద్జాన్ జలోలోవ్ (ఉజ్బెకిస్తాన్)తో సుజీత్ ఫైనల్ బౌట్కు సిద్ధమయ్యాడు. సూపర్ ఫామ్లో ఉన్న జలోలోవ్పై సుజీత్ నమ్మశక్యంకాని రీతిలో 10-0తో బ్రహ్మాండ విజయాన్ని సాధించాడు. సుజీత్ డిఫెన్స్ను ఎలా ఛేదించాలో తెలుసుకునేలోపే జలోలోవ్ పది పాయింట్లు సమర్పించుకొని ఓటమిని మూటగట్టుకున్నాడు.

**2 పాయింట్లే కోల్పోయి...**

ఈ రెండు మెగా ఈవెంట్లకు ముందు సుజీత్ జులైలో బుడాపెస్ట్లో జరిగిన యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ర్యాంకింగ్ సిరీస్లో స్వర్ణం సాధించి సత్తా చాటాడు. ఇదేమీ సాధారణ విజయం కాదని అతను ఓడించిన ఆటగాళ్లను చూస్తే అర్థమవుతుంది. ఒలింపిక్ కాంస్యపతక విజేత ఇస్లామ్ దుదేవ్, రెండు సార్లు ఒలింపిక్స్ ఆడిన వాజ్గన్ తెవన్యమ్, నాలుగు సార్లు యూరోపియన్ మెడలిస్ట్ అలీ రహీమ్జాదేలపై సుజీత్ విజయం సాధించాడు.
ఈ టోర్నీలో నాలుగు బౌట్లలో కలిపి 33 పాయింట్లు సాధించిన అతను 2 పాయింట్లు మాత్రమే కోల్పోయి ఆధిపత్యం ప్రదర్శించాడు. ఈ ప్రదర్శనతో భవిష్యత్లో సుజీత్ అద్భుతాలు చేయగలడని అంచనాలు మరింత పెరిగాయి. ఓవరాల్గా ఈ ఏడాది ఐదు టోర్నీల్లో పోటీపడ్డ సుజీత్ 3 పతకాలు సాధించాడు. 21 బౌట్లలో పోటీపడ్డ సుజీత్ 17లో గెలుపొంది, 4లో ఓడిపోయాడు. 169 పాయింట్లు స్కోరు చేసి, ప్రత్యర్థులకు 37 పాయింట్లు మాత్రమే సమర్పించుకున్నాడు.

**భిన్నమైన శైలితో విజయాలు...**

సాధారణంగా ప్రత్యర్థిని అలసిపోయేలా చేసి ఆపై పైచేయి సాధించడం భారత రెజ్లర్ల శైలి. అంటే ఆరంభంలో వెనుకబడినా ఆ తర్వాత కోలుకొని పట్టు బిగిస్తారు. అయితే సుజీత్ శైలి దీనికి పూర్తిగా భిన్నం. సాధ్యమైనంత త్వరగా ఆటను ముగించడమే లక్ష్యంగా అతను బరిలోకి దిగుతాడు. సరిగ్గా చెప్పాలంటే టెక్నిక్పైనే అతను ఎక్కువగా దృష్టి పెట్టాడు. ఇతర ఆటగాళ్లతో పోలిస్తే సుజీత్ను టెక్నికల్ రెజ్లర్గా అంతా పిలుస్తారు. ఒలింపిక్స్ క్వాలిఫయింగ్లో ఓడిపోవడం ఒక రకంగా తనకు మేలు చేసిందని అతను అన్నాడు. అత్యున్నత స్థాయిలో ఆడేటప్పుడు లోపాలు ఎలా సరి చేసుకోవాలో తనకు అర్థమైందని, మ్యాట్ ట్రైనింగ్ తో పాటు స్ట్రెంత్ ట్రైనింగ్పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సుజీత్ చెప్పాడు. ఈ ఏడాది ప్రపంచ సీనియర్ చాంపియన్షిప్లో పతకం చేజారినా... తన అసలు లక్ష్యం మాత్రం 2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్లో పతకం సాధించడమేనని తెలిపాడు.

**ఇంజినీరింగ్ను కాదని రెజ్లింగ్కు...**

ప్రస్తుతం భారత పురుషుల రెజ్లింగ్ ఫ్రీస్టయిల్ విభాగంలో సుజీత్ అగ్రశ్రేణి ఆటగాడిగా ఎదిగాడు. నిజానికి అతను ఆటలో చాలా ఆలస్యంగా వచ్చాడు. గత ఐదేళ్ల నుంచే పూర్తి స్థాయిలో రెజ్లింగ్పై దృష్టి పెట్టాడు. హరియాణాలోని భివాని సమీప గ్రామం ఇమ్లోటా అతని స్వస్థలం. అతని తండ్రి దయానంద్ రెజ్లింగ్లో మాజీ చాంపియన్ కావడంతోపాటు 2005 వరల్డ్ చాంపియన్షిప్లో గ్రీకో రోమన్ విభాగంలో పోటీ పడ్డాడు. అయితే మొదటి నుంచీ సుజీత్ చదువులో బాగా చురుగ్గా ఉండేవాడు.
ఇంటర్మీడియట్లో 90 శాతానికి పైగా మార్కులు సాధించాడు. దాంతో తండ్రి కూడా చదువుపైనే దృష్టి పెట్టమని చెప్పాడు. కానీ ఈ కుర్రాడు నేను రెండూ చేయగలనంటూ అటు చదువు, ఇటు రెజ్లింగ్ కొనసాగించే ప్రయత్నం చేశాడు. సహజంగానే రెండింటిపై దృష్టి పెట్టలేకపోయాడు. చదువులో మంచి మార్కులు రాగా ... రెజ్లింగ్ అండర్-17, అండర్-19 స్థాయిల్లోనూ ఎలాంటి ఫలితాలు రాలేదు. 'నేను ఇంజినీరింగ్ వైపు వెళ్లాలనే ఆలోచనతోనే ఉన్నాను. జేఈఈ ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతూ మాక్ టెస్టులకు కూడా హాజరయ్యాను. అప్పుడు నాన్న స్పష్టంగా చెప్పారు. రెండూ సాధ్యం కాదని, ఏదో ఒకదాన్ని ఎంచుకోవాలని అన్నారు. చాలా ఆలోచించిన తర్వాత రెజ్లింగ్ వైపు మళ్లాను. నాకు ఈ ఆట అంటే చాలా ఇష్టం. సుశీల్ కుమార్, బజరంగ్ పూనియా ఆట చూస్తూ పెరిగాను దేశానికి ప్రాతినిధ్యం వహించడం గొప్ప విషయంగా భావించా' అని సుజీత్ చెప్పాడు. దాంతో మరింత మెరుగైన శిక్షణ కోసం సోనీపథ్ చేరిన అతను కుల్దీప్ సింగ్ కోచింగ్లో రాటుదేలాడు. 2021లో ఇక్కడికి వచ్చిన సుజీత్ నాలుగేళ్లలో భారత అత్యుత్తమ రెజ్లర్లలో ఒకడిగా ఎదిగాడు. 2022లో తొలిసారి సీనియర్ నేషనల్స్లో పాల్గొన్న అనంతరం అతను వేగంగా దూసుకుపోయాడు. గత ఏడాది అండర్-23 ప్రపంచ రెజ్లింగ్ చాంపియన్షిప్లో 70 కేజీల్లో పోటీపడి కాంస్య పతకాన్ని నెగ్గిన సుజీత్... ఆసియా అండర్-23 రెండుసార్లు విజేతగా నిలిచాడు.



# టైటాన్స్ సెమీ ఫైనల్ జోరు



ప్రోకబడ్డీ లీగ్-2025లో తెలుగు టైటాన్స్ అద్భుత ప్రయాణం కొనసాగుతోంది. మంగళవారం ఢిల్లీ వేదికగా జరిగిన ఎలిమినేటర్ 3లో పాట్నా పైరేట్స్ను 46-39 తేడాతో చిత్తు చేసిన టైటాన్స్.. క్వాలిఫయర్-2 పోరుకు అర్హత సాధించింది. బుధవారం జరగనున్న క్వాలిఫయర్-2లో పుణేరి పల్టన్తో టైటాన్స్ అమీతుమీ తెల్చుకోనుంది. కాగా తొమ్మిదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత టైటాన్స్ ప్లేఆఫ్స్కు అర్హత సాధించడంలో ఆ జట్టు హెడ్ కోచ్ కృష్ణన్ కుమార్ హుడా కీలక పాత్ర. ఈ ఏడాది సీజన్లో కృష్ణన్ కుమార్ పర్యవేక్షణలో టైటాన్స్ సంచలన ప్రదర్శన కనబరిచింది. లీగ్ దశలో వరుసగా ఐదు మ్యాచ్లలో విజయం సాధించిన తెలుగు టైటాన్స్.. ఇప్పుడు నాకౌట్స్లోనూ అదే జోరును కనబరుస్తోంది. మినీ-క్వాలిఫైయర్లో బెంగళూరును చిత్తు చేసిన టైటాన్స్.. ఎలిమినేటర్-3లో మూడుసార్లు ఛాంపియన్ అయిన పట్నా పైరేట్స్పై ఘన విజయం సాధించింది.

**కన్నీరు పెట్టుకున్న కృష్ణన్‌ఆకుమార్ :** కాగా ఎలిమినేటర్-3లో పాట్నాపై విజయం అనంతరం టైటాన్స్ హెడ్ కోచ్ కృష్ణన్ కుమార్ భావోద్వేగానికి లోనయ్యాడు. అధికారిక బ్రాడ్ క్రాస్టర్ స్టార్ స్పోర్ట్స్తో కృష్ణన్ మాట్లాడుతూ కన్నీటి పర్యంతమయ్యాడు."ఈ ఏడాది సీజన్లో మా జట్టు అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తోంది. తొమ్మిది సీజన్ల తర్వాత ప్లేఆఫ్స్కు అర్హత సాధించాము. ఇప్పుడు సెమీఫైనల్(క్వాలిఫయర్-2) ఆడేందుకు సిద్ధమయ్యాము. ఇది మాకు దూ-ఆర్-డై మ్యాచ్. ఈ మ్యాచ్లో ఎలాగైనా గెలిచి ఫైనల్ పోరుకు అర్హత సాధించేందుకు ప్రయత్నిస్తాము. తెలుగు టైటాన్స్ ఇక్కడ వరకు వస్తుందని ఎవరూ ఊహించి ఉండరు. గతంలో మమ్మల్ని ప్రతీ జట్టు తేలికగా తీసుకునేది. రెండు పాయింట్లు సులువగా సాధించవచ్చు అని అనుకునేవాళ్లు. కానీ ఇప్పుడు ప్రతి జట్టు మమ్మల్ని చూసి భయపడుతోంది" అని హుడా పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఇది చూసిన టైటాన్స్ అభిమానులు బాధ పడొద్దు సార్.. ఈసారి కప్ మనదే అంటూ కామెంట్స్ పెడుతున్నారు. కాగా పీఎకేఎల్ చరిత్రలో టైటాన్స్ క్వాలిఫైయర్ మ్యాచ్ ఆడనుండడం ఇదే తొలిసారి.

# భారత్‌లో ప్రపంచ బాక్సింగ్ కప్



ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్ టోర్నమెంట్కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. నవంబర్ 14 నుంచి 21 వరకు గ్రేటర్ నోయిడాలోని షహీద్ విజయ్ సింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్లో ఈ మెగా ఈవెంట్ జరగనుంది. మొత్తం 18 దేశాల నుంచి 140 మందికి పైగా అగ్రశ్రేణి బాక్సర్లు ఈ టోర్నమెంట్లో పాల్గొననున్నారు. వీరిలో ముగ్గురు ఒలింపిక్ పతక విజేతలు కూడా ఉండటం విశేషం. ఈ టోర్నమెంట్లో 20 మంది (10 మంది పురుషులు, 10 మంది మహిళలు)తో కూడిన బలమైన జట్టుతో భారత్ బరిలోకి దిగుతోంది. మాజీ ప్రపంచ చాంపియన్ నిఖత్ జరీన్ (51 కేజీలు), ప్రస్తుత ప్రపంచ చాంపియన్లు జైస్మీన్ లంబోరియా (57 కేజీలు), మీనాక్షి (48 కేజీలు), రెండుసార్లు ఆసియా చాంపియన్ పూజా రాణి (80 కేజీలు) తదితర స్టార్ బాక్సర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటారు. పురుషుల విభాగంలో ఈ సీజన్ ప్రపంచ కప్ టోర్నీల్లో పతకాలు సాధించిన హితేశ్ (70 కేజీలు), అభినాశ్ జమ్వాల్ (65 కేజీలు) మరోసారి మెరిపించడానికి సిద్ధమవుతున్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ బాక్సర్లు స్వదేశంలో పోటీ పడనుండటం మన దేశ బాక్సర్లకు తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ఒక అద్భుతమైన అవకాశమని భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్ఐ) అధ్యక్షుడు అజయ్ సింగ్ పేర్కొన్నారు.

**భారత పురుషుల జట్టు:** జాదూమణి సింగ్ (48 కేజీలు), పవన్ (55 కేజీలు), సచిన్ (60 కేజీలు), అభినాశ్ జమ్వాల్ (65 కేజీలు), హితేశ్ (70 కేజీలు), సుమిత్ (75 కేజీలు), లక్ష్య చహర్ (80 కేజీలు), జుగ్నూ (85 కేజీలు), నవీన్ కుమార్ (90 కేజీలు), నరేందర్ (ప్లస్ 90 కేజీలు).

భారత మహిళల జట్టు: మీనాక్షి (48 కేజీలు), నిఖత్ జరీన్ (51 కేజీలు), ప్రీతి (54 కేజీలు), జైస్మీన్ లంబోరియా (57 కేజీలు), పర్వీన్ హుడా (60 కేజీలు), నీరజ్ ఫొగాట్ (65 కేజీలు), అరుంధతి చౌధరీ (70 కేజీలు), స్వీటీ బూరా (75 కేజీలు), పూజా రాణి (80 కేజీలు), నుపుర్ (ప్లస్ 80 కేజీలు).

# రోహిత్‌శర్మ నెంబర్ 1 బ్యాట్స్‌మన్




భారత ఓపెనర్ రోహిత్ శర్మ తన కెరీర్లో తొలిసారిగా వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్లో అగ్రస్థానాన్ని చేరుకున్నాడు. 38 ఏళ్ల వయసులో ఐసీసీ ర్యాంకింగ్స్లో నెంబర్ 1 స్థానాన్ని దక్కించుకున్నాడు. సిడ్నీలో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మూడో/చివరి వన్డేలో సెంచరీ చేసిన రోహిత్ శర్మ రెండు స్థానాలు ఎగబాకి అగ్రస్థానానికి చేరుకున్నాడు. మూడు వన్డేల సిరీస్లో ఒక సెంచరీ, హాఫ్ సెంచరీ చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు సొంతం చేసుకున్నాడు. ఆ సిరీస్లో రోహిత్ శర్మ ప్రదర్శనకు ఐసీసీ ర్యాంకుల్లో ఫలితం కనిపించింది. ఇప్పటి వరకు నెంబర్ వన్గా ఉన్న శుభ్మన్ గిల్ రెండు స్థానాలు దిగజారి మూడోస్థానానికి పడిపోయాడు. గత దశాబ్ద కాలంలో ఎక్కువ కాలం రోహిత్ శర్మ టాప్ 10లో నిలిచాడు. ప్రస్తుతం రోహిత్ శర్మ 781 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, ఆఫ్ఘనిస్థాన్ ఆటగాడు ఇబ్రహీం జాద్రాన్ 764 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. శుభ్మన్ గిల్ (745 పాయింట్లు), బాబర్ అజామ్ (739), విరాట్ కోహ్లీ (725) వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు. మూడో వన్డేలో విరాట్ కోహ్లీ అర్ధ సెంచరీ చేసినప్పటికీ, అంతకుముందు రెండు మ్యాచ్లలో డకౌట్ అయ్యాడు. ఈ కారణంగా అతను ఒక స్థానం పడిపోయాడని క్రీడా విశ్లేషకులు చెబుతున్నారు. శ్రేయస్ అయ్యర్ (700) టాప్ 10లో కొనసాగుతున్నాడు.

# సూర్యకుమార్ యాదవ్ కొత్త రికార్డు!

## ఫాస్టెస్ట్ 150 సిక్సర్లు



టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్టు హెూదా ఉన్న జట్ల తరఫున అత్యంత వేగంగా 150 సిక్సర్లు బాదిన తొలి క్రికెటర్గా ప్రపంచ రికార్డు సాధించాడు. ముంబైకి చెందిన 35 ఏళ్ల సూర్యకుమార్ ఆలస్యంగానే టీమిండియాలో ఎంట్రీ ఇచ్చాడు. ఇంగ్లండ్తో స్వదేశంలో టీ20 సిరీస్ సందర్భంగా భారత్ తరఫున 2021లో అంతర్జాతీయ క్రికెట్లో అడుగుపెట్టిన సూర్యకుమార్ యాదవ్.. ఆ తర్వాత వన్డే, టెస్టుల్లోనూ అరంగేట్రం చేశాడు. అయితే, ఈ రెండు ఫార్మాట్లలోనూ సత్తా చాటలేక చతికిల పడ్డ సూర్య.. తనకు కలిసి వచ్చిన టీ20 క్రికెట్లో మాత్రం వరల్డ్ నంబర్ వన్ బ్యాటర్గా ఎదిగాడు.

**వరుస విజయాలు** :ఈ క్రమంలో గతేడాది ఏకంగా టీమిండియా టీ20 కెప్టెన్గా పగ్గాలు చేపట్టిన సూర్య.. వరుస విజయాలు సాధించాడు. ఇటీవలే ఆసియా టీ20 కప్-2025లో భారత్ను చాంపియన్గా నిలిపాడు. కానీ బ్యాటర్గా మాత్రం విఫలం కావడం విమర్శలకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా పర్యటనలో సత్తా చాటాలని పట్టుదలగా ఉన్న సూర్య.. తొలి టీ20లో ధనాధన్ ఇన్నింగ్స్తో అలరించాడు. కాన్బెర్రా వేదికగా టాస్ గెలిచిన ఆసీస్.. భారత్ను తొలుత బ్యాటింగ్కు ఆహ్వానించింది.

**వర్షం వల్ల మ్యాచ్ రద్దు**

ఈ క్రమంలో ఓపెనర్ అభిషేక్ శర్మ (14 బంతుల్లో 19) వేగంగా ఆడే ప్రయత్నంలోనే.. నాథన్ ఎల్లిస్ బౌలింగ్లో టిమ్ డేవిడ్కు క్యాచ్ ఇచ్చి తొలి వికెట్గా పెవిలియన్ చేరాడు. అతడి స్థానంలో వన్డౌన్లో వచ్చిన సూర్య.. మరో ఓపెనర్ శుబ్మన్ గిల్ (%వాప్త్రబఎఖుఅ +అశ్రీశ్రీ%)తో కలిసి దంచికొట్టాడు. అయితే, వర్షం వల్ల ఈ మ్యాచ్ అర్ధంతరంగా ముగిసిపోయింది. అప్పటికి.. 9.4 ఓవర్ల ఆట సాగగా.. వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది టీమిండియా. గిల్ 20 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 37 పరుగులు చేయగా.. సూర్యకుమార్ 24 బంతుల్లో 39 పరుగులు సాధించాడు. అతడి ఇన్నింగ్స్లో మూడు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి.

205 సిక్సర్లతో టాప్లో రోహిత్

ఇక ఈ మ్యాచ్ సందర్భంగా సూర్య అంతర్జాతీయ టీ20 ఫార్మాట్లో 150 సిక్సర్ల క్లబ్లో చేరాడు. తద్వారా ఐసీసీ ఫుల్ మెంబర్ల (టెస్టు హెూదా) ఈ జాబితాలో టీమిండియా దిగ్గజ కెప్టెన్ రోహిత్ శర్మ 205 సిక్సర్లతో టాప్లో ఉండగా.. సూర్య ఐదో స్థానంలో నిలిచాడు. అయితే, అత్యంత తక్కువ ఇన్నింగ్స్లోనే అంటే.. 86వ ఇన్నింగ్స్లోనే 150 సిక్సర్లు పూర్తి చేసుకున్నాడు సూర్య. తద్వారా ఐసీసీ ఫుల్ మెంబర్ల (టెస్టు హెూదా) జట్ల తరఫున ఫాస్టెస్ట్ 150 సిక్సెస్ సాధించిన తొలి క్రికెటర్గా నిలిచాడు. ఇక అసోసియేట్ దేశమైన యూఏఈ తరఫున ముహమ్మద్ వసీం 66 ఇన్నింగ్స్లోనే ఈ ఘనత సాధించడం విశేషం.

అంతర్జాతీయ టీ20 ఫార్మాట్లో అత్యధిక సిక్సర్లు బాదిన టాప్-5 క్రికెటర్లు

రోహిత్ శర్మ (ఇండియా)- 159 మ్యాచ్లలో 205 సిక్సర్లు
ముహమ్మద్ వసీం (యూఏఈ)- 91 మ్యాచ్లలో 187 సిక్సర్లు
మార్టిన్ గప్టిల్ (న్యూజిలాండ్)- 122 మ్యాచ్లలో 173 సిక్సర్లు
జోస్ బట్లర్ (ఇంగ్లండ్)- 144 మ్యాచ్లలో 172 సిక్సర్లు
సూర్యకుమార్ యాదవ్ (ఇండియా)- 91 మ్యాచ్లలో 150 సిక్సర్లులి.

# మాస్ అంశాలతో కూడిన 'మాస్ జాతర'



మాస్ మహారాజా రవితేజ 75వ చిత్రం 'మాస్ జాతర'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. తెలుగులో ఎన్నో విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన భాను భోగవరపు ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రవితేజ, శ్రీలీల, నవీన్ చంద్ర ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. అక్టోబర్ 31వ తేదీ సాయంత్రం ప్రత్యేక ప్రదర్శనలతో థియేటర్లలో అడుగుపెట్టనున్న 'మాస్ జాతర' చిత్రం కోసం మాస్ మహారాజా అభిమానులతో పాటు తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు అన్ని వర్గాల ప్రేక్షకుల మెప్పు పొంది.. భారీ అంచనాలు నెలకొల్పాయి. మంగళవారం సాయంత్రం జరిగిన ప్రీ రిలీజ్ వేడుక అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఆ ఉత్సాహాన్ని రెట్టింపు చేసేలా తాజాగా మీడియాతో ముచ్చటించిన దర్శకుడు భాను భోగవరపు, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**మాస్ జాతర ఎలా ఉండబోతుంది? ఏమైనా ప్రత్యేకతలు ఉన్నాయా?**

ఇందులో మాస్ అంశాలు ఉంటాయి. అదే సమయంలో ఒక కొత్త పాయింట్ కూడా ఉంటుంది. రైల్వే పోలీస్ నేపథ్యంలో ఈ కథ జరుగుతుంది. ఆ నేపథ్యంలో జరిగే క్రైమ్ కొత్తగా ఉంటుంది. సన్నివేశాలు కూడా కొత్తగా ఉంటాయి. 'మాస్ జాతర' అనే టైటిల్ రవితేజ గారే చెప్పారు. కథ విన్న తర్వాత వినోదంతో పాటు అన్ని అంశాలు బాగున్నాయి అంటూ ఆయన ఈ టైటిల్ సూచించారు. ఆ టైటిల్ తర్వాత నాపై బాధ్యత మరింత పెరిగింది. మాస్ అంశాలు మరిన్ని జోడించాను. థియేటర్ లో ప్రేక్షకులు కొన్ని సర్ ప్రైజ్‌లు చూడబోతున్నారు.

**ఏదైనా ప్రేరణతో ఈ రైల్వే పోలీస్ కథను రాసుకున్నారా?**

ఇది కల్పిత కథే. అయితే ఈ కథ కోసం ఎంతో రీసెర్చ్ చేశాను. పలువురు రైల్వే పోలీస్ అధికారులను కలిసి వారి అధికారాల గురించి, వారు ఎదుర్కొన్న సంఘటల గురించి తెలుసుకున్నాను. వాటి స్ఫూర్తితో ఈ కథకు తగ్గట్టుగా కొన్ని సన్నివేశాలు రాసుకోవడం జరిగింది.

**రవితేజ 75వ చిత్రానికి దర్శకత్వం వహించడం ఎలా అనిపించింది?**

ఇది రవితేజ గారి 75వ చిత్రమని మాకు ముందు తెలియదు. రవితేజ గారికి కథ నచ్చి, సినిమా ఓకే అయిన తర్వాత.. అప్పుడు లెక్కేస్తే 75వ సినిమా అని తెలిసింది. కథ బాగుంది, ఈ నెంబర్ల గురించి ఆలోచించకుండా ప్రశాంతంగా సినిమా చేయమని రవితేజ గారు నన్ను ఎంతో ప్రోత్సహించారు.

**శ్రీలీల పాత్ర గురించి ఏం చెబుతారు ?**

ఇందులో తులసి పాత్ర కోసం వేరే ఏ హీరోయిన్ పేరు మేము అనుకోలేదు. కథ రాస్తున్నప్పుడు నేను, కథ వింటున్నప్పుడు హీరో గారు, నిర్మాతలు మాకు తెలియకుండానే.. హీరోయిన్ శ్రీలీల గారు అని అనుకున్నాం. ధమాకా జోడి కాబట్టి శ్రీలీల గారిని తీసుకోవాలనే ఆలోచన మాకు లేదు. తులసి పాత్ర అనగానే మా అందరికీ శ్రీలీల గుర్తుకొచ్చారు. ఆమె పాత్రకు సినిమాలో ఎంతో ప్రాధాన్యముంది. గత చిత్రాలతో పోలిస్తే ఇందులో శ్రీలీల గారు కొత్తగా కనిపిస్తారు. గ్యాంగ్ లీడర్ లో చిరంజీవి గారు-విజయశాంతి గారి మధ్య సన్నివేశాలు ఎలాగైతే కామెడీ టచ్ తో మాసీగా ఉంటాయో.. ఇందులో రవితేజ గారు-శ్రీలీల గారి మధ్య సన్నివేశాలు అలా ఉంటాయి.

# అన్ని జోన్లతో కలిపిన హాలీవుడ్ "Predator: Badlands"

హాలీవుడ్ యాక్షన్ ప్రపంచాన్ని షేక్ చేయడానికి "ప్రెడేటర్: బ్యాడ్‌లాండ్స్" సిద్ధమైంది. దర్శకుడు డాన్ ట్రాచెన్‌బర్గ్ నుంచి వస్తున్న ఈ సినిమా అంచనాలకు మించి ఉందని ఫస్ట్ స్క్రీనింగ్ రిపోర్ట్స్ తెలియజేస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ చిత్రం ఒక సూపర్ హార్ట్ టచింగ్ ఎంటర్టైనింగ్, యాక్షన్ అడ్వెంచర్ అని రిపోర్టులు చెబుతున్నాయి. 'Badlands కేవలం రక్తపాతం, వేట గురించి మాత్రమే కాకుండా యాక్షన్, సై-ఫై, మానవ సంబంధాలతో కూడిన ఒక మాస్టర్‌పీస్ అని క్రిటిక్స్ కొనియాడు తున్నారు. "All killer, no filler – ఇది ఫన్, ఎమోషన్ నిండిన గెలాక్సీ రోడ్ మూవీ" అని రివ్యూలు దూసుకుపో తున్నాయి.



ట్రాచెన్‌బర్గ్ ఈసారి ప్రెడేటర్ యూనివర్స్‌ను మునుపెన్నడూ లేని విధంగా విస్తరించారు. కేవలం సర్వైవల్ గేమ్‌కు పరిమితం కాకుండా, ప్రెడేటర్ హంట్ వెనుక ఉన్న లెజెండ్, యాట్జుజా కల్చర్, వారి కోడ్ ఆఫ్ హానర్ లాంటి లోతైన కథాంశాలను డీల్ చేయడం ఫ్యాన్స్‌కు కొత్త అనుభూతిని ఇస్తోంది. ఈ విస్తృత కథనం సిరీస్‌కు కొత్త జీవితాన్ని ఇచ్చింది. ఇక డిమిట్రియస్ షస్టర్-కొలోమాటాంగి %ం% ఎల్లె ఫ్యానింగ్ జోడీ తెరపై అద్భుతమైన కెమిస్ట్రీని పండించనుంది. ఏలియన్ హంట్ ఉద్రిక్తత మధ్యలో కూడా వారి మధ్య కనిపించే మానవత్వం, ఫ్రెండ్‌షిప్, హ్యూమర్ సినిమాకు సరికొత్త ఫీల్‌ను తెచ్చి, ప్రేక్షకుల హృదయాలను హత్తుకునేలా చేస్తుందని రివ్యూల్లో హైలైట్ అవుతోంది. ఈ అసాధారణమైన బజ్ మధ్య "Predator: Badlands" భారతీయ అభిమానుల కోసం నవంబర్ 7, 2025న థియేటర్స్‌లోకి అడుగుపెట్టబోతోంది. ఈ సినిమా ఇంగ్లీష్, హిందీ, తెలుగు, తమిళం భాషల్లో విడుదల కావడం భారత ప్రేక్షకులకు ఒక శుభవార్త. డాన్ ట్రాచెన్‌బర్గ్ సృష్టించిన ఈ "ఎమోషనల్ అడ్వెంచర్ హంట్" బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సునామీ సృష్టిస్తుందో చూడాలంటే నవంబర్ 7 వరకు వేచి చూడాల్సిందే.

# 'చైనా పీస్' నుంచి ఇదేంటో జేమ్స్ బాండ్ సాంగ్



నిహాల్ కోధాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాధ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా 'చైనా పీస్'. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్ లో తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ ని క్రియేట్ చేసింది. యూనిక్ కాన్సెప్ట్, ప్రెజెంటేషన్, యాక్షన్, థ్రిల్ ,హ్యూమర్ ఎలిమెంట్స్ తో టీజర్ సినిమా పై అంచనాలు పెంచింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి ఇదేంటో జేమ్స్ బాండ్ సాంగ్ రిలీజ్ చేశారు. కార్తీక్ రోడ్రిగ్జ్ ఈ సాంగ్ ని ఎనర్జిటిక్ గా కంపోజ్ చేశారు. స్ఫూర్తి జితేందర్, హారిక నారాయణ్ వోకల్స్ ఆకట్టుకున్నాయి. దినేష్ కాకర్ల లిరిక్స్ కాన్సెప్ట్‌ని చాలా ఫన్ ఫుల్‌గా ప్రజెంట్ చేశాయి. ఈ చిత్రానికి సురేష్ రగుతు కెమరామ్యాన్. మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# రజినీకాంత్, అమితాబ్ లానే రవితేజ - హీరో సూర్య



మాస్ మహారాజా రవితేజ అభిమానులతో పాటు తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'మాస్ జాతర'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. తెలుగులో ఎన్నో విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన భాను భోగవరపు ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రవితేజ, శ్రీలీల, నవీన్ చంద్ర ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ప్రముఖ కథానాయకుడు సూర్య మాట్లాడుతూ.. "రవితేజ అభిమానులను, నా అభిమానులను ఇలా చూడటం ఆనందంగా ఉంది. అభిమానుల మధ్యలో జరిగే ఇలాంటి వేడుకకు హాజరవ్వడం నాకిష్టం. నన్ను ఆహ్వానించిన నాగవంశీ గారికి కృత్షతలు. రవితేజ గారితో నాది 20 ఏళ్ళ అనుబంధం. ఒక ఫ్యాన్ బాయ్ లా మాట్లాడుతున్నాను. ఆయన పేరు వింటేనే ఆనందం కలుగుతుంది. ఎనర్జీ మనిషి రూపంలో ఉంటే అది రవితేజ గారు. చాలా ఏళ్లుగా రవితేజ గారిపై అభిమానులు ఎంతో ప్రేమని కురిపిస్తున్నారు. తెరపై ఒక కామన్ మ్యాన్ ని కింగ్ సైజ్ లో సహజంగా చూపించాలంటే అది రవితేజ గారికే సాధ్యమవుతుంది. తన సహజ నటనతో పాత్రకు ప్రాణం పోస్తారు. ఆయన నటనకు నేను అభిమానిని. నవ్వించడం అనేది చాలా కష్టం. కానీ, రవితేజ గారు మాత్రం తనదైన శైలిలో చాలా తేలికగా ఎన్నో ఏళ్ళుగా వినోదాన్ని పంచుతున్నారు. తెలుగు ప్రేక్షకులు మనస్ఫూర్తిగా నవ్వుకునేలా ఆయన చేస్తారు. ఇడియట్, కిక్ సహా రవితేజ గారు నటించిన పలు సినిమాలు తమిళ్ లోనూ మంచి ఆదరణ పొందాయి. విక్రమార్కుడు రీమేక్ నా సోదరుడు కార్తీ కెరీర్ కి టర్నింగ్ పాయింట్ గా నిలిచింది. రవితేజ గారిలా వినోదాన్ని పంచేవాళ్ళు అరుదుగా ఉంటారు. రజినీకాంత్ గారు, అమితాబ్ బచ్చన్ గారు ఎలాగైతే వినోదాన్ని పంచగలరో రవితేజ గారు కూడా అలాగే అలరిస్తారు. రవితేజ గారు ఇలాగే వినోదాన్ని పంచుతూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అక్టోబర్ 31న మాస్ జాతర రూపంలో రవితేజ గారి జాతర చూడబోతున్నాం. రవితేజ గారిపై దర్శకుడు భానుకి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుంది. అసిస్టెంట్ డైరెక్టర్ గా మొదలై, సపోర్టింగ్ యాక్టర్ గా, ఇప్పుడు మాస్ మహారాజాగా ఎదిగిన రవితేజ గారు ఎందరికో స్ఫూర్తి. నాగవంశీ గారు వరుస సినిమాలు చేస్తున్నారు. మంచి సినిమాలు చేస్తున్నారు. ఆయన బ్యానర్ లో నేను ఒక సినిమా చేస్తుండటం సంతోషంగా ఉంది. భీమ్స్ గారు అద్భుతమైన సంగీతం అందించారు. భవిష్యత్తులో ఆయనతో కలిసి పని చేస్తానని ఆశిస్తున్నాము. అక్టోబర్ 31 విడుదలవుతున్న మాస్ జాతర సినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటూ, టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్." అన్నారు.

మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ.. "నాకిష్టమైన వ్యక్తుల్లో ప్రొడక్షన్ డిజైనర్ నాగేంద్ర గారు ఒకరు. ఆయన వేసిన సెట్స్ అద్భుతంగా ఉంటాయి. ఈ చిత్రంలో యాక్షన్ బాగుందంటే ఆ క్రెడిట్ మా ఫైట్ మాస్టర్స్ వెంకట్, పృథ్వీకి వెళ్తుంది. మా సంగీత దర్శకుడు భీమ్స్ ఇంకో చార్ట్ బస్టర్ ఇచ్చాడు. ఈ సాంగ్స్ మీరు థియేటర్ లో విపరీతంగా ఎంజాయ్ చేస్తారు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా అద్భుతంగా ఇచ్చాడు. మా డీఓపీ విధు వర్క్ మీ అందరికీ నచ్చుతుంది. శివుడు పాత్ర చేసిన నవీన్ గురించి మాట్లాడాలి. నవీన్ ఇలా కూడా చేయగలడా అని ఆశ్చర్యపోయేలా చేశాడు. నటుడిగా ఈ సినిమాతో మరో స్థాయికి వెళ్ళాలని కోరుకుంటున్నాను. సినిమా విడుదలయ్యాక శివుడు పాత్ర గురించి మాట్లాడుకుంటారు. రాజా ది గ్రేట్ తర్వాత రాజేంద్ర ప్రసాద్ గారితో కలిసి నటించాను. రాజేంద్ర ప్రసాద్ గారి పాత్ర అద్భుతంగా ఉంటుంది. మా కాంబినేషన్ ని ప్రేక్షకులు మళ్ళీ మళ్ళీ కోరుకుంటారని అనుకుంటున్నాను. నాది, శ్రీలీలది సూపర్ హిట్ జోడి. ఈ సినిమాలో కొత్త శ్రీలీలను చూడబోతున్నారు. ఫుల్ మాస్ పాత్ర చేసింది. ఈరోజు గెస్ట్ గా విచ్చేసిన సూర్య గారికి థాంక్యూ సో మచ్. మాస్ జాతర చిత్రం ఖచ్చితంగా బాగుంటుందని నమ్ముతున్నాను. సక్సెస్ మీట్ లో నిర్మాత నాగవంశీ గురించి ప్రత్యేకంగా మాట్లాడతాను. భాను రూపంలో మన పరిశ్రమకి మరో మంచి దర్శకుడు వస్తున్నాడు. ఈ సినిమాతో దర్శకుడు భానుకి అభిమానులు ఏర్పడతారు. మాస్ మాత్రమే కాదు, అన్ని రకాల సినిమాలు చేయగలడు. రచయిత నందుకి మంచి భవిష్యత్తు ఉంది. మాస్ జాతర చిత్రం మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. ఈ సినిమా అభిమానులను అసలు నిరాశపర్చదు. ఇది నా హామీ." అన్నారు.

# తెలుగు ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయే "రాజు వెడ్స్ రాంబాయి"

## - నిర్మాత వేణు ఊడుగుల

అఖిల్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా "రాజు వెడ్స్ రాంబాయి". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 21న "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ రోజు హైదరాబాద్ లో ఈ చిత్ర రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ



కార్యక్రమంలో నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ - రాజు వెడ్స్ రాంబాయి సినిమా చూశాను. ఇది నా మనసుకు హత్తుకుంది. కొందరి లైఫ్ లో జరిగిన ఘటనల ఆధారంగా ఈ సినిమా చేశారు. ఇది కాల్పనిక కథ అయితే మనం ఆ దర్శకుడి ఊహకు ఆశ్చర్యపోయేవాళ్లం. ఇలా ఎలా ఆలోచించారు అనుకునేవాళ్లం. ఈ సినిమా చూసి బయటకు వచ్చే ప్రేక్షకులు ఒక ఎమోషనల్ ఫీల్ తో వస్తారు. అఖిల్ రాజు పాత్రలో బాగా నటించాడు. తేజస్విని తెలుగు అమ్మాయి. ఈ సినిమాలో తన స్క్రీన్ ప్రెజెన్స్, పర్ ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. హీరో సిద్ధు జొన్నలగడ్డ బ్రదర్ చైతన్య ఒక మంచి రోల్ చేశాడు. అతనికి నటుడిగా మంచి పేరు తెచ్చే మూవీ అవుతుంది. వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ఆయనతో పాటు ఈటీవీ విన్ వారికి మంచి విజయాన్ని అందించాలని కోరుకుంటున్నా అన్నారు.

ప్రొడ్యూసర్ వేణు ఊడుగుల మాట్లాడుతూ - ఖమ్మం, వరంగల్ మధ్య జరిగిన ఓ రియల్ ఇన్సిడెంట్ ఆధారంగా ఈ చిత్ర కథను దర్శకుడు సాయిలు రాసుకున్నాడు. ప్రేమతో కూడిన విషాధభరితమైన ఈ సంఘటన ఆ ఊర్లోనే జరిగి అక్కడే సమాధి అయ్యింది. దాన్ని బేస్ చేసుకుని సాయిలు ఒక మంచి స్క్రిప్ట్ రాశాడు. ఈ కథ విన్నప్పుడే కదిలించింది. ఈ కథను ఎంటర్ టైనింగ్, మాస్ అప్పీల్ ఉండేలా దర్శకుడు సాయిలు స్క్రిప్ట్ రాశాడు. ఈటీవీ విన్ వారి వల్లే నేను ప్రొడ్యూసర్ ను అయ్యాను. నవంబర్ 21న రాజు వెడ్స్ రాంబాయి రిలీజ్ అవుతుంది. 7జీ బృందావన్ కాలనీ, ప్రేమిస్తే, ఆర్ఎక్స్ 100, బేబి లాంటి చిత్రాల్లా తెలుగు ఆడియెన్స్‌కు ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమా అవుతుంది. నా డైరెక్షన్‌లో యూవీ క్రియేషన్స్‌లో ఓ సినిమా చేయబోతున్నా. ఆ చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. అన్నారు.

# నవంబర్ 7న తెలుగులో 'ఆర్యన్'



విష్ణు విశాల్ మోస్ట్ ఎవైటెడ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'ఆర్యన్', ప్రవీణ్ కె దర్శకత్వంలో విష్ణు విశాల్ స్టూడియోజ్, శుభ్రా, ఆర్యన్ రమేష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అక్టోబర్ 31న విడుదల చేయాలని ముందుగా అనుకున్న ఈ సినిమా నవంబర్ 7కి వాయిదా పడింది. అయితే, తమిళ వెర్షన్ షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 31న విడుదల కానుంది. శ్రేష్ట్ మూవీస్ అధినేత సుధాకర్ రెడ్డి ఈ సినిమాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో విడుదల చేయను న్నారు. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి, మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్లతో అలరిస్తున్నారు. టీజర్, ట్రైలర్, ఫస్ట్ సింగిల్ అద్భుతమైన స్పందనను పొంది సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. వాయిదాకు గల కారణాలను స్పష్టం చేస్తూ విష్ణు విశాల్ ఒక అనౌన్స్‌మెంట్ విడుదల చేశారు. డియర్ తెలుగు ఆడియన్స్.. సినిమా అనేది రేస్ కాదు, అది ఒక వేడుకని నేను ఎప్పుడూ నమ్ముతాను. ప్రతి వేడుకకీ తనకంటూ ఒక ప్రత్యే కమైన స్థానం, వెలుగు ఉండాలి. మా చిత్రం 'ఆర్యన్' అక్టోబర్ 31న విడుదల కావలసి ఉంది. ఈ ప్రత్యేక తేదీ మాస్ మహా రాజా రవితేజ గారు మాస్ జాతర, పవర్ ఫుల్ బాహుబలి ది ఎపిక్ మీ అందరినీ అలరించడానికి రావడంతో మరింత ప్రత్యేక మైనది. నేను ఎప్పటినుంచో రవితేజని గాఢంగా ఆరాధి స్తాను. స్క్రీన్‌పైన ఆయన ఎనర్జీకి మాత్రమే కాకుండా, మాకు ఆయన మద్దతు (నా గట్టా కుస్తీ సినిమాకి ఆయన సహనిర్మాతగా ఉన్నారు) కూడా వుంది.



# జాన్వి ఘట్టమనేని ఎంట్రీ

సూపర్‌స్టార్ కృష్ణ ఘట్టమనేని వారసత్వం తెలుగు సినీ పరిశ్రమలో విశిష్టమైనది. ఇప్పుడు ఘట్టమనేని లెగసీ నుంచి తొలిసారిగా హీరోయిన్‌గా వెలుగులోకి రానున్నది జాన్వి ఘట్టమనేని. ఆమె తన తాత కృష్ణగారి గ్రేస్, తన మామ మహేష్ బాబు గారి మాగ్నటిజం, తల్లి మంజుల ఘట్టమనేని ఆత్మీయతను తనలో కలుపుకుని గొప్ప వ్యక్తిత్వంగా రూపుదిద్దుకుంది. జాన్వి ఘట్టమనేని క్లాసిక్ బ్యూటీ. ఇటీవల వెలుగు చూసిన ఆమె ఫొటోలు సోషల్ మీడియాలో అద్భుతమైన స్పందన తెచ్చుకున్నాయి. ఇండస్ట్రీ వర్గాలు ఆమెను "ఇటీవలి తెరపై కనిపించే అత్యంత అందమైన అమ్మాయి'గా అభివర్ణిస్తున్నాయి. జాన్వి ఎటువంటి హడావుడి లేకుండా తన ప్రయాణాన్ని ప్రారంభించింది. కొన్ని ఫొటోలు, కొన్ని టెస్ట్ రీల్స్ ద్వారానే తన చార్మ్ చూపించింది. దర్శకులు ఆమె నటనను చూసి "మాటలకన్నా కళ్ళతోనే భావాలను చెప్పగల సహజ నటిగా" వర్ణించారు. ఆమె ప్రతిభతో పాటు క్రమశిక్షణ కూడా ప్రత్యేకం. పెయింటింగ్, డ్యాన్స్, ఫిట్‌నెస్, డ్రైవింగ్, గేమింగ్ ప్రతి విషయంలోనూ సమాన ఆసక్తి చూపిస్తుంది. జిమ్‌లో ట్రైనింగ్‌తో మొదలై తన డే, నైట్ తన ఆర్ట్ కార్నర్‌లో ముగుస్తుంది. కొత్తగా సినీ రంగంలోకి వచ్చే వాళ్లు సాధారణంగా ఒకే గుణంతో గుర్తింపుపొందుతారు. కానీ జాన్వి ఘట్టమనేని మాత్రం అందం, మాధుర్యం, ప్రతిభ, వారసత్వం.. ఈ నాలుగింటినీ కలగలిపిన ప్రత్యేక వ్యక్తిత్వం. బ్రాండ్ నిపుణులు ఆమెను "దక్షిణాది శైలి, పాన్-ఇండియా అప్పీల్ కలిగిన పేస్" అని పేర్కొంటున్నారు. సూపర్ స్టార్ కృష్ణగారు, మహేష్ బాబు కుటుంబం నుండి వస్తున్న జాన్వి ఎంట్రీ ఒక విధంగా విధి నెరవేరుతున్న క్షణం. జాన్వి సంప్రదాయ లుక్ నుంచి మోడరన్ గ్లామర్ వరకు సునాయాసంగా మెరిసిపోతుంది. ఇంకా సినిమా రిలీజ్ కాకముందే ఆమెకు గుర్తింపు వచ్చేసింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044